VISALAANDHRA VIJAYAWADA PHONE No 376

701227

* 6 పేజీలు 7 నయాపైసలు రిజిస్టర్డు నెం A 203

'విశాలాంధ్ర' పత్రిక

చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28 00	30 00
ఆరు మాసాలు	14 00	15 00
మూడు మాసాలు	7 00	7 75
ఒక మాసం	2 40	2 60

విశాలాంధ్ర

గమనిక
విశాలాంధ్ర విజ్ఞాన సమితి
ఆఫీసుల ఫోన్ నెంబర్లు

విశాలాంధ్ర సంపాదకవర్గం	376
" మేనేజర్సు ఆఫీసు	39A
" ప్రచురణాలయం	39
స్వతంత్ర ఆర్ ప్రింటర్స్	1333

సంపుటి 12 | విజయవాడ • 13 జూలై 1962 • శుక్రవారం [సంచిక 98

విజయవాడ ఉపఎన్నికలో మంత్రుల అధికార దుర్వినియోగం

పార్టీ ఎన్నికల ప్రచారానికై మంత్రులు తీసుకొన్న ప్రయాణపు భత్యాలపై శాసనసభలో

ప్రతిపక్ష సభ్యుల ప్రశ్నల వర్షం

హైదరాబాదు, జూలై 11

ఇటీవల జరిగిన విజయవాడ ఉప ఎన్నిక సందర్భంలో ఏడుగురు మంత్రులు ఆ పట్టణంలో మకాంపెట్టి ప్రయాణ భత్యాలు స్వీకరించి అధికార దుర్వినియోగంచేసిన విషయమై నేడు శాసనసభలో సభ్యులు ప్రశ్నల వర్షం కురిపించారు

విజయవాడ ఉప ఎన్నికల సందర్భంలో ఏప్రిల్ 6 వ తేదీనుండి 15 వ తేదీవరకు చేసిన ప్రయాణాలకు ముగ్గురు మంత్రులు ప్రయాణ భత్యాలను తీసుకున్నారన్న విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడుశాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ప్రశ్నకు సమాధానం చెబుతూ బయట పెట్టగా ప్రతిపక్షసభ్యులు అనుబంధ ప్రశ్నలు కురిపించారు.

శ్రీ టి యల్ నరసింహారావు (కమ్యూనిస్టు) పదిరోజుల ప్రయాణానికే ముగ్గురు మంత్రులు ఎందుకు అంతసొమ్ము ప్రయాణభత్యంగా తీసుకొన్నారు?

ముఖ్యమంత్రి: ఆ ముగ్గురు మంత్రులు విజయవాడకు మాత్రమే వెళ్ళలేదు గుంటూరు, పశ్చిమ గోదావరి ఇతర ప్రాంతాలకు కూడా వెళ్ళారు

శ్రీ టి యల్ నరసింహారావు: శ్రీ యం ఆర్ అప్పారావుగారు అంత కాలం విజయవాడలోనే వున్నారు కదా? ఎక్కడికీ వెళ్ళలేదుగా?

ముఖ్యమంత్రి: శ్రీ అప్పారావు గారు కృష్ణాజిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు కాబట్టి ఆయన అందుకు సంబంధించిన పనిలో ఎక్కువ శ్రద్ధ వహించడం సహజంగదా! అయితే ఆయన మరికొన్ని చోట్లకు కూడా పోయి వుండవచ్చు!

శ్రీ టి యల్ నరసింహారావు: ఆయన ఇంకెక్కడికీ పోలేదు.

స్పీకర్: ఆయన ఎప్పుడెప్పుడు ఎక్కడెక్కడికి పోతున్నది మీరు గమనిస్తూనే వున్నారా ఏమిటి?

(సభలో నవ్వు)

శ్రీ కాకాని వెంకటరత్నం విజయవాడ కాంగ్రెసు అభ్యర్థి విజయంకోసం పనిచేయడానికి శ్రీ ఎం ఆర్ అప్పారావుగారికి అన్ని హక్కులూ వున్నవి

శ్రీ తెన్నేటి విశ్వనాథం: పేరు పెట్టి ఎవరో ఒక్కరినే ప్రత్యేకించి మాట్లాడడం మంచిదికాదు ఎన్నికల ప్రచారంకోసమని మంత్రులు చేసే పర్యటనలకు ప్రయాణపు ఖర్చులు తీసుకోవడం అన్నదే ఇక్కడ చర్చించదగిన విషయం. ఎన్నికల ప్రచారానికి మంత్రులు ప్రభుత్వ డబ్బును ఖర్చుపెట్టరాదు

ముఖ్యమంత్రి: శ్రీ విశ్వనాథంగారు చెప్పిన మాట ముమ్మాటికీ న్యాయం కాని మంత్రులంతా ఎన్నికలలో మేం వెళ్ళలేము గదండీ మరి.

శ్రీ సుందరయ్య: మన రాష్ట్రంలో 20 జిల్లాలున్నాయి ఎన్నో తాలూకాలు, మరెన్నో పట్టణాలున్నా మనరాష్ట్రంలో ఆ భాగంలోనే ఏడుగురు మంత్రులు పనిగట్టుకొని విజయవాడకే వెళ్ళవలసిన అవసరమేమికలిగిందో?

ముఖ్యమంత్రి: నా వరకు నేను ముఖ్యమంత్రి హోదాలో ఉయ్యూరుకు కూడా పోయాను అయినా నేను ఎన్నికల సభలో కూడా మాట్లాడాను. కాబట్టి ప్రయాణ భత్యం తీసుకో కూడదని నిర్ణయించుకున్నాను

శ్రీ సుందరయ్య: మీరు చేసిన పని సరిగ్గానేవుంది. కాని ఇతర మంత్రులు కూడా మీలాగ చేసి వుంటే బాగుండేదని మేము కోరుతున్నది. పోయేది పార్టీ

(మిగతా 6 వ పేజీలో)

అల్జీరియాలో బెల్లా ప్రవేశం: ప్రజల ఘన స్వాగతం

మార్నియా, జూలై 11

అల్జీరియా ప్రధాని బెన్ ఖెడ్డాతో తీవ్రంగా విభేదిస్తున్న ఉపప్రధాని బెన్ బెల్లా నేడు మొరాకోనుండి, సరిహద్దుదాటి అల్జీరియాలో ప్రవేశించారు. 1956 తరువాత ఆయన అల్జీరియా గడ్డమీద అడుగు పెట్టడం తిరిగి ఇదే మొదటిసారి అల్జీరియా జాతీయ విముక్తి పోరాటం మూలపురుషులలో బెన్ బెల్లా ఒకరు. మొరాకోలోని ఔజ్దానుండి అల్జీరియాలో తన జన్మస్థలమైన మార్నియా నగరానికి పోయే దారివెంట ఆయన కాలినడకన సరిహద్దు దాటి వచ్చారు.

ఖెడ్డా మంత్రివర్గం నుండి రాజీనామా ఇచ్చిన మహమ్మద్ ఖిద్దర్, మరొక ముఖ్య అల్జీరియా జాతీయవాది బొమెండ్జెల్ కూడా ఆయన వెంట వచ్చారు.

మార్నియాలోని ప్రభుత్వ సహాయాధికారి, సరిహద్దువద్ద బెల్లాకు స్వాగతమిచ్చారు. అల్జీరియాజాతీయ విముక్తి సైనిక దళ [illegible] ఆయనకు సైనిక వందనం సమర్పించింది అక్కడనుండి ఆయన కారులో మార్నియా నగరానికి వచ్చారు

మార్నియాలో ప్రజలు ఆయనకు బ్రహ్మాండమైన స్వాగతమిచ్చారు.

మార్నియా పురమందిరం వద్ద జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ, తాను ఫ్రెంచి - అల్జీరియా ఒప్పందాలకు వ్యతిరేకిని కానని ఆయన అన్నారు. ఆ ఒడంబడికలను ఫ్రెంచి ప్రభుత్వం పాటిస్తున్నంతకాలమూ తాను కూడా వాటిని గౌరవిస్తానన్నారు.

మార్నియానుండి బెన్ బెల్లా పశ్చిమ అల్జీరియాలోని మరొక నగరమైన త్లెమ్‌సెన్ నగరానికి వెళ్ళారు.

అక్కడకూడా ప్రజలు ఆయనకు ప్రేమపూర్వకమయిన ఘన స్వాగతమిచ్చారు.

అక్కడ లక్షమందితో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ, అల్జీరియాలో నియంతృత్వాన్ని స్థాపించాలనే ఉద్దేశం అల్జీరియా జాతీయ విముక్తి సైన్యానికి లేదని, బెన్ బెల్లా అన్నారు "అయితే ఈ జాతీయ విముక్తి సైన్యం ద్వారానే మనం మన ప్రజాస్వామిక లక్ష్యాలను సాధించుకోగలము"న్నారు.

"ఫ్రెంచి, అల్జీరియా ప్రభుత్వాల మధ్య కుదిరిన ఎవియాన్ ఒడంబడికలను మేము గౌరవిస్తాము. అల్జీరియాలోని యూరోపియన్లు కూడా వాటిని గౌరవించగలరనే ఆశిస్తున్నాము అయితే, వారు వ్యక్తిపూజా ధోరణిని విసర్జించవలసి ఉంటుంద"ని బెన్ బెల్లా తన ప్రసంగంలో అన్నారు

అల్జీరియా జాతీయోద్యమానికి సమిష్టి నాయకత్వం ఉండాలని ఆయన తన ప్రసంగంలో నొక్కి చెప్పారు.

త్లెమ్‌సెన్‌నుండి బెల్లా అల్జీరియాలోని రెండవ ముఖ్యపట్టణమయిన ఓరాన్ నగరానికి ఈ వేళ వెళతారని అనుకుంటున్నారు

శాంతియుత పరిష్కారావకాశం

బెన్ బెల్లా ఆశాభావం

అల్జీరియా నాయకులమధ్య తలెత్తిన విభేదాలను శాంతియుతంగానే పరిష్కరించుకోగలమనే విషయంలో తానేమీ నిరాశ చెందలేదని, అల్జీరియా ఉపప్రధాని బెన్ బెల్లా, ఫ్రెంచి అతివాద వారపత్రిక అయిన 'ఎక్స్‌ప్రెస్' విలేకరికిచ్చిన ఒక ఇంటర్వ్యూలో అన్నారు

ఈ పత్రిక ప్రత్యేక విలేకరి బెన్ బెల్లాను మంగళవారం రాబత్‌లో ఇంటర్వ్యూ చేశారు.

"అల్జీరియా జాతీయ విప్లవ సమితిని సమావేశపరిచి, దేశంలో తీసుకోవలసిన చర్యలనుగురించి ప్రజాతంత్ర పద్ధతిలో చర్చించడం ఒక్కటే ఇప్పుడు జరగవలసి ఉన్నది," అని బెల్లా, నొక్కి చెప్పారు

అల్జీరియా ప్రధాని బెన్ ఖెడ్డా ఈ సమావేశాన్ని జరిపించకపోతే ఏమి చేస్తారని ఆ విలేకరి అడిగాడు

"అప్పటి పరిస్థితినిబట్టి వ్యవహరిస్తాను" అని బెల్లా జవాబు చెప్పారు

వివాద పరిష్కార మార్గంపై కుదిరిన ఒప్పందం

రాబత్, జూలై 11

ఖెడ్డా ప్రభుత్వ ప్రతినిధులకూ, బెన్ బెల్లా మొదలయిన వారికీ నిన్న రాబత్‌లో జరిగిన రహస్య సంప్రతింపులలో, జాతీయ నాయకుల మధ్య ఏర్పడుతున్న తీవ్రమయిన వివాదాన్ని పరిష్కరించుకునే మార్గం గురించి ఒప్పందం కుదిరినట్లు, అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తోంది

ఇప్పుడేర్పడిన సమస్యలను అల్జీరియా విముక్తి సైన్యాధికారులందరి సమావేశం ఎదుట పెట్టాలని ఈసంప్రతింపులలో ఒప్పందం కుదిరిందట

అల్జీరియా జాతీయ విప్లవసమితి ట్రిపోలీ సమావేశంలో చేసిన నిర్ణయాలకు కట్టుబడి ఈ సైనిక సమావేశం ఒక పరిష్కారాన్ని తేల్చాలని అంగీకారం కుదిరిందట అల్జీరియా జాతీయవిముక్తి సంఘటనను, అల్జీరియా స్వాతంత్ర్య సాధనానంతరం ఒక రాజకీయ పార్టీగా మార్చాలన్నది, ట్రిపోలీ సమావేశంలో జరిగిన నిర్ణయాలలో ఒకటి.

రాబత్ సంప్రతింపులలో కుదిరిన ఈ ఒప్పందం బెన్ బెల్లాకు తొలివిజయమనీ, సైనిక నాయకులలో ఎక్కువమంది అతని పక్షం అనుసరిస్తున్నారు కాబట్టి ఆ సమావేశ ఫలితాలుకూడా బెన్ బెల్లాకే విజయం చేకూర్చుతాయని, ఆయన అనుచరుల వ్యాఖ్య

దోపిడీలూ, హత్యలూ చేసిన అరబ్బులకు మరణశిక్ష

ఓరాన్, జూలై 11

అల్జీరియా స్వాతంత్ర్య ప్రకటనానంతరం దోపిడీలూ, హత్యలూ జరిపే అరబ్బులకు మరణశిక్ష విధిస్తామని

(మిగతా 6 వ పేజీలో)

సమాజ వికాస పద్దుకు ఆమోదం

చర్చకు మంత్రి సమాధానం

హైదరాబాదు, జూలై 12

సామాజికాభివృద్ధి విషయంలో ప్రాంతీయ వ్యత్యాసాలు తొలగించడానికి తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా అన్ని దక్షిణాది రాష్ట్రాలు (ఆంధ్ర, మైసూరు, మద్రాసు, కేరళ) కలసి కేంద్రానికి విజ్ఞప్తి చేశాయని, రాష్ట్ర ప్రణాళికా మంత్రి డా చెన్నారెడ్డి నేడు సమాజాభివృద్ధిశాఖ, పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించిన పద్దులపై జరిగిన చర్చకు సమాధానం చెబుతూ వెల్లడించారు.

శ్రీ చెన్నారెడ్డి ఇంకా ఇలా అన్నారు

"జిల్లా పరిషత్తు స్థాయీ సంఘాలకు కలెక్టర్లు అధ్యక్షులుగా వుండరాదని చాలామంది సూచించారు. వారే అధ్యక్షులుగా వుండటం మంచిదనే అభిప్రాయంకూడ కొంతమంది తెలిపారు.

"ఈవిషయమై ఏమి నిర్ణయించాలో ప్రభుత్వం ఆలోచిస్తున్నది

"జిల్లా పరిషత్తుల క్రింద ఉద్యోగులను నియమించేందుకు ఏర్పాటైన కమిటీని రద్దుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింద"ని శ్రీ చెన్నారెడ్డి వెల్లడించారు.

పద్దును శాసనసభ ఆమోదించింది. ప్రతిపక్షాల కోత తీర్మానాలు వీగిపోయాయి.

స్పెషల్ ఆఫీసర్ పాలనలో గుంటూరు దీనావస్థ

జిల్లాపరిషత్తులు, ప్రభుత్వానికి రాజకీయఉపాంగాలైనాయని అసెంబ్లీలో పలువురి విమర్శ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జూలై 11

మునిసిపల్ పరిపాలనను కాంగ్రెసు పార్టీ తన రాజకీయ యోజనాలను సాధించుకోడంకోసమే వినియోగిస్తున్నదని నేడు శాసనసభలో శ్రీ కనపర్తి నాగయ్య (కమ్యూనిస్టు) విమర్శించారు

సమాజ వికాస పథకాల పద్దుపై నేడు శాసనసభలో జరిగిన చర్చలో పాల్గొంటూ శ్రీ నాగయ్య ఇంకా ఇలా అన్నారు:

"ఆంధ్రలో గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం అన్నింటికంటె పెద్ద మునిసిపాలిటీలే అయినా వాటిని స్పెషల్ ఆఫీసర్ల పాలనకు అప్పగించడం అత్యంత శోచనీయం. ఇంతేగాక మరో 84 మునిసిపాలిటీలలో ఎన్నికలను వాయిదా వేస్తూ ప్రభుత్వం ఇటీవలనే ఉత్తరువులు జారీచేసింది ఇంత జరుగుతున్నప్పుడు కూడా ఇంకా స్థానిక స్వపరిపాలనను గురించి ప్రభుత్వం ఏవేవో చెబుతున్నదంటే అదంతా ప్రజలను మోసగించడానికే తప్ప మరేమీకాదు

"ఉదాహరణకు గుంటూరు మునిసిపల్ వ్యవహారాలనే చూడండి! అక్కడ మూడేండ్లనాడు ఎన్నికలను వాయిదా వేశారు. ఓటర్ల జాబితాలు సరిగా లేవనీ, జూన్ నెలలో ఎండలు విపరీతమనీ అందుకు కారణంగా చెప్పారు ఓటర్ల జాబితాలు ఒక్క గుంటూరులోనే పొరపాట్లతో కూడుకొని వున్నాయా? ఆనాటి నుండి యీనాటి వరకు మండు టెండలే కాస్తున్నాయా? అసలు కారణం వేరే ఉన్నది వాస్తవం ఏమిటంటే పాలకపార్టీవారు ఎన్నికలు జరిగితే నెగ్గలేమనే భయం మాత్రమే"

రాష్ట్రంలో నీటిసప్లయి, మురుగు పారుదల పథకాలకు 150 లక్షల రూపాయలు కేటాయించడాన్ని గురించి మాట్లాడుతూ ఇంత చిన్న మొత్తంతో ఎన్ని మునిసిపాలిటీలకు సహాయం చేయగలరని శ్రీ నాగయ్య ప్రశ్నించారు ప్రభుత్వ తోడ్పాటు లేకుండానే అంత పెద్దపెద్ద పథకాలను మునిసిపాలిటీలే స్వయంగా ఎలా నిర్వహించ గలుగుతాయని అడిగారు.

గుంటూరులో నీటిసప్లయి పథకాన్ని ఉపసంహరించి ఒక్క 18 లక్షల రూపాయల మొత్తం లేకనే ఆ పథకం అటు ప్రజలందరికీ పూర్తిగా వినియోగపడటంలేదని చెప్పారు. ఆ ధనం కోసం గత నాలుగేండ్లనుండీ గుంటూరు మునిసిపాలిటీ పడిగాపులు కాస్తూనే వుంటున్నదన్నారు

"మూడేండ్లనుండీ సమగ్రమైన మునిసిపాలిటీల బిల్లును గురించి తీసుకువస్తామని ఎన్నో చెబుతున్నారుగాని ఫలితం శూన్యం తీరా దానిని ప్రకటించిన తరువాత మాత్రం ఒకటి రెండు సందర్భాలలోతప్ప పాతదానికీ దీనికీ ఏమీ తేడా లేకుండా పోయింది

"బస్టాండునుండి గుంటూరు నగరానికి వచ్చేవారెవరైనా ఆ పట్టణమంతా

(మిగతా 2 వ పేజీలో)

ఆయుధసంఘర్షణకు అవకాశం లేదు

గాల్వాన్ గస్తీ కేంద్రం ముట్టడిపై ప్రధాని నెహ్రూ వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూలై 12

లడక్‌లోని గాల్వాన్ గస్తీ కేంద్రం వద్ద భారత, చైనా దళాలమధ్య ఇప్పటిదాకా ఎలాంటి సంఘర్షణ జరగలేదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఈరోజు యిక్కడ చెప్పారు

శ్రీ నెహ్రూ శ్రీనగర్‌నుండి నేడు ఢిల్లీకి తిరిగివచ్చిన సందర్భంగా పాలం విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పై విషయం తెలియజేశారు

కొన్ని ప్రశ్నలకు జవాబు చెబుతూ, శ్రీ నెహ్రూ మారణాయుధాలతో సంఘర్షణకు అవకాశం యివ్వకుండా, చైనా దళాలు ఏనాటికైనా మన గస్తీకేంద్రం ముట్టడిని విరమించుకొని వెళ్ళిపోతాయన్న ఆశాభావం వెలిబుచ్చారు

శ్రీ నెహ్రూ, శ్రీమతి ఇందిరా గాంధీ శ్రీమతి విజయలక్ష్మీ పండిట్, ఆయన ఇద్దరు మనుమలుతోనూ కాశ్మీర్‌లో తన వారంరోజుల విశ్రాంతి అనంతరం ఈరోజు ప్రత్యేక విమానంపై ఇక్కడికి తిరిగి వచ్చారు ఆయన చాలా ఉల్లాసంగా ఉన్నట్లు కన్పించారు.

విలేకరులడిగిన అనేక ప్రశ్నలకు శ్రీ నెహ్రూ ఉత్సాహంగా, ఛలోక్తులతో జవాబులిచ్చారు

విమానంనుంచి దిగిరావటంతో విలేకరులు శ్రీ నెహ్రూను చుట్టుముట్టి భారత గస్తీకేంద్రాన్ని చైనాదళాలు ముట్టడించినందువల్ల ఏర్పడిన తాజా పరిణామంపై ప్రశ్నించారు. దానికి శ్రీ నెహ్రూ నవ్వుతూ "మీరంతా నన్ను ముట్టడిస్తున్నారా? అని ఛలోక్తి పూర్వకంగా ప్రశ్నించారు.

అప్పుడే తాను రాజధానికి తిరిగి రావటం జరిగినందువల్ల ఇంకా కొన్ని విషయాలు తెలుసుకోవాల్సి వుందని, పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నదీ, లేనిదీ తనకు తెలియదనీ శ్రీ నెహ్రూ మరో విలేకరి ప్రశ్నకు జవాబుగా చెప్పారు

భారత ప్రభుత్వం చైనాకు పంపిన ఆక్షేపణ పత్రాన్నిబట్టి, పరిస్థితి ప్రమాదకరంగా వున్నట్లు తెలుస్తున్నదని ఒక విలేకరి ప్రశ్నించగా, శ్రీ నెహ్రూ "అవును, ఉభయ పక్షాల పత్రాలూ అలాగే ఉన్నాయి ఏదేమైనా, నాకు తెలిసి నంతవరకు, మన గస్తీ కేంద్రం వద్ద ఎలాంటి సంఘర్షణా ఏర్పడలేదు" అని జవాబు చెప్పారు

ఆయుధ సంఘర్షణను నివారించడానికి గాను, చైనీయులు మన గస్తీ కేంద్ర ముట్టడిని విరమించుకొంటారని మీరు నమ్ముతున్నారా అన్న మరొక విలేకరి ప్రశ్నకు ప్రధానమంత్రి జవాబు చెబుతూ, "ఏ నాటికైనా చైనాదళాలు ముట్టడిని విరమించుకోనక తప్పద"న్నారు.

విమానాశ్రయంలో శ్రీ నెహ్రూకు శ్రీయుతులు లాల్ బహదూర్ శాస్త్రి వి కె కృష్ణమీనన్ మొదలైన కేంద్ర మంత్రులూ, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి సంజీవయ్య మొదలైనవారంతా స్వాగతమిచ్చారు.

శ్రీ నెహ్రూ వారందరితోనూ కరచాలనంచేసి, అనంతరం కారులో తన నివాస గృహానికి వెళ్ళారు.

కుల ప్రాతిపదికపై ప్రత్యేక సౌకర్యాలు

అస్పృశ్యతానివారణకు తోడ్పడవని ముఖ్యమంత్రి అనుమానాలు

బీదరికం గీటురాయిగా తీసుకుంటే జాతీయ సమైక్యతకు తోడ్పడగలదని ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, జూలై 12

కుల ప్రాతిపదికపై హరిజనులకు స్కాలర్‌షిప్పులు ఇవ్వటం, ఇళ్ళ స్థలాలు మంజూరు చేయడం, ఇతర ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేయడం ఎంతవరకు అస్పృశ్యతా నివారణకు తోడ్పడుతాయో అనుమానంగా వున్నదని, ఈ విషయం ప్రతిపక్షంకూడా ఆలోచించవలసిందిగా కోరుతున్నానని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు శాసనసభలో హరిజన, గిరిజన సంక్షేమ పద్దును ప్రవేశపెడుతూ అన్నారు

కుల ప్రాతిపదికపైకాక, బీదరికాన్ని గీటురాయిగా తీసుకొని ఇటువంటి సౌకర్యాలు కలుగజేసే అది జాతీయ సమైక్యతకు తోడ్పడగలదని అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి ఇంకా ఇలా అన్నారు

"పేదల్లో నూటికి 90 మంది హరిజనులు, గిరిజనులే కాబట్టి బీదరికం ప్రాతిపదికపై ఈ ప్రత్యేక సౌకర్యాలు కలుగజేసినప్పటికీ వీటిలో ఎక్కువ భాగం హరిజనులకు గిరిజనులకు చెందుతుంది పైగా అన్ని కులాలలోవున్న బీదలూ ఈ పద్ధతివల్ల లాభపడతారు

వీడ్కోలు

హైదరాబాద్, జూలై 12

హెల్సింకీలో జరుగనున్న ప్రపంచ యువజనోత్సవాలకు ఆంధ్ర ప్రదేశ్ నుండి వెళ్ళే ప్రతినిధులకు థియొసాఫికల్ సొసైటీ హాలులో ఈ నెల 13 వ తేదీ సాయంత్రం ఆరుగంటలకు వీడ్కోలు ఏర్పాటు చేశారు.

రెండు ఓట్ల మెజారిటీతో గండంగడచిన పాక్ ప్రభుత్వం

రావల్పిండి, జూలై 11

ఈ నెల పాకిస్తాన్ జాతీయ శాసన సభలో పాకిస్తాన్ ప్రభుత్వం ఒక ఓటింగులో రెండేరెండు ఓట్ల మెజారిటీతో గండంగడిచి గట్టెక్కింది.

రాజకీయపార్టీల నిర్మాణమూ, నిర్వహణలకు సంబంధించిన బిల్లుపై చర్చ సందర్భంలో, 'ఆఫీస్ బేరర్స్' అనే పదం నిర్వచనకు సంబంధించిన అంశానికి సొహ్రాబ్ హుసేన్ అనే సభ్యుడు తెచ్చిన సవరణ సందర్భంలో ఈ ఓటింగు జరిగింది రాజకీయపార్టీల అధ్యక్షులూ, కార్యదర్శులూ, కార్యవర్గ సభ్యులందరికీ ఈ పదం వర్తించాలనేది ఈ సవరణ

పాక్ న్యాయశాఖమంత్రి దీనిని వ్యతిరేకించాడు. 'ఆఫీసు బేరరు ఎవరు అనేది న్యాయస్థానం నిర్ణయించాలనేది ప్రభుత్వ ఉద్దేశమన్నారు.

సవరణపై ఓటింగుకు ప్రతిపక్షాల సభ్యులు పట్టుబట్టారు.

సవరణకు అనుకూలంగా 48 ఓట్లు, వ్యతిరేకంగా 50 ఓట్లు వచ్చాయి

మతసమస్యపై చర్చ

ఇస్లామ్‌మతాన్ని పాకిస్తాన్ దేశపు అధికారమతంగా చేయాలా వద్దా అనే ప్రధానాంశం పాక్ జాతీయ శాసనసభ ముందుకు వచ్చింది రాజకీయ పార్టీలకు సంబంధించిన బిల్లుపై చర్చ సందర్భంలో ఈ సమస్య ముందుకు వచ్చింది.

"పాకిస్తాన్ సిద్ధాంతానికి ప్రాతిపదిక సమైక్యతకూ, భంగకరంగా ఏపార్టీ వ్యవహరించకూడదు" అని బిల్లులో ఉన్న అంశంనుండి "సిద్ధాంతాని" అనేమాటను తొలగించవలసిందిగా, తూర్పు పాకిస్తాన్‌కి చెందిన మహమ్మద్ అబ్దుల్ హక్ సవరణ ప్రతిపాదించా

బిల్లు ముసాయిదాలో ఆ మాట లేదు. కాని సిఫార్సుల సంఘం ఆ మాటను చేర్చింది.

సిద్ధాంతం అనేమాట అస్పష్టమైనదనీ, ముస్లిమ్ సిద్ధాంతం అని ఉంచినా అస్పష్టంగానే ఉంటుందనీ, ముస్లిం మతస్థులలోనే వివిధ తెగలవారు, దృక్పథాలవారు ఉన్నారనీ, అబ్దుల్ హక్ వాదించారు. ఈ బిల్లులో ఈ మాటను ఉంచితే, ప్రతి తెగలను అణచడానికీ, రక్తపాతానికీ దారి తీస్తుందన్నారు.

"మనం ఇరువదవ శతాబ్దం మధ్య భాగంలో ఉన్నాము పాకిస్తాన్‌ని మత ప్రాతిపదిక గల దేశంగా తయారు చేయడం ఈ రోజుల్లో తగద"ని ఆయన నొక్కి చెప్పారు.

పైగా, ఇస్లామ్ మతస్థులు కానివారు ఎందరో రాజకీయరంగంలో ఉన్నారనీ, దేశంలో 80లక్షలమందిహిందువులు ఉన్నారనీ ఆయన అన్నారు. అలాంటప్పుడు పాకిస్తాన్ లో ఇస్లామ్ సిద్ధాంతాల ప్రాతిపదికపై రాజకీయ పార్టీ ఏర్పడి నట్లయితే, వీరందరూ రెండో తరగతి పౌరులవుతారని ఆయన వాదించారు

ప్రభుత్వానికి హెచ్చరిక

వచ్చే శాసనసభా సమావేశాన్ని తూర్పు పాకిస్తాన్ ముఖ్యపట్టణం ఢాకాలో గనుక జరపకపోతే, చాల తీవ్రమయిన, విపత్కరమయిన ఫలితాలు ఏర్పడగలవని, నేటి శాసనసభా సమావేశంలో ప్రతిపక్షాల సభ్యులు పాక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈవిషయంలో ప్రభుత్వం కనబరుస్తున్న అనిశ్చిత వైఖరి అనుమానాలకు అవకాశం కలిగిస్తున్నదని ఫరీద్ అహ్మద్ అన్నారు.

ఇది చాల ముఖ్యమయిన విషయమని బహదూర్ ఖాన్ అన్నారు.

రహస్య ఉత్తర్వులపై ఉద్యోగుల బర్తరఫ్ అక్రమం: వారికి తిరిగి పని ఇవ్వాలని మహారాష్ట్ర హైకోర్టు తీర్పు

నాగపూర్, జూలై 11

సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ ఆఫీసులో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులను పనినుండి తొలగించడం అక్రమమనీ, అందువల్ల వారిని వెంటనే మళ్ళీ పనిలోకి తీసుకోవాలనీ మహారాష్ట్ర హైకోర్టు డివిజన్ బెంచి నేడు తీర్పు చెప్పింది

ఈ డివిజన్ బెంచి నాగపూరులో వుంది తీర్పుచెప్పిన శ్రీ యస్ యస్ అభ్యంకర్, శ్రీ టి జి వాలేకర్ తమ తీర్పులో ఇలా చెప్పారు

"సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ (మహారాష్ట్ర) తన ఉన్నతాధికారులనుండి వచ్చిన రహస్య ఉత్తరువులను పాటించాడు ఈ విషయంలో ఆయన న్యాయాన్యాయాలు విచారించలేదు సాధారణ న్యాయసూత్రాలను ఉల్లంఘించి రాజ్యాంగచట్టంలోని 311 (2) నిబంధనకు విరుద్ధంగా వ్యవహరించారు"

1960 జూలైలో జరిగిన కేంద్ర ఉద్యోగుల సమ్మెలో పాల్గొన్నారనే కారణంతో పై అధికారులు శ్రీ యస్ యస్ టార్కెట్కర్, శ్రీ యం యస్ దేశ్‌పాండే అనే ఇద్దరు ఉద్యోగులను తొలగించారు దానిపై వారు పెట్టుకొన్న రిట్ పిటీషన్లపై హైకోర్టు డివిజన్ బెంచి పై విధంగా తీర్పు చెప్పింది

ఈ ఉద్యోగులను పనిలోకి తీసుకోవడమే గాక, వీరు పనిలోవున్నట్లు పరిగణించాలనికూడ హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది.

తీర్పులో ఇంకా యిలా వుంది:

"పైనుండి వచ్చిన రహస్య ఉత్తర్వులను ఉద్యోగులకు చూపించలేదు ఒక ఉద్యోగిని పనినుండి తొలగించేముందు అతన్ని ఎందుకు పనినుండి తొలగించరాదో సంజాయిషీ చెప్పుకోడానికి ఆ ఉద్యోగికి తగిన అవకాశం ఇవ్వాలని రాజ్యాంగచట్టంలో వున్న 311 వ నిబంధనను అధికారులు ఉల్లంఘించారు. కాబట్టి అధికారుల ఉత్తర్వు చట్టవిరుద్ధం

సమ్మె అంతమయిందువల్ల పై ఉద్యోగులు తమ ఆఫీసులకు వెళ్ళారు. కాని పై అధికారులు వారిని పనిలోనికి చేర్చుకోకుండా వారిని సస్పెన్షన్‌లో వుంచారు. ఆ తరువాత వారిని పని నుండి తొలగించినట్లు ఉత్తర్వు చేశారు.

కృష్ణనీటి మట్టం

విజయవాడ, జూలై 12

కృష్ణానది నీటిమట్టం ఆనకట్ట వద్ద నేడు 9 5 అడుగులువుంది.

విశాలాంధ్ర

కుదించుకు పోతున్న వలయం

ఆర్థిక మంత్రి మొరార్జీ దేశాయ్ విదేశీ సహాయంకొరకు పశ్చిమయూరప్ రాజధానీ నగరాలలో పర్యటిస్తున్నారు బ్రిటిష్, ఫ్రెంచి, బెల్జియం, తదితరదేశాల ప్రధానులతో చర్చలు జరిపారు చర్చలు సంతృప్తిగా జరుగుతున్నాయని భారతదేశం ఇబ్బందులను అన్ని రాజ్యాలు గుర్తిస్తున్నాయని ప్రకటనలు జారీ అవుతున్నాయి యూరప్ ఉమ్మడి మార్కెట్లో బ్రిటన్ చేరిక ఫలితంగా భారత ఎగుమతులకు కలిగే నష్టాన్ని పూడ్చటానికి ఈ దేశాలవారంతా సుముఖులుగా ఉన్నట్లుప్రచారం జరుగుతున్నది

అభివృద్ధి చెందిన దేశాలు వెనుకబడిన దేశాల పారిశ్రామికాభివృద్ధికి గాను ప్రత్యేకంగా తోడ్పడాలని ప్రతి సందర్భంలోను శ్రీ దేశాయి విజ్ఞప్తులు చేస్తున్నారు ఈ దేశాలు తమ వార్షికాభివృద్ధిలో పదో వంతును ఆర్థిక సాయం రూపంలో ఇస్తే, బడుగు దేశాల ఆదాయం ఏటా 1 శాతం పెరగగలదని జెనీవాలో ఐరాస అధ్వర్యాన జరుగుతున్న గోష్ఠిలో శ్రీ దేశాయి ఒక ప్రకటన చేశారు

పాఠకులకు బోధపడేదల్లా ఒకేవిషయం పాశ్చాత్యరాజ్యాలు నిజంగా భారతదేశానికి సాయం చేయటానికి సిద్ధపడ్డట్లయితే ఏ షరతులను ఆ దేశాలు విధిస్తున్నాయి? వాటికి శ్రీ దేశాయి అంగీకరిస్తున్నాడా అన్నది ఒక ప్రశ్న పాశ్చాత్య రాజ్యాలచుట్టూ ఈ విధంగా చాంద్రాయణం చేయటం తప్ప భారత ఆర్థికాభివృద్ధికి మరో మార్గమే లేదా అనేది రెండోప్రశ్న

బ్రిటన్ యూరపు ఉమ్మడి మార్కెట్లోచేరిన ఫలితంగా ఇంతవరకూ భారతదేశంనుండి బ్రిటిష్ మార్కెట్లోకి ఎట్టి సుంకాలు లేకుండా ప్రవేశిస్తున్న ఎగుమతులపై ఇకముందు బ్రిటన్ సుంకాలు విధిస్తుంది యూరప్‌దేశాల సరుకులు, భారతదేశం సరకులకంటే బ్రిటిష్ మార్కెట్లో చౌకగా లభ్యమౌతాయి

భారత ఎగుమతి వ్యాపారంలో మూడోవంతు సుమారు 200 కోట్లమేరకు బ్రిటిష్ మార్కెట్టుతో జరుగుతున్నమాట నిజం కాని యూరపు ఉమ్మడి మార్కెట్లో బ్రిటన్ చేరిన తక్షణమే ఈ ఎగుమతులన్నీ పడిపోతాయనుకోటం పొరపాటు కొంత తగవచ్చు కాగా ఈ అవకాశాన్ని వినియోగించుకుని సోషలిస్టుదేశాలతోనూ ఆఫ్రికా ఆసియా దేశాలతోనూ భారతదేశం తన ఎగుమతి వ్యాపారాన్ని పెంపు చేసుకున్నట్లయితే, మన ఎగుమతివ్యాపారం నష్టపడదు పైపెచ్చు శతాబ్దాలుగా మన విదేశీ వ్యాపారంపై పెత్తనం చేస్తున్న బ్రిటిష్ సామ్రాజ్యవాద ఆర్థిక శృంఖలాలు తెగిపోతాయి కూడా

కాని ప్రభుత్వం ఈ తెగువను ప్రదర్శించటంలేదు ఏదో విధంగా బేరమాడి, యూరపు ఉమ్మడి మార్కెట్టునుండి భారత దేశానికి ప్రత్యేక సౌకర్యాలు పొందాలనే యత్నాలు జరుగుతున్నాయి

ఫ్రాన్సు ఉమ్మడి మార్కెట్లో చేరుతూ, తనతోపాటు ఆఫ్రికాలోని తన అధీన దేశాలకు కూడా ఉమ్మడి మార్కెట్లో సహాయ సభ్యత్వం ఇప్పించింది ఆ దేశాలపై ఇకముందుకూడా తన ఆర్థిక పెత్తనం సాగించేందుకు ఇదొక ఎత్తుగడ

అలాంటి సహాయ సభ్యత్వాన్ని భారతదేశం పొందే సమస్యలేదని లోగడ భారత ప్రభుత్వం కొన్ని ప్రకటనలుచేసింది కాని మొరార్జీ దేశాయ్ పాశ్చాత్య రాజధానీ నగరాలలో జరుపుతున్న చర్చలను చూస్తే తిరిగి దొడ్డిదోవన ఇలాంటి ప్రయత్నం జరుగుతున్నదా అని అనుమానించవలసి ఉంది

పశ్చిమజర్మని, ఫ్రాన్స్ ఇటలీ, బెల్జియం, హాలెండ్ లక్సెంబర్గులు కలిసి 1958 లో ఈ ఉమ్మడిమార్కెట్టునుఏర్పరచాయి సభ్యదేశాలు ఎగుమతి - దిగుమతులపై పరస్పరం ఎట్టి ఆంక్షలు విధించుకోరాదని, ఒక దేశం మరొక దేశంలో పరిశ్రమలు స్థాపించడానికి వీలుండాలనేది ఈ మార్కెట్టు నిబంధనలలో ముఖ్యమైనవి

ప్రపంచంలో సగభాగం సోషలిస్టు వ్యవస్థగా రూపొంది, కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలకు సైతం సాయం చేయటానికి సోషలిస్టు దేశాలు ముందుకు రావటంతో పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ ప్రపంచవ్యాప్తంగా నేడు కుంచించుకు పోతున్నది తన దేశంలోనూ, విదేశాలలోనూ ప్రజాసామాన్యాన్ని దోచుకొని లాభాలు పొందటమే మూలసూత్రంగాగల పెట్టుబడిదారీ వ్యవస్థ పతనానికిది చిహ్నం ఈ పతనాన్ని తప్పించుకొనేందుకు, పశ్చిమ రాజ్యాల పెట్టుబడిదారీ వర్గం చేసున్న యత్నాలలో యూరపు ఉమ్మడి మార్కెట్ ఒకటి ఎక్కడ ముడి సరుకులు, కార్మికుల శ్రమ శక్తి చౌకగాఉంటే అక్కడ పరిశ్రమలు స్థాపించి లాభాలు సంపాదించాలనే దురుద్దేశంతో ఏర్పడిన మార్కెట్టుతప్ప ఇది మరొకటి కాదు

ఇంతకాలంగా ఈ మార్కెట్లో చేరటానికి బ్రిటన్ నిరాకరిస్తూ వచ్చింది కాగా, పెట్టుబడిదారీ ఆర్థికమాంద్యం బ్రిటన్‌కు కూడా విస్తరించడంతో గత్యంతరంలేక, ఈ మార్కెట్లో బ్రిటన్ చేరుతున్నది

ఈ దురవస్థ బ్రిటన్ కే పరిమితం కాలేదు రెండుసార్లు స్టాక్ మార్కెట్లో అనుకోని విధంగా సంక్షోభం రావటంతో అమెరికాకూ నేడిదే దుస్థితి వచ్చింది కనుకనే అమెరికా కూడా యూరపు మార్కెట్లో భాగస్వామ్యం పొందటానికి సిద్ధంగా ఉన్నదని ఇటీవల అధ్యక్షుడు కెన్నడీ ప్రకటించాడు

అమెరికా బ్రిటన్ల చేరికతో ఈ మార్కెట్టుసభ్య దేశాలమధ్య వైరుధ్యాలు మరింత తీవ్రమై తీరుతాయి

ఈ ఉమ్మడి మార్కెట్టుకు కేవలం ఆర్థిక ప్రయోజనాలేకాక సైనిక సంధులుకూడా ఉన్నాయి సోవియట్ రష్యాపై నిరంతరం కవ్వింపు చర్యలు సాగించే నాటో సైనికకూటమికి ఉపాంగంగా ఈ మార్కెట్టును రూపొందించాలని అమెరికా యత్నం

ఇలాంటి వ్యవస్థకు చెందిన దేశాల చుట్టూ ఆర్థిక సాయం కొరకు ప్రదక్షిణం చేయడం భారత ప్రభుత్వానికి అవమానకరం భారత తటస్థ విధానానికే ఈ ధోరణి వ్యతిరేకం ఈ చర్య పరోక్షంగా సైనిక కూటములతో జోక్యం పెట్టుకోవటం అవుతుంది

యూరపు ఉమ్మడి మార్కెట్టులో ఇమిడి వున్న ప్రమాదాన్ని గుర్తించే, విశ్వవ్యాపితమైన స్వేచ్ఛా మార్కెట్టు ఒకటి ఏర్పడాలని సోవియటు ప్రధాని కృశ్చేవ్ ఒక ప్రతిపాదన చేశారు అందుకుగాను మాస్కోలో ఒక సభ కూడా జరిగింది

సోషలిస్టు నమూనా సమాజ నిర్మాణమే తమ లక్ష్యమని ప్రభుత్వం చెప్పుకునే మాటల్లో ఏమాత్రం నిజమున్నా భారత ప్రభుత్వం ఆ ప్రతిపాదనను బలపరచ వలసింది కాని అలా చేయలేదు

సోషలిస్టు దేశాలతో భారతదేశ ఎగుమతి వ్యాపారం ప్రస్తుతం ఏటా సుమారు రు 55కోట్లు మాత్రమే ఇది చాలా తక్కువ దీనిని ఎంతగానో పెంచటానికి తద్వారా బ్రిటిష్ సామ్రాజ్యవాద ఆర్థిక వ్యవస్థతో మన ఆర్థికవిధానానికున్న బంధనాన్ని త్రెంచివేయుటానికి నేడొక అవకాశం లభించింది

ఈ అవకాశాన్ని ప్రభుత్వం వినియోగించుకో నిరాకరించటం శోచనీయం ఈ ధోరణి సాగినంత వరకు మూడోప్రణాళికకు విదేశీ సహాయం సమస్య పరిష్కారం కాజాలదు

పాటియాలా కాంగ్రెస్ వర్గాల ముష్టి యుద్ధం

కృపాణాలు, లారీలు ధరించి సభకు హాజరు, సాంస్కృతిక శాఖామంత్రి సమక్షంలో ఇరుపక్షాల సంఘర్షణ

పాటియాలా, జూలై 10

పాటియాలా జిలా కాంగ్రెసు కార్యవర్గం నేటి మధ్యాహ్నం అక్కడ సమావేశమైనప్పుడు కాంగ్రెసులోని రెండు గ్రూపుల వారు ముష్టియుద్ధం ప్రారంభించారు అంతకు ముందునుంచి కాంగ్రెసు ఆఫీసువద్ద కాపలావున్న పోలీసులు జోక్యంచేసుకొని శాంతిని నెలకొల్పారు

పార్టీవ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి సర్దార్ బూటాసింగ్ అజాద్, కేలి మండల కాంగ్రెసు అధ్యక్షుడు సర్దార్ పాలాసింగ్ కామిల్‌పై క్రమశిక్షణా చర్య తీసుకొనడానికై ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు సమావేశానికి రాష్ట్ర సాంస్కృతిక శాఖామంత్రి సర్దార్ ప్రేమ్‌సింగ్ ప్రేమ్ కూడ హాజరయ్యారు.

కృపాణాలు, లారీలతో సభకు హాజరు

ఈ సమావేశానికి హాజరు కావలసిందిగా తమ తమ అనుయాయులకు జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శులిద్దరూ వేరు వేరుగా ప్రత్యేక ఆహ్వానాలు పంపారు.

“ప్రత్యేక ఆహ్వానితులు” సుమారు 40 మంది కత్తులు, లాఠీలు ధరించి సమావేశానికి హాజరయ్యారు

ఒక ప్రధాన కార్యదర్శి “ప్రత్యేక ఆహ్వానితు”లను రెండవ కార్యదర్శి వర్గంవారు సభా ప్రవేశాన్ని నిరాకరించడంతో గలాటా ప్రారంభమైంది గేటువద్ద రెండవ కార్యదర్శికి చెందిన “వలంటీర్లు” ప్రత్యర్థి వర్గానికి చెందిన “ప్రత్యేక ఆహ్వానితు”లను అడ్డగించారు. ఈ ఘటనలో ఇరుపక్షాల మధ్య ముష్టి యుద్ధం ప్రారంభమైంది చాలమంది కాంగ్రెసువాదుల బట్టలు చిరిగి పోయాయి అంతకుముందునుంచి అక్కడే కాపలా ఉంటున్న పోలీసులు ఈ దశలో జోక్యం చేసుకొని సర్దిచేశారు.

సర్దార్ భగవంత్‌సింగ్ అనే కాంగ్రెసు నాయకుడు సభా స్థలానికి వచ్చి ఇరుపక్షాలకు రాజీ చేశారు. ఆయన సూచనపై ఏవర్గంవారి “ప్రత్యేకాహ్వానితు”లను కార్యవర్గ సమావేశంలో పాల్గొననివ్వ కూడదని నిర్ణయించారు పోలీసు బలగం కాంగ్రెసు ఆఫీసును కాపలా కాస్తుండగా సభా వ్యవహారాలు సాగించబడినాయి సర్దార్ బూటాసింగ్ అజాద్‌ను ఆరేళ్ళపాటు సంస్థనుంచి బహిష్కరించాలని సమావేశం రాష్ట్ర కాంగ్రెసుకు సిఫారసు చేసింది శ్రీ కేమిల్‌పై క్రమశిక్షణచర్య ప్రతిపాదన వచ్చే సమావేశానికి వాయిదా వేశారు.

విజయవాడ మునిసిపల్ ఎన్నికలు

సెప్టెంబరు 2న జరుగవచ్చు

విజయవాడ, జూలై 11

విజయవాడ మునిసిపాలిటీ ఎన్నికలు సెప్టెంబరు రెండో తేదీన జరుగవచ్చునని తెలుస్తోంది.

స్థానికాధికారులు సూచించిన ఈ తేదీలను ప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించవచ్చునంటున్నారు.

వచ్చే సెప్టెంబరు ఆరో తేదీతో విజయవాడ మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ పదవీకాలం పూర్తిఅవుతుంది

తిరువూరు బేసిక్ ట్రైనింగ్ స్కూలు

జూనియర్ గ్రేడ్ శిక్షణ పునః ప్రారంభం

తిరువూరు, జూలై 9

ఆంధ్రమహిళా బేసిక్ ట్రైనింగ్ స్కూలులో జూనియర్ బేసిక్ గ్రేడ్ సెక్షన్ ఒకటి ప్రత్యేకంగా స్త్రీలకు ఈ సంవత్సరం నుండి ప్రారంభించుచున్నామనీ, ఈ నెల 15వ తేదీ లోగా దరఖాస్తులు పంపాలని కరస్పాండెంటు శ్రీమతి ఆర్ లీలావతీదేవిగారు తెలుపుతున్నారు. గత సంవత్సరం సీనియర్ బేసిక్ గ్రేడ్ పరీక్షలో పరీక్షకు వెళ్ళిన 50మందిలో అందరూ ఉత్తీర్ణులయ్యారు.

రాజంపేట పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు అరెస్టు

రాజంపేట, జూలై 10

కడపజిల్లా నందలూరు మునసబ్ కోర్టు అమీనా రాజంపేట పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ ఎం ఎల్లారెడ్డిగారిని అరెస్టుచేసి నందలూరు డిస్ట్రిక్టు మునసబ్ వద్ద హాజరుపెట్టినారు. వారి సొంత జామీనుపైన 10 వ తేదీన విడుదలచేసినారు.

కామన్వెల్తుఫారెస్టు మహాసభ

నైరోబీలో రేపే ప్రారంభం

ఇండియా ప్రతినిధిగా శ్రీ వి యస్ రావు

న్యూఢిల్లీ, జూలై 11

నైరోబీలో రేపటినుంచి జరగనున్న కామన్వెల్తు దేశాల అడవుల పెంపకపు మహాసభలో భారతదేశం తరఫున అటవీశాఖ ఇన్‌స్పెక్టర్ జెనరల్ శ్రీ వి యస్ రావు పాల్గొంటున్నారు.

ఈ సభ 15 రోజులపాటు జరుగుతుంది.

అడవుల పెంపకం, వృక్షసమృద్ధుల పోషణ, అరణ్య సంపదల వినియోగం, అరణ్యాల నిర్వహణ, పరిశోధన, సాంకేతిక సహకారం, సభ్యదేశాలనుంచి ఫారెసు సర్వీసుకు చెందిన సిబ్బంది మార్పిడి మున్నగు సమస్యలు చర్చనీయాంశాలుగా ఉన్నాయి

ప్రజాదరణగల పత్రికలపై పాక్ ప్రభుత్వ ఆర్థికవొత్తిడి

జాతీయ శాసనసభలో వాయిదా తీర్మాన ప్రతిపాదన

రావల్పిండి, జూలై 11

తూర్పు పాకిస్తాన్ లో ప్రజాదరణగల “పాకిస్తాన్ అబ్జర్వర్” “సంఘబాద్” “ఇత్తిఫాక్” పత్రికలకు ప్రభుత్వం, ప్రభుత్వ యాజమాన్యం గల సంస్థలు అడ్వర్టయిజుమెంటులు యివ్వరాదని పాక్ ప్రభుత్వం జారీచేసిన ఆర్డరును గురించి నేడు పాకిస్తాన్ జాతీయ శాసనసభలో శ్రీ ఫరీద్ అహమ్మద్ అభ్యంతరం లేవదీశారు

ఈ సమస్య ఆయన ఒక వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించుతూ పత్రికా స్వాతంత్ర్యాన్ని అణిచి, పత్రికలు తమకు అనుకూలంగా ప్రచారం చేసేట్లు చేయడానికి ప్రభుత్వం ఈ రకమైన హీన పద్ధతులను దొడ్డిదోవన ప్రవేశపెడుతున్నాయని విమర్శించారు.

పత్రికలన్నింటికి అడ్వర్టయిజుమెంట్ల ద్వారానే ప్రధానంగా ఆదాయం వస్తుంది. తమకు ప్రతికూలంగా వున్న పత్రికలను ఆర్థికంగా దెబ్బ తీయడంతో ప్రభుత్వం పూనుకొంటున్నదనీ, ఇది అత్యంత దారుణమైన విషయమనీ ఆయన వివరించారు

పరిశ్రమలమంత్రి శ్రీ ఎ భట్టో ప్రభుత్వం తరఫున మాట్లాడుతూ ఇందుకు సంబంధించిన వివరాలను సేకరించి సభవారి ముందు వుంచగలనని వాగ్దానం చేశారు

ఆ పత్రికలకు అడ్వర్టయిజుమెంట్లు యివ్వరాదని ఆర్డరు చేసినట్లు తనకు తెలియదని మంత్రి అన్నారు. బహుశా రాష్ట్ర ప్రభుత్వం అలాంటి ఆర్డరు జారీచేసి వుండవచ్చునన్నారు. ఏదిఏమైనా అడ్వర్టయిజుమెంట్లు యివ్వడానికి, యివ్వనిరాకరించడానికి ప్రభుత్వానికి సర్వహక్కులూ గలవన్నారు.

వివరాలను సేకరించడానికి మంత్రి వ్యవధి కోరగా అందుకు స్పీకర్ అనుమతించారు.

కొత్త తరహా రైల్వే టిక్కెట్లు

న్యూఢిల్లీ, జూలై 11

రైల్వేబోర్డువారు అన్ని మూడో తరగతి టిక్కెట్లపైన గమ్యస్థానాలు, బయలుదేరే స్థలాలు పేర్లను ఇకముందు హిందీలో ప్రకటింపనిశ్చయించినట్లుగా తెలుస్తోంది

హిందీభాషా రాష్ట్రేతర ప్రాంతాలలో హిందీకి తోడుగా ప్రాంతీయ భాష కూడా ఉపయోగిస్తారు

మెయిల్, ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ బండ్లకు యిచ్చే పై తరగతి టిక్కెట్లపై రైలుపేర్లు తరగతి, బయలుదేరే స్థలం, గమ్యస్థానం పేర్లను హిందీ, ఇంగ్లీషు భాషలలో ప్రకటిస్తారు.

సంగారెడ్డి హైస్కూల్ విద్యార్థుల సమ్మె

హైదరాబాద్, జూలై 11

సైన్సు ఉపాధ్యాయుని నియమించనందుకు నిరసనగా మెదక్ జిల్లా సంగారెడ్డి జిల్లాపరిషత్ హైస్కూలు విద్యార్థులు వెయ్యిమంది నేడు క్లాసులకు వెళ్ళకుండా సమ్మె చేశారు

మొత్తం 48 మంది ఉపాధ్యాయులవసరమైతే 18 మంది మాత్రమే ప్రస్తుతమున్నారనీ, ఉన్నవారిలో కూడ నలుగురు మాత్రమే అన్ని అర్హతలు కలవారనీ తెలియజేస్తూ హెడ్ మాస్టర్‌కు విద్యార్థులొక విజ్ఞాపన పత్రాన్ని అందించారు.

విద్యార్థులు పట్టణ వీధులగుండా ఊరేగింపు జరిపి బహిరంగసభకూడ ఏర్పాటు చేశారు

ఊరేగింపుకు విద్యార్థి నాయకులు సుధాకర్, కె భూమయ్యగారలు నాయకత్వం వహించారు

నానాటికీ పెరుగుతున్న ఆర్థిక అసమానతలు

పారిశ్రామికాభివృద్ధే పరిష్కార మార్గమని శ్రీ టి టి. కె.

న్యూఢిల్లీ, జూలై 10

దేశంలోని ప్రజలకు రాజకీయ స్వామ్యం సమకూర్చికూడా, ఆర్థిక అసమానత్వం తొలగించలేకపోయామనీ, ఆర్థిక అసమానతలు యిలాగే కొనసాగితే, సమాజంగతి ఏమౌతుందో ఊహించుకోవాల్సిందేననీ, ఇదే నేడు దేశాన్నెదుర్కొంటున్న ప్రధాన సమస్య అని, కేంద్ర ప్రభుత్వంలోని పోర్ట్ ఫోలియోలేని మంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి ఈరోజిక్కడ చెప్పారు.

సమాజంలో నేడు స్ఫుటంగా కనిపించే ఆర్థిక అసమానతలను పన్నుల విధింపుద్వారా మాత్రం ఏనాడూ తొలగించలేమనీ, దానికి శాశ్వత పరిష్కారమార్గం కనుగొనవలసి యున్నదనీకూడా శ్రీ కృష్ణమాచారి చెప్పారు

మిత్రరాజ్యసమితి సంస్థలఇండియన్ ఫెడరేషన్‌వారు, ప్రపంచవ్యవహారాల ఇండియన్ కౌన్సిల్ వారు సంయుక్తంగా ఏర్పాటుచేసిన సమావేశంలో శ్రీ కృష్ణమాచారి ప్రసంగిస్తూ పై విషయం చెప్పారు

జాతీయ సంపదను ప్రజలమధ్య సమంగా పంచటానికి కేంద్రప్రభుత్వం ఎదుర్కొంటున్న చిక్కులను కొన్నింటిని ఆయన ఉటంకించారు.

శ్రీ కృష్ణమాచారి తన ప్రసంగంలో సమాజంలో వున్న ఆర్థిక అసమానతలను తొలగించడానికి దేశాన్ని పారిశ్రామికం చేయడం అవసరమన్నారు. అయితే అది అమెరికా, ఇంగ్లాండు మొదలైన మన మిత్రదేశాలు సలహా యిస్తున్నట్లు, ప్రయివేటు పరిశ్రమలను ప్రోత్సహించటం ద్వారా మాత్రం కాదు

ఇండియా, బ్రిటన్‌లాగా చిన్న దేశమయివుంటే, దేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసే విషయం ప్రయివేటు పారిశ్రామిక శక్తులకే వదలివుండేవారం కాని ఇండియా పరిస్థితి అలా కాదన్నారు శ్రీకృష్ణమాచారి

శ్రీ కృష్ణమాచారి యీ సందర్భంగా గత 15 సంవత్సరాలలో భారతదేశం తన అధీనంలోవున్న వనరులతో వ్యావసాయికంగానూ, ఆర్థికంగానూ గణనీయమైన అభివృద్ధిని సాధించినట్లు సంతృప్తి ప్రకటించారు.

అయితే యీ ఆర్థిక సంపద ధనికులు మరీ ధనవంతులయ్యేవిధంగా కాకుండా, సమాజంలో అట్టడుగున పడివున్న నిరుపేద ప్రజల అభ్యున్నతికి తోడ్పడే రీతిగా పంపిణీ కావలసి యున్నదని తెలియజేశారు.

విలేకరులడిగిన కొన్ని ప్రశ్నలకు జవాబిస్తూ, కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను కుంచించి వాటిని కైంకర్యం చేసుకొన్నదని తాను నమ్ముతున్నానన్నారు అధికార వికేంద్రీకరణం జరగవలసి యున్నదనీ, అవసరమైతే అందుకు అనువుగా రాజ్యాంగ చట్టంలో సవరణలు చేయవచ్చుననీ తన అభిప్రాయం వెల్లడించారు

గుంటూరు దీనావస్థ

(1వ పేజీ తరువాయి)

ఒక పెద్ద పబ్లిక్ పాయఖానా యేనాలు విస్తుబోతారు! పట్టణంలో ఏ మూలచూసినా చెత్తకుప్పలతో దుర్గంధపూరితంగా వుంటుంది నగరంలో రెండువేలకు పైగా విద్యుద్దీపాలుంటే వాటిల్లో 800 దీపాలకు పైగా వెలగవు స్పెషల్ ఆఫీసరు పాలనకు అప్పజెప్పబడిన మునిసిపల్ పరిపాలన తీరుతెన్నులు యీ విధంగా వుంటున్నాయి” అని శ్రీ నాగయ్య చెప్పారు

అంతకుముందు శ్రీ కె వెంకటేశ్వరరావు (కమ్యూ-ఇం) మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాల కోసం పంచాయతీల నుండి, సమితుల నుండి ఇప్పుడు పొందుతున్నట్లు సగం మొత్తాలనుగాక ఆరవ వంతును మాత్రమే తీసుకోవాలని సూచించారు. పంపకం కోసం పంచాయతీ సమితులకు వ్యవసాయశాఖ రసాయనపు ఎరువులను సప్లయిచేసి రవాణా ఖర్చులను ఆశాఖే భరించేలాగ చూడాలన్నారు. అలాగాక నేరుగా రైతులకు కోటాలు ఇస్తున్నప్పుడువారు కంట్రోలు ధరలకు సరుకును సంపాదించలేక బ్లాక్‌మార్కెట్లో కొనుక్కోవలసి వస్తున్నదన్నారు అందుకని ఎరువులనే సప్లయి చేయాలిగాని పర్మిట్లు ఇవ్వడం కూడదన్నారు

పంచాయతీల పరిపాలనా స్థితిగతులను వివరిస్తూ కోళకొల్లు పంచాయతీ కార్యాలయానికిని దానిఅధ్యక్షుడు తన భూమినే రూ 8,000 లకుఅమ్మినఉదంతాన్ని ఉదహరించారు

కులమత విద్వేషాలతో, ముఠాతగవులతో సతమతమవుతూన్న బాపట్ల మునిసిపాలిటీ ఏమీ పనులు చేయలేకపోయిందనీ, దీనిని ప్రభుత్వం దర్యాప్తు చేయాలనీ కోరారు

శ్రీ వావిలాల ప్రసంగం

సమాజవికాస పద్దుపై జరిగిన రెండవనాటి చర్చలో పాల్గొంటూ ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఇలా అన్నారు:

“బ్లాకుల అభివృద్ధికని చాలాధనం వెచ్చిస్తున్నమాట నిజమేగాని అక్కడ అభివృద్ధి చెందుతున్నది అధికారవర్గమే వాటి పాలక యంత్రాంగాలు బలబరువులైనాయి ఈ బ్లాకుల అభివృద్ధి మూడవ దశకు చేరుకున్నప్పుడు కేంద్రం ఇచ్చే గ్రాంటులు ఆగిపోతాయి ఇక ఆ తర్వాత వీటి ఆర్థిక వనరులు చాల స్వల్పమాత్రంగానే వుంటాయి అంటేవాటిఉద్యోగులజీతాలకు మాత్రమే సరిపడిపోవచ్చు అందుకని ఆ బ్లాకుల అభివృద్ధికి అవసరమయ్యే ధనాన్ని ఎలా సేకరించవలెనో ప్రభుత్వం ఇప్పటినుండీ ఆలోచించాలి

“సాంఘిక సంక్షేమం, హరిజనులకు, షెడ్యూల్డ్ కులాలకు ఇండ్లవసతి కల్పించడంవంటి పనులను పంచాయతీసమితుల అధికారాలనుండి తొలగించాలి ఈ సమితుల్లో పై కులాలవారు, భూస్వాములే పెత్తనం చెలాయిస్తున్నారు కనుక హరిజనుల కోసమని భూములు సేకరించి, వారికి ఇండ్లు కట్టించిపెట్టి తమకు ఇరుగు పొరుగు వారుగా వారు నివసించడానికి అంగీకరించరు కాబట్టి సాంఘిక సంక్షేమాన్ని ఆ సంక్షేమశాఖకే తిరిగి అప్పగించాలి

“హైదరాబాద్‌నగరానికి ఒక బృహత్పథకాన్ని తయారుచేస్తున్నామంటున్నారు అందులో మధ్యతరగతులవారికి సకల సౌకర్యాలు చేకూరేలాగ జాగ్రత్తవహించాలి ఫ్యూడల్ నగరంగా మొదట్లో అభివృద్ధిఅయిన యీ పట్టణంలో చార్మినార్ అవతల ప్రాంతాలన్నిటా ఆధునిక సదుపాయాలతో విస్తరణ కార్యక్రమం నిర్వహించి దుండగీడులకు స్థావరంగావున్న స్థితిని తొలగించాలి

గుంటూరు పట్టణ మురుగు పారుదల పథకానికి జీవితభీమాసంస్థ ఏమైనా ఆర్థికంగా తోడ్పడుతుందేమో పరిశీలించాలి

శ్రీ పేట బాపయ్య (కాం): పేద ప్రాంతాల పంచాయతీల అభివృద్ధి కార్యక్రమాలకిచ్చే, గ్రాంట్లను తగ్గించే విషయం ప్రభుత్వం పరిశీలించాలి కేటాయింపులను నిర్ణయించేటప్పుడు జిల్లాను గాక తాలూకాను ప్రాతిపదికగా ఎంచాలి

శ్రీ తెన్నేటి విశ్వనాథం

అధికార వికేంద్రీకరణ కోసమని ఏర్పడిన పంచాయతీ సమితులను, జిల్లా పరిషత్తులను ఇప్పుడు రాజకీయ ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారు గ్రామీణ ప్రాంతాల ఆర్థిక, సాంఘిక అభ్యున్నతికి వినియోగపడవలసిన వీటి రాజకీయపాత్రకు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడిందని శ్రీ తెన్నేటి విశ్వనాథం (ప్ర పా) చెప్పారు. వీటి అధ్యక్షుల ఎన్నిక అంటే మంత్రులదగ్గర నుండి అందరూ ఎంతప్రాముఖ్యమిస్తున్నారో చూస్తే ఇది విదితమవుతుంది ఈ సందర్భంలో విశాఖజిల్లా పరిషత్తు అధ్యక్షుని ఎన్నికను ఉదహరించారు

మైనర్ ఇరిగేషన్‌కై కేటాయించిన నిధులను సాధిస్తేనేగాని ఆహారోత్పత్తి ఐదు శాతం పెరగడం సాధ్యంకాకపోవచ్చునన్నారు జిల్లా పరిషత్తులకు, సమితులకు సిబ్బంది నియామకం పబ్లిక్ సర్వీసుకమిషన్ ద్వారా జరగాలన్నారు.

శ్రీ ముత్యాలరావు (కాం): అభివృద్ధి కార్యక్రమాల నిధులను పంచాయతీలు త్రాగునీటిసప్లయికిగాని, రోడ్లకుగాని వెచ్చించడానికి వీలుకల్పించాలి

శ్రీజి సి కొండయ్య (కాం) మాట్లాడుతూ ఇండ్లవసతి కోసం కేంద్రం ఇచ్చే 50 లక్షలరూ వినియోగించుకొనక పోయినందుకు ప్రభుత్వాన్ని విమర్శించారు.

శ్రీ పి శేషావతారం (కాం) పోరంబోకు లన్నిటినీ పంచాయతీలకు అప్పగించాలి శాసన సభా నియోజక వర్గాల సరిహద్దులు, బ్లాకుల సరిహద్దులు ఒకదానితో ఒకటి సరిపోయేవిగా వుండాలి

శ్రీ ఎస్ జగన్నాథం (స్వ పా) పందులు, పొటేళ్ళ పెంచుతున్నారా లేదా అని ప్రజలుచూడడంలేదు రోడ్లు కావాలంటున్నారు ఇతర సదుపాయాలు అవసరమంటున్నారు ఈ సమితులు వచ్చిన తర్వాత ఉపాధ్యాయులకు కూడా నాలుగు మాసాలైనా జీతాలు ముట్టడంలేదు

శ్రీయుతులు ఎస్ వెంకటరావు, వి రామసుందరరావు, హయగ్రీవాచారి, కొటూరావు, సుల్తాన్ సలావుద్దీన్, ఓ వై సీ, ఎస్ పాష్కి, కాకాని వెంకటరత్నం, మల్లారెడ్డిమున్నగువారుకూడా మాట్లాడారు

ఈ విషయమై మంత్రి రేపు సమాధానమిస్తారు.

అవినీతి నిర్మూలన, జాతీయ సమైక్యతలకు కృషి

యువకులకు శ్రీ గుల్జారి లాల్‌నందా సలహా

న్యూఢిల్లీ, జూలై 11

దేశాభివృద్ధికై జరుగుతున్న నిర్మాణ కార్యకలాపాలలో యువకులు తమకు చేతనైన విధంగా తోడ్పడాలని భారత్ యువక సమాజ్ అధ్యక్షుడూ, కేంద్ర ప్లానింగ్ శాఖామంత్రి శ్రీ గుల్జారిలాల్ నందా దేశంలోని యువకులకు నేడొక సలహా యిచ్చారు

శ్రీ నందా భారత యువక సమాజ్ వారు నిర్వహిస్తున్న రూపాయి సభ్యత్వపు ఉద్యమానికి ప్రారంభోత్సవం చేస్తూ పై సలహా యిచ్చారు.

దేశాభివృద్ధికి భారత్ యువక సమాజ్ వారు నిర్ణీత పథకం ప్రకారం కృషి చేయాల్సివుంది ప్రజా శ్రేయస్కర కార్యక్రమాలతో తమ కార్యక్రమాలను జోడించి పనిచేయాల్సివుంది యువకులు అవినీతి, వ్యభిచారాలు మొదలైన దుర్గుణాల నిర్మూలనకు కృషిచేయటంతోపాటు, జాతీయ సమైక్యతకు, ప్రజానీకానికి ప్రాథమికావసరాలు సమకూర్చడానికి కూడా కృషి చేయాలనీ శ్రీ నందా సలహా యిచ్చారు.

బడుగు దేశాల సమస్యలు

ప్రత్యేక ఆర్థిక సమావేశంలో చర్చించాలని సూచన

కైరో, జూలై 11

అభివృద్ధి చెందుతూన్న దేశాల యెదుర్కొంటున్న సమస్యలను గురించి చర్చించేందుకు ఐరాస అధ్వర్యాన వచ్చే సంవత్సరారంభంలో ఒక ప్రత్యేక ఆర్థిక సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన గురించి, ప్రస్తుతం కైరోలో జరుగుతూన్న తటస్థ దేశాల ఆర్థిక సమావేశంలో పాల్గొంటున్న ప్రతినిధులు ఇష్టాగోష్ఠిగా చర్చిస్తున్నారని తెలుస్తోంది.

భారతదేశం మొదలయిన అనేక దేశాల ప్రతినిధులు ఈ సూచనకు సుముఖంగా ఉన్నారు.

ప్రస్తుత కైరో సమావేశ నిర్ణయాలనూ, సూచనలనూ ఐరాసకి పంపాలనీ, రాబోయే ఐరాస మహాసభ ఎజెండాలో కూడ వీటినొక ప్రత్యేకాంశంగా చేర్చాలనీ కూడా ఒక ప్రతిపాదన ఉన్నది

అభివృద్ధి చెందిన దేశాలు గ్రూపుగా ఏర్పడడం వల్ల తమకు కలిగే ప్రమాదాన్ని ఎదుర్కోడానికి, అభివృద్ధిచెందుతూన్న దేశాలు సమిష్టిచర్యలు తీసుకోవాలని కైరో సమావేశంలో నేడు కొంతమంది ప్రతినిధులు సూచించారు.

అనంతపురంలో 17 న, అఖిలపక్ష సమావేశం

శిస్తు హెచ్చింపుపై చర్యలను గూర్చి చర్చించేందుకు

అనంతపురం, జూలై 12

అదనపు శిస్తుల విధింపుపై తీసుకోవలసిన చర్యలనుగూర్చి చర్చించేందుకై ఈ నెల 17న అనంతపురం టీస్ మెమోరియల్ హాల్లో సభజరుగుతుందనీ, ఈ సభలో రాజకీయాభిప్రాయాలతో నిమిత్తంలేకుండా అన్ని పార్టీలకు చెందిన రైతులు వచ్చి పాల్గొనాలని కోరుతూ శ్రీపప్పూరు రామాచార్యులు, శ్రీ టి అశ్వత్థప్ప (స్వతంత్రపార్టీ) శ్రీ గోపాలకృష్ణ (కమ్యూనిస్టు), శ్రీ టి లక్ష్మీనారాయణరెడ్డి (జిల్లా రైతు సంఘ అధ్యక్షుడు), శ్రీ వై శేషగిరి (ప్రజాసోషలిస్టు) నేడొక ప్రకటన చేశారు

మరిరెండు అమెరికా అణ్వస్త్ర పరీక్షలు

వాషింగ్టన్, జూలై 11

పసిఫిక్కు మహాసముద్రంలోని బ్రిటిష్ వలస అయిన క్రిసమస్ దీవి ప్రాంతంలో అమెరికా నేడు ఆకాశంలో మరొక అణ్వస్త్ర పరీక్ష జరిపింది

ఇటు అమెరికాలోని నెవాడా ఎడారిలో ఈ వేళే ఒక భూగర్భ అణ్వస్త్ర పరీక్ష కూడా జరిపిందని అమెరికా ప్రభుత్వ అణుశక్తి కమిషన్ ప్రకటించింది

హాలెండ్‌లో మొరార్జీ దేశాయ్

ఆమ్‌స్టర్‌డామ్, జూలై 11

భారత ఆర్థిక మంత్రి మొరార్జీ దేశాయ్, జెనీవానుండి నేడు హాలెండ్‌లో ఆమ్‌స్టర్‌డామ్ నగరానికి వచ్చారు. డచ్చి (హాలెండ్) ప్రధానితోనూ, ఆర్థికమంత్రితోనూ ఆయన కామన్ మార్కెట్టు సమస్యలను గురించి చర్చిస్తారు భారతదేశానికి అప్పులు, విదేశీ ద్రవ్య మారకం అవసరాలను గురించి వివరిస్తారు.

జెనీవాలో జరిగిన ఐరాస ఆర్థిక, సామాజిక సంఘం 34వ సమావేశంలో ఈయన మూడురోజులు పాల్గొన్నారు

మంగళవారం నాడు శ్రీ దేశాయ్ పారిస్ వెళతారు. కామన్‌మార్కెట్టు వ్యవహారాలను చూస్తున్న బ్రిటిష్ మంత్రి ఎడ్వర్డ్ హీత్ అక్కడ ఆయనను కలుసుకొని సంభాషణలు కొనసాగిస్తారు.

సినీ నటుడు యం ఆర్. రాధకు రు. 200 జరిమానా

మద్రాసు, జూలై 11

ప్రభుత్వం నిషేధించిన నాటకం లాంటిదే మరో నాటకాన్ని ప్రదర్శించాడన్న ఆరోపణపై తమిళ సినీ నటుడు ఎం ఆర్ రాధపై క్రింది కోర్టు విధించిన జరిమానాను మద్రాసు హైకోర్టు నేడు ధ్రువపరిచింది.

1960 జనవరి 10వ తేదీన “కథైభాలి” అనే నాటకాన్ని రాధ ప్రదర్శించారు. “తూకుమేడై” అనే నాటకాన్ని ప్రదర్శించరాదని 1959 మే నెల 24వ తేదీన ప్రభుత్వం నిషేధించింది ఈ రెండు నాటకాలు ఒకటిగానే ఉన్నాయని తీర్పు చెప్పిన హైకోర్టు న్యాయమూర్తి వెలిబుచ్చారు రెండు నాటకాల్లో పాత్రలు కూడా చాలభాగం ఒకటిగానే ఉన్నాయని, పేర్లుమాత్రం వేరని న్యాయమూర్తి చెప్పారు. “తూకుమేడై”లో ఉన్న అభ్యంతరకరమైన సీనులు “కథైభాలి”లో కూడ ఉన్నాయి

రాముడు, దశరథుడి పాత్రలను అవహేళన చేసే సీనులు రెండు డ్రామాల్లోనూ ఉన్నాయని న్యాయమూర్తి చెప్పారు హిందూ మతస్తుల నవమానపరచేవి కూడ రెంటిలోనూ ఉన్నాయన్నారు మరికొన్ని అభ్యంతరాలు కూడా ఉన్నాయన్నారు

అందువల్ల 200 రూపాయలు జరిమానా విధించడం న్యాయమేనని న్యాయమూర్తి తీర్పు చెప్పారు

అదే నాటకాన్ని 1959 జూలై 19న త్యాగరాయ కళాశాల రంగస్థలంలో ప్రదర్శించిన సందర్భంలో వేసిన శిక్షపైన అప్పీలు చేసుకొంటూ ఆ నాటకాన్ని ప్రదర్శించ బోయేముందు నాటక ప్రతినొకదాన్ని పోలీసుకమిషనర్‌కు అందజేశానని, లైసెన్సుకూడా పొందానని రాధ చెప్పారు.

లైసెన్సు పొందినప్పటికీ నేరంచేసిన బాధ్యతనుండి తప్పించుకోజాలడని న్యాయమూర్తి చెప్పారు ఏ హైకోర్టు ఈ విషయంలో నేరస్థుణ్ణి చేయలేదంటే సరిపోతుందని చెప్పి జరిమానా శిక్షను రద్దుచేశారు

ప్రముఖ మురళీ గాన విద్వాంసుడు పల్లడం సంజీవరావు కోయంబత్తూరులో చనిపోయారు.



విద్యార్థుల్లో సాంఘిక చైతన్యం కలిగించే పాఠ్యాంశాలవసరం

పాఠ్యగ్రంథాల జాతీయకరణ ద్వారా ఇది సాధ్యం

ఈనాటి విజ్ఞానాన్ని తన స్వప్రయోజనం కోసమే కాకుండా, యితరుల ప్రయోజనం కోసం కూడా వుపయోగింపవలసిన బాధ్యత విద్యార్థికి వుంది తనకు సంఘం ఎంత సహాయం చేస్తోందో, తనూ అంత సహాయం సంఘానికి చేయాలి తాను సాధించిన విజ్ఞానం సమాజానికి వుపయోగపడేదిగా వుండాలి అట్టి విజ్ఞానాన్ని సాధించడానికి విద్యార్థి ప్రయోజకరమైన పాఠ్యాంశాలు చదవాలి లాభాలను చూచుకొనే వ్యక్తి విద్యార్థికి, సంఘానికి ప్రయోజకరమైన పాఠ్యాంశాలను వ్రాయడు ప్రభుత్వం తానే స్వయంగా పూనుకొని జాతీయకరణద్వారా ప్రయోజకరమైన పాఠ్యాంశాలను రూపొందించవచ్చు

పాఠ్యాంశాలలో కొన్ని విద్యార్థుల్లో మూఢభక్తి, కుల, మతతత్వాలను పెంచేవిగా వుంటాయి ఇలాంటి పాఠ్యాంశాలను తొలగించాలి

ఉదాహరణకు బ్రిటిష్‌వారు తిరుగుబాటుగా పరిగణించిన మన సిపాయీల స్వాతంత్ర్య పోరాటాన్ని మన పిల్లలు తిరుగుబాటుగానే చదువుతున్నారు తమ పాలన కనుగుణంగా

శ్రీ బొమ్మారెడ్డి
సూర్యమోహనరెడ్డి

బ్రిటిష్ చరిత్రకారులు వాస్తవాలను వక్రంగా చిత్రిస్తే, స్వాతంత్ర్యానంతరం కూడా మనమలాగే చదువుకోవలసిన ఖర్మేమిటి?

అదేవిధంగా భారతీయులు తెల్లవారికంటే తక్కువ అనే మనస్తత్వాన్ని కలిగించే పాఠ్యాంశాలు నేటికీ మా పాఠ్యగ్రంథాల్లో లేకపోలేదు ఇలాంటి భావాలు లేతమనసులలో కలిగించడం చాల ప్రమాదకరం

ప్రతియేటా పాఠశాలలో పుస్తకాలు మారుతూవుంటాయి ఆ మార్పులవల్ల అవసరం ఏముంది? ఒక రచయిత రాస్తే భారతదేశ రాజధాని ఢిల్లీనా, మరొక రచయిత రాస్తే మరొకటి అవుతుందా? అలాగే బొంగరపులు, బంతిగిన్నెలు అవుతుందా? కాని పుస్తకాలు మారడానికి అదికాదు కారణం పాఠశాలల మీద అధికారంగల పరిపత్తులకు తమ గ్రంథాన్ని పాఠ్యగ్రంథంగా పెట్టమని రచయితలిచ్చే లంచం అనేక సందర్భాల్లో కారణం

పాఠ్య గ్రంథాలసాయి

ఈ లంచాలకారణంగా పాఠ్య పుస్తకాలస్థాయి పడిపోతూ వుంటుంది కూడా ఫలానాతరగతికి ఫలానాస్థాయి అని విద్యావేత్తల సహాయంతో నిర్ణయించి, దానికితగిన పాఠ్యాంశాలను ప్రభుత్వమే నిర్ణయించి పాఠ్యగ్రంథాలను అచ్చు వేయించవలసి వుంది

జాతీయం చేయడంద్వారా బీద విద్యార్థులకు పాఠ్యగ్రంథాలు చౌకగా లభించే వీలు చేయవచ్చు

అన్నిటికంటే ప్రత్యేకంగా పరిశీలించవలసిన విషయం ఒకటుంది ప్రభుత్వం పాఠ్యాంశాలను నిర్ణయించడంలో నిష్పక్షపాత వైఖరిని అవలంబించాలి అప్పుడే జాతీయకరణ సఫలత, ప్రభుత్వం పాఠ్యగ్రంథాలను తన విధానాలకు, తన గొప్పలను ప్రచారంచేసే సాధనాలుగా ఉపయోగించుకోగూడదు నిష్పక్షపాతంగా జనోపయోగమైన విషయాన్నే ప్రభుత్వానుకూలం కానిదైనా ప్రచురించాలి

ఈ విషయమై ప్రజలు ప్రత్యేక శ్రద్ధను వహించి ఆ లోటుపాటులు సరిచేయడానికి సంసిద్ధులై వుండాలి ప్రజాపర్యవేక్షణక్రింద పాఠ్యపుస్తకాల జాతీయం జరగాలి

ప్రస్తుతం ఆంధ్రప్రభుత్వం 8వ తరగతివరకు పాఠ్య పుస్తకాలను జాతీయం చేసింది కాని కొన్ని లోటుపాట్లు జరుగుతున్నాయి

పాఠ్యగ్రంథాలు ఆలస్యంగా రావడం ప్రధానమైన లోటు పాఠ్యపుస్తకాలు ఆలస్యమయినందున ఉపాధ్యాయులకూ, విద్యార్థులకు ముందటి కాస్త ఖాళీగావున్నా, చివరిలో కోర్సు పూర్తికాక బాధ పడుతున్నారు. సంవత్సరాంతంలో ఉపాధ్యాయులు "పాఠాలు పూర్తి చేశాం" అనిపిస్తున్నారు అలా త్వరగా చెప్పిన పాఠాలు అర్థంకాక చదవలేక విద్యార్థులు అవస్థపడుతున్నారు. ఈ అవస్థలు లేకుండా చేయడానికి ప్రభుత్వం పాఠ్యగ్రంథాల విడుదలలో జరుగుతున్న జాప్యం తొలగించాలి

విద్యార్థుల సౌకర్యార్థం అనుకొని ప్రభుత్వం పాఠ్యగ్రంథం మీద "ఇంతకుమించిన ధరకు కొనవద్దు" అని ప్రచురిస్తున్నది. అది అదనుగా తీసుకొని వర్తకులు పాఠ్యగ్రంథాలను బ్లాక్ మార్కెట్‌లో అసలు ధరకు అర్థరూపాయి, అంతకుమించి కలిపి అమ్ముతున్నారు. గత్యంతరం లేక విద్యార్థులు హెచ్చుధర పెట్టి కొంటున్నారు. బీదవారికి చౌకగా అందజేయవలసిన ప్రభుత్వం ఈ అధిక రేట్లను అరికట్టక పోవడం శోచనీయం

ఈ లోటుపాట్లను సవరించవలసిన అవసరముంది. ఈ విధంగా పాఠ్యగ్రంథాల జాతీయకరణ భావిభారత పౌరుల విజ్ఞాన సాధనకు, జాతి పురోగమనానికి తోడ్పడ గలదని ఆశిద్దాం

యువ ప్రపంచం:

ప్రపంచ దృష్టి నాకర్షిస్తున్న హెల్సింకి యువజనోత్సవాలు

ఫిన్‌లాండ్ రాజధాని హెల్సింకీలో 8వ ప్రపంచ విద్యార్థి, యువజనోత్సవాలు యీ నెల 28వ తేదీన ప్రారంభం కాబోతున్నాయి ప్రపంచం నలుమూలలనుండి విద్యార్థి, యువజన సంఘాలు ఆ ఉత్సవాలకు సమాయత్తమవుతున్నాయి ఆ ఉత్సవాలకు అనేక దేశాల విద్యార్థి యువజన సంఘాలు హెల్సింకీ యువజనోత్సవాల్లో పాల్గొనాలని నిశ్చయించాయి కూడా

ఈ ఉత్సవాలు విజయవంతం కావాలని, "శాంతి - స్వాతంత్ర్యం" అనే ధ్యేయంతో యువజనులు ముందుకుసాగి సఫలత్వం పొందాలని ప్రపంచం నలుమూలల నుండి ఎందరో ప్రముఖులు తమతమ శుభాకాంక్షలను అందజేశారు

1959 లో 7వ ప్రపంచ యువజనోత్సవాలు వియన్నాలో జరిగాయి ఆ ఉత్సవాల్లో రెండు లక్షల మంది యువతీ యువకులు పాల్గొన్నారు ఇంతవరకు ప్రపంచ విద్యార్థి, యువజనోత్సవాలను ప్రపంచ ప్రజాతంత్ర యువజన సమాఖ్య, అంతర్జాతీయ విద్యార్థి యూనియన్లు రెండూ కలిసి నిర్వహించాయి కాని యీ ఏడు 117 దేశాల సంఘాల ప్రాతినిధ్యం వహించే అంతర్జాతీయ కార్యాచరణ సంఘమొకటి యేర్పడింది హెల్సింకీ ఉత్సవాలు యీ సంఘాధ్వర్యాన్నే నిర్వహింపబడతాయి

వియన్నా ఉత్సవాల్లో 1200 యువజన, విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే హెల్సింకీ ఉత్సవాల్లో పాల్గొంటామని మే నెలాఖరుకే 1407 సంఘాలు ప్రకటించాయి ఈ ఉత్సవాల్లోని ప్రత్యేకతేమంటే యిదివరకెన్నడూ ఇలాంటి ఉత్సవాల్లో పాల్గొననిపోయిన గినీ, న్యాసాలాండ్, రైడీషియా, దక్షిణ రొడీషియా, ఉత్తర రొడీషియా, రువాండా, ఉగాండా మొదలైన 12 దేశాలు తాము పాల్గొంటామని ప్రకటించాయి

పాలకొల్లు భారతీనాట్యనిలయం పోటీలలో దుర్యోధన పాత్ర ఏకపాత్రాభినయంలో మొదటి బహుమతిపొందిన శ్రీమహ్మద్ మొహిద్దీన్

వివిధ దేశాల సన్నాహాలు

ఉత్సవాలకు హాజరవడానికి అనేక దేశాలు తగు యేర్పాట్లు చేసుకొంటున్నాయి ఫ్రాన్స్‌లో యీ ఉత్సవాల యేర్పాట్లకు తుదిరూపాన్నిచ్చారు

ఫిన్‌లాండ్ నుండి మొత్తం 225 మంది ప్రతినిధులు 25 గ్రూపులుగా పాల్గొంటారు అనేక సంస్థలకు చెందిన యువ కార్మికులుకూడా ఈ ప్రతినిధివర్గంలో వున్నారు

సోవియట్ యూనియన్ నుండి మొత్తం 700మంది యువతీయువకులు హెల్సింకీకి ప్రతినిధులుగా వెళతారు. అంతరిక్షయానంలో మార్గదర్శకుడైన మేజర్ యూరీ గగారిన్, 25 గంటలు అంతరిక్షయానం ముగించుకొని సుక్షేమంగా క్రిందికి దిగిన మేజర్ గెర్మన్ టిటోవ్‌లు కూడా యీ ఉత్సవాల్లో పాల్గొంటారు సోవియట్ యూనియన్ ఈ ఉత్సవాల్లో ఫొటో ప్రదర్శన మొకటి యేర్పాటు చేస్తున్నది ఇంకా యువజనులకు సంబంధించిన నాటక బృందాలనుకూడా పంపుతున్నది.

బ్రిటన్ నుండి సాంస్కృతిక ప్రదర్శకులుగా 80 మంది, క్రీడాకారులుగా 40 మంది, ఇంకా యితర కార్యక్రమాలకు 80 మంది ప్రతినిధులు వెళ్తున్నారు

హంగరీ జాతీయ ఉత్సవాల కమిటీ కొన్ని ప్రాంతీయ కమిటీల సమావేశాలు జరిపి ప్రతినిధుల నెన్నుకున్నది, ఇండొనేషియా నుండి ప్రతినిధులు సాంస్కృతిక ప్రదర్శకులుగా మొత్తం 67 మంది యువతీయువకులు, క్రీడాకారులుగా 84మంది హాజరౌతున్నారు. ఈజిప్టు, ఇరాక్, కాంగో, నైజీరియా, బల్గేరియా, మెడగాస్కర్ ఉగాండా, చిలీ, పెరూ, సెనిగాల్, ఇంగ్లాండ్, జర్మన్ డెమొక్రటిక్ రిపబ్లిక్ ఇంకా అనేక ఇతర దేశాలు తమ ప్రతినిధులను పంపడానికి తగు యేర్పాట్లు చేస్తున్నాయి

భారతదేశం నుండి ఎంతమంది నిపంపాలనే దింకా ఆలోచనలో వున్నది. ఇటీవ భారత జాతీయ కార్యాచరణ కమిటీకి క్రీడాకారులు, రచయితలు, కళాకారులు, ప్రచురణ సంఘాలకు చెందిన యువతీయువకులు 1500మంది హెల్సింకీ ఉత్సవాల్లో పాల్గొంటామని దరఖాస్తులు పంపారు. ఈ ప్రతినిధివర్గాన్ని పంపే యేర్పాట్లలో కొంత ప్రభుత్వ సహాయం లభిస్తుందని ఆశిస్తున్నారు

ఎందుకీ ఉత్సవాలు?

ప్రపంచ వ్యాపితంగా ఇలాంటి ఉత్సవాలు జరగడం గిట్టనివాళ్ళు కొందరున్నారు అలాంటి దుష్టశక్తులు లేత వయస్సులైన యువజనుల మధ్య చిచ్చు రేపి భేదాభిప్రాయాలు సృష్టించి విద్యార్థి, యువజన సంఘాల అభివృద్ధి కాకుండా చీలికలు తేవడానికి ప్రయత్నిస్తుంటారు శాంతి స్నేహాలకు ఉద్దేశించిన విద్యార్థి, యువజన కార్యక్రమాలకు ప్రతి అడుగునా ఆటంకాలు కలిగిస్తున్న యీ దుష్టశక్తుల నెదుర్కొనే మార్గాలను చర్చించి ప్రపంచ వ్యాపితంగా ఒక కార్యక్రమాన్ని తీసుకొనుటకే ఉత్సవాలు చక్కని అవకాశం

ప్రపంచం మొత్తంమీద అనేక భావాలకు చెందిన యువతీయువకులు జాతి, కుల, వర్ణ, మత, వేష, ధనిక భేదాలు లేకుండా, ఒకరికొకరు తమ తమ అభిప్రాయాలను, అనుభవాలను తెలుపుకోవడానికి ఇదొక వేదిక — సుబ్బయ్య.

క్రీడారంగం

బోట్వినిక్‌కు పోటీదారుడు

ప్రపంచ చదరంగం ఛాంపియన్ బోట్వినిక్‌ను సవాలుచేసే హక్కును సోవియట్ గ్రాండ్ మాస్టర్ టిగ్రాన్ పెట్రోషియన్ సంపాదించుకున్నాడు ఇటీవల హాలెండులోని కురకావోలో జరిగిన అంతర్జాతీయ అభ్యర్థుల పోటీలో పెట్రోషియన్ నెగ్గాడు ఈ పోటీ 28 రౌండ్లుగా జరిగింది

ఈ పోటీలో టాల్, కెరెస్, గెల్లర్, కోర్చ్‌నాయ్ (సోవియట్ యూనియన్) ఫిషర్, బెంకో (అమెరికా) ఫిలిప్ (జెకొస్లొవేకియా) లాంటి ప్రఖ్యాత యోధులు పాల్గొన్నారు

బోట్వినిక్‌తో ప్రపంచ ఛాంపియన్ షిప్ కోసం సవాలుచేసి ఓడిపోయిన మికేల్ టాల్ ఈ పోటీలో రాణించలేదు మూత్రపిండవ్యాధికి శస్త్రచికిత్స చేయించుకొన్న టాల్ పూర్తిగా కోలుకోకముందే పోటీలో దిగాడు 22వ రౌండుకుముందు వ్యాధి తిరగబెట్టడంవల్ల ఆయన ఆసుపత్రిలో కూడా చేరారు. పోటీ చివరిభాగంలో టాల్ ఉపసంహరించుకోక తప్పలేదు 21 ఆటలు ఆడి 7 పాయింట్లు మాత్రం తెచ్చుకొన్నాడు

అభ్యర్థుల పోటీలో నెగ్గిన పెట్రోషియన్ వయస్సు 33 సంవత్సరాలు వృత్తిరీత్యా పాత్రికేయుడు 1960 లో లీప్‌జిగ్‌లో జరిగిన 14వ ఒలింపిక్ చదరంగ పోటీల్లో పాల్గొన్న 240 మంది ఆటగాళ్ళలోను 18 ఆటలకు 12 ఆటలు గెలుచుకున్న ఘనత ఒక్క పెట్రోషియన్‌కే దక్కింది.

వింబుల్డన్ టెన్నిస్ పోటీల్లో పాల్గొన్న భారతీయ ఆటగాడు క్రిష్ణన్

వింబుల్డన్ ముగింపు

అందరూ ఆశించినట్లే ఆస్ట్రేలియా ఆటగాడు రాడ్ లేవర్ వింబుల్డన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్పును నిలబెట్టుకొన్నాడు ఫైనల్స్‌లో తోటి ఆస్ట్రేలియా ఆటగాడు మార్టిన్ ముల్లిగాన్‌ను 6-2, 6-2, 6-1 స్కోరులో 58 నిమిషాలలో ఓడించి "రాకారిస్టన్ రాకెట్"అనే పేరును సార్థకం చేసుకొన్నాడు. (రాకారిస్టన్ లేవర్ ఊరి పేరు) అల్మెడో ఛాంపియన్ అయిన సంవత్సరాన్ని మినహాయిస్తే గత 7 ఏళ్ళలోను ఆరుసార్లు ఆస్ట్రేలియన్లే వింబుల్డన్ ఛాంపియన్ షిప్పును సాధిస్తూ వచ్చారు లూ హోడ్ వరుసగా 2 ఏళ్ళు, ఆ తరువాత ఆష్లే కూపర్ నీల్ ఫ్రేజర్ ఒక్కొక్క సారి, ఇప్పుడు లేవర్ రెండుసార్లు వింబుల్డన్ ఛాంపియన్లయ్యారు. ఆస్ట్రేలియన్లకు మధ్యలో అడ్డంవచ్చింది పెరూ దేశపు ఆటగాడు అలెక్స్ ఒల్మెడో

ఈసారి టోర్నమెంటులో

(మిగతా 4వ పేజీలో)

యక్ష ప్రశ్నలు

సహవిద్య (కో ఎడ్యుకేషన్) మేలా కీడా?

ప్రత్యేక కాలేజీల్లో చదివే స్త్రీలు మాత్రమే బుద్ధిమంతులుగా వుంటున్నారెందుకు? శీలంలేకు? ఆయా వ్యక్తుల మానసిక ప్రవృత్తిని బట్టి వారి గుణాలుంటాయి పురుషునితో కలిసి స్త్రీ చదువుకొంటే తప్పు, మాట్లాడితే తప్పు అనుకుంటే మగవారు యీ కట్టాల సమస్య ఇంకెంత కష్టతరమవుతుందోనని, కుమంకాదు

వేములపల్లి సుబ్రహ్మణ్యం,
కన్నవరం, కృష్ణాజిల్లా

సహవిద్య మంచిదే. కాని ఈనాటి మాతంగాకళలో లేవని భావిస్తున్నాను కో ఎడ్యుకేషన్ గల కాలేజీలలో, హైస్కూల్లో ఆడపిల్లలను సహితం అల్లరి చేయడం చూస్తున్నాం అందువల్ల విద్యార్థులలో ప్రగతికంటే సహవిద్యవల్ల మేలు కంటే కీడు ఎక్కువగా కలుగుతుంది.

పి వెంకటరమణ, 4వ ఫారం, కనగాల.

గుప్పెడి మూస్తే ఏదో వుందని భ్రమ విప్పితే తెలుస్తుంది ఏముందో నూతన భావాలు కలిగే యౌవనంలో వివేచించని ఆలోచనలతో, దూరంగా వున్న వస్తువును గురించి తెలుసుకోవాలని సహజమయ్యే మనసుకు విరుగుడే సహవిద్య

విజయకాంత్, శాస్త్రియ

సహవిద్యవల్ల ప్రారంభదశలో కొన్ని పొరపాట్లు దొర్లి కొందరి జీవితాలు నాశమయ్యే ప్రమాదమున్నా అది మంచిదే.

మొటుపల్లి లక్ష్మీదాసు, డెంగులూరు.

విద్యార్థినులను అల్లరిచేసే విద్యార్థులను విద్యాధికారులు తీవ్రంగా శిక్షించాలి విద్యార్థినులు కూడా విద్యార్థుల నమితంగా ఆకర్షించే కృత్రిమ వస్తువుల నుపయోగించడం మానితే సహవిద్య జయప్రదమవుతుంది

వి సదాశంగం, పొద్దుటూరు

సహవిద్యవల్ల విద్యార్థినీ విద్యార్థులు పోటీలు పెరుగుతాయి కాబట్టి సహవిద్య నాఅభిప్రాయ ప్రకారం చాల గొప్పది.

ఎస్ హుసేన్ బీ,
కృష్ణలంక, విజయవాడ

సహవిద్య అవసరం కాని, ఒక్కటున్నది కొంతమంది బాలురు ఎల్లప్పుడు పాఠముల వైపు కాక బాలికల వంకే చూస్తుంటారు వారుచెడి తమ స్నేహితులను గూడ చెడగొడతారు.

కె వి శ్రీనివాసరావు బి కాం,
గుంటూరు-2.

సహవిద్య లేకపోతే ఘోషా పద్ధతి మగల అక్కళ్ళకి వచ్చినట్టే అదీగాక వరకట్న దురాచారం క్రమేపీ యీ సహవిద్య వల్లనే అంతరిస్తుంది

కేంపాటి వల తిరావు, గుంటూరు.

సహవిద్య విద్యార్థుల అభిరుచి మార్గమునకు మళ్ళింపవచ్చును. జీవితంలో స్త్రీ పురుషులు చేరుకోవలసిన విషయాలు వేర్వేరుగా వుంటాయి కనుక సహవిద్యవల్ల ప్రయోజనం

(మిగతా 4వ పేజీలో)

యక్ష ప్రశ్నలు

ఈ శీర్షిక క్రింద ఇచ్చే ప్రశ్నకు జవాబులు కొందరు వ్యాసాల రూపంలో పంపుతున్నారు క్లుప్తంగా ఒక చిన్న పేరాలో తమ అభిప్రాయాను వెలిబుచ్చ ప్రార్థన

వచ్చేవారం ప్రశ్న:

స్కూల్ ఫైనల్ విద్యార్థులకు రోజుకు రెండుపరీక్షలు తగునా?

మనలో మనం

యువజనరంగం ద్వారా విశాలాంధ్రలో పాఠకుల ప్రారంభించినందులకు సంపాదకులకు ధన్యవాదాలు ప్రత్యేకించి యీ మధ్య మహిళల ఆదరాభిమానాలు చూరగొంటున్న "విశాలాంధ్ర" సమాజంలో యింకొక ముఖ్య భాగంగావున్న యువతీ యువకుల అభిమానాన్ని ఇతోధికంగా చూరగొంటుందనటంలో సందేహంలేదు ఆంధ్రయుగపురుషుడు "కందుకూరి, వారి "వివేకవర్ధని"ద్వారా తెలుగు జాతిని మేల్కొలిపినట్లే 'విశాలాంధ్ర' యువతీ యువకులను వుత్తేజితులను చేయాలని నా ఆకాంక్ష

రావాడి కృష్ణమూర్తి,
(శ్రీకాకుళంజిల్లా యువజన సంఘ కార్యదర్శి)

మిస్టర్ కే గారు "చిటపటాలు" శీర్షిక ద్వారా వాస్తవికతను వివరించారు నిజంగా నేడు కులతత్వం విజృంభిస్తూ విద్యార్థుల్లో ఇది కలిగించినంతవరకు మా సమాజం బాగుపడదు

కోటేశ్వరరావుగారి "కార్యానుభవం" కూడా చాలా బాగుంది నేటి పెత్తందార్ల దుశ్చర్యలను బాగా వర్ణించారు.

మూలం మోహనరావు,
మున్సిపల్ హైస్కూల్ సికిందరాబాద్,
బాపట్ల

"యువజనరంగం" యువకులకు ముందు తోవచూపుతున్నది "మంచి చెడ్డలు రెండింటినుంచి"వాసి ఎవరికి వారే ప్రతి విద్యార్థికి, తరుణులకు లోకానుభవం కలిగింపజేస్తున్నారు. వాస్తవికమైన సంఘటనలు వ్రాసి "విశాలాంధ్ర" చదివిన ప్రతివారి మన్ననలు పొందగలుగుతున్నారు.

ముసడి సుబ్బారావు, కరణంపాడు 1

నాటి సనాతన సమైక్యతకు, నేటి ప్రగతి అభివృద్ధికి ఆధారం యువజనులు అటువంటి యువజనులకు ప్రత్యేక శీర్షిక పెట్టి ఉత్సాహం కలిగించడం ముదావహం,

దుర్గ, ఆ [illegible]

నేనిదివరకు "విశాలాంధ్ర" పత్రిక చూడియుండలేదు మిత్రునొకతని స్నేహితునివద్ద తీసుకొని చూడగా నాకు అందులోవున్న అనేక శీర్షికలు ఎంతో సంతృప్తిని కలిగించాయి ప్రత్యేకంగా అందులో "యక్ష ప్రశ్నలు"శీర్షిక నాలో ఎంతో ఆనందం కలిగించింది

జె సూర్యనారాయణ,
భొంతువారి పాలెం

ప్రతి శుక్రవారం 'యువజనరంగం' ప్రచురిస్తున్నందుకు విశాలాంధ్ర యువజనులందరి మీకు కృతజ్ఞులై ఉన్నారు. "క్రీడారంగం" కూడా ప్రచురిస్తున్నందుకు సంతోషం కలంస్నేహం కూడా పెట్టాలని ఈ "యువజనరంగం" యింకా అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నాను

బయ్యా వెంకటేశ్వర్లు, కోదాడు

చిటపటాలు

— మిస్టర్, కే

ఆంధ్ర విశ్వవిద్యాలయం లోని ఆర్థిక శాస్త్ర విద్యార్థులు మొదట విద్యార్థుల్లో ఎంతమంది దినపత్రికలు చదువుతున్నారో తెలుసుకుందామని ఒక పరిశీలనజరిపారు తేలిందేమిటంటే పత్రికా పఠనం చేసే విద్యార్థులు నూటికి ఇరవై వుండికి మించిలేరని

అమెరికా ఎన్ని అణు పరీక్షలు జరిపింది, సోవియట్ యూనియన్ ఎన్ని స్పుత్నిక్కుల నెగరవేసింది, రష్యా మాడల్ల వల్ల భారత దేశంలో ఎందరు మరణించారు అనే ప్రపంచానుభవాన్ని తెచ్చే వార్తలు గాకుండా కేవలం స్పోర్ట్స్ (ఆటలు, క్రీడలు) వార్తలు చదివేవారు దాదాపు సగం మందట. ఇక "వాంటెడ్ కాలమ్స్" (ఉద్యోగాల ప్రకటనలు) మాత్రమే చూసి పత్రికలను పారేసేవారి సంఖ్యకూడా తక్కువేమీ కాదు. అలాగే ఏమీతోచని ప్పుడు ఏదో కాసేపు పొద్దుపుచ్చేదానికై హెడ్డింగులను మాత్రం చూసి "అంతా చదివేశాంలే" అని తృప్తిపడే జీవులు లేకపోలేదు

కాంటున్నది అత్యున్నత విద్యానిలయమైన విశ్వవిద్యాలయంలో చదువుతున్నది ఎం ఏ లు, ఎం. ఎస్ సిలూను అన్ని పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుల వాళ్ళే పెద్ద పెద్ద ఉద్యోగాలకు ఎగబడటంలోనూ పోటీతలంలోనూ వీరి దృష్టి ఇలాగుంటే "మహా కాలాయం సే [illegible] నకళాశాలలకు వాకిట" (పీనగారికి పోగూ ఉంటే దోమల సంగతి వేరే అనగాలా) అన్నట్లు ఇక అబంధ కళాశాలల్లో చదివే పి యు సీ, ప్రాడ్యుయేట్ కోర్సుల విద్యార్థులను గురించి చెప్పేదేముంది!

బి. ఏ లు, ఎం ఏ లు చదివినా మన విద్యార్థుల కెంతమందిలో పరిపత్రికా పరిజ్ఞానం కలిగివుండడంలేదు. ఇంటర్వ్యూలలోనూ, కొన్ని తరహా పరీక్షా పేపర్లకు జవాబులు రాయడంలోనూ తిరిగు బయటపడుతూంటుంది మన అజ్ఞానం మన గ్రుడ్డితనం ఎవరూ అంగీకరించుకోకుండా భిమ సేన్ గార్ అని చెప్పిన ఘటన శ్లేషపోలేదు భారతదేశం ఇకదని నగరమేది? అంటే హైదరాబాద్ భారతదేశం రిపబ్లిక్ అయిందెప్పుడంటే 1947 ఆగస్టు 15వ తేదీ, ఇలాంటి సమాధానాలే ఇచ్చిన సందర్భాలు కోల్లలు జె. వి. స్టాలిన్ అంటే పూర్తిపేరు ఏమిటని అడిగితే కృష్ణ జోస్యులవద్ద వెంకట స్టాలిన్ అని జవాబిచ్చారట.

దగుపుతూన్నంతి కాలమూ పత్రికలను మనకూడద మూడకుండా అసలు ప్రపంచంలో తమకేమీ సంబంధం లేనట్టు ప్రవర్తించడం ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలకెళ్లేటప్పుడు ఒక్కసారిగా ప్రపంచజ్ఞానాన్నంతా తెలుసుకోవాలని హిందూస్తాన్ ఇయర్ పుస్తకాలకు మొకదం, ఇనీఅన్నీ అంతా ఒక్కసారి ముక్కలు చేసి మింగిపోయే సరికి అది మింగుడు పడదు, ఒకవేళ మింగుడుపడ్డా అర్థం చేయకాతపడదు. దాంతో ఇంటర్వ్యూల్లో జవాబు చెప్పబోయే సరికి గందరగోళం ఒకదాని కొకటి చెప్పి శృంగభంగం కావడం అనేకమంది విషయంలో జరుగుతూంటుంది.

"పత్రికలు రోజూ చదువుతూంటూ రాండి"అని ప్రశ్నిస్తే "నా సెలంగ కండి, పత్రికలు చదవటం వృధా కమ నేను మనం రాజకీయ నాయకుణ్ణి కాబోతున్నానా, ఏంటి? రాజకీయాల్లో దిగదలుచుకొన్నవాడు చదువుకొంటాడు, నాకెందుకు" అంటాడు అనేకమంది. ఏమాత్రం సిగ్గు లేకుండానూ, తొమ్మిదిమందిలో కూర్చుంటూనూ మరికొందరున్నారు పాపం, చదవనందుకు బాధపడ్తారు, చదవాలనుకుంటున్నామంటారు, కాని అదిగో బడావాళ్ళ వచ్చేసరికి మళ్ళీ మొండితనం.

పోని విద్యార్థులు విషయంలో విద్యాధికారులు, అధ్యాపకులు తగిన ప్రోత్సాహం కలిగిస్తారా అంటే అది కూడ అంతంతమాత్రమే. అసలుమరో అనుమానం వాళ్ళల్లో చదువుతున్నవాళ్లెంతమంది అని యూర్ధ్వకి దగ్గర చదవేస్తే యిద్దరు యూర్ఖులు తయారౌతారట! దానికీతార్కాణం ఇదే కాబోలు!

లాగింపోతే, ప్రభుత్వ ప్రచురణలు విద్యార్థులు తెలుసుకోపోవడం దేశానికెంత నష్టమో, ప్రజాస్వామికానికి ఎంత

(మిగత 7వ కాలంలో)

కార్యానుభవం:

గ్రామ సేవలో సాగిపోతున్న ఐనవోలు యువజన సంఘం

గుంటూరుజిల్లా మంగళగిరి తాలూకాలో రహదారి సౌకర్యాలుగూడ లేక మారుమూలనపడివున్న గ్రామం ఐనవోలు ఆ గ్రామంలో 1957 లో కొంతమంది యువకులం కలిసి యువజన సంఘాన్ని స్థాపించాం

శ్రీ పి సుబ్బారావు
(యువజనసంఘ కార్యవర్గ సభ్యులు, పంచాయతీ అధ్యక్షులు, ఐనవోలు)

అప్పుడు గ్రామంలో పెత్తందార్లు రెండు ముఠాలుగా చీలిపోయి వున్నారు గ్రామపంచాయితీపై పెత్తనం కోసం పోట్లాడుకొంటున్నారు ప్రారంభంలో మా నాయకత్వం పడితేమూ అయినా రెండు ముఠాలకు చెందిన యువకులు మా సంఘంలో ఉన్నారు

మొట్టమొదట్లో యువజన సంఘానికొక కార్యాలయాన్ని నిర్మించాలను కొన్నాం ప్రజల సహాయ మర్థించాం. తాటాకులు, వెదుళ్లు మాకు గ్రామ ప్రజ లందించారు. మా యీ కృషి కొంతమంది పెత్తందార్లకు కన్నుకుట్టినట్లయింది. యువజన సంఘం బలపడితే తమ పెత్తనం అంతరించి పోతుందన్న తమ స్వార్థానికి అడ్డుకట్టలు పడితాయని చివరకు పోయాము. మ్యాచ్‌లలో నే తుంచివేస్తే తప్ప మా సైతే తమ చేతులు దాటిపోతుందని తలంచి, తప్పుడు గులు వేయడం పోయి నడక బాగా చేర్చుకొన్న నైతికబలంవలన కొల్లదలకు వచ్చిన యువజన సంఘాన్ని అంతం చేయడానికి అనేక కుట్రలూ, కుహకాలు పన్నారు కాని యువకుల అచంచల పట్టుదల ముందు పెత్తందార్ల కుయుక్తులు పటాపంచలైపోయాయి

వారం వారం సంఘ సమావేశాలు జరుపుకొంటుండేవారం గ్రామ వ్యవహారాలు, దేశ పరిస్థితులూ చర్చించుకునేవారం యువజనుల్లో విజ్ఞానం పెంపొందించే తమ కర్తవ్య నిర్వహణను సక్రమంగా చేయజాలరు. అందుకే వార్తా పత్రికలు, పుస్తకాలు తెప్పించి గ్రంథాలయం,

(మిగతా 4వ పేజీలో)

చిటపటాలు

(8వ కాలం తరువాయి)

పాలకులకంత సంబరం ఎందుకంటే విద్యార్థుల్లో ఉండేది ఉడుకు రక్తం స్వార్థం గూడుకట్టుకో దప్పటికి విప్లవ మనస్తత్వం వారికెక్కువ వారు అక్రమపాలనను సహించక ఎదురు తిరుగుతారన్న ఆందోళన పాలకులకు మెండు "విద్యార్థులు రాజకీయాల్లో పాల్గొనరాదు" అని కతినూతాలు వల్లించడం కూడ అందులో ఒక భాగమే ఒకసారి కేంద్ర మంత్రి శ్రీ పాటిల్ కుండబద్దలు కొట్టినట్లు చెప్పనే చెప్పాడు, దేశవ్యవహారాలను గురించి విద్యార్థులు ఆలోచించకుండా వారి మనస్సులను పక్కదోవ లకు మళ్ళించాలని ఇదంతా చూస్తే విద్యార్థులు పత్రికలు చదవక పోవడం ఎంత అవసరమో చూశారా!

రేడియో

శనివారం, జూలై 14
శక 1884, ఆషాఢ 23

విజయవాడ

257 1 మీ (840 కిలోసై)

ఉదయం 6-30 శుభోదయం 6-35 భక్తిరంజని శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం 6-55 ప్రసార తరంగిణి, 7-0 తె వా 7 15 సంగీత శిక్షణ 7 30 రాజమణి 8 0 ఆం వా, 8-15 హిం వా 8 30 సమాప్తి

మధ్యాహ్నం 11 30 లలిత సంగీతం; 11 40 ఉన్నత పాఠశాలలకు (హై బి) 12-10 వయొలిన్ - నిలయ విద్వాంసుడు 12 30 కార్మికుల కార్యక్రమం (హై బి) 1 0 వనితా వాణి: స్త్రీల కార్యక్రమం 1-30 గీత మంజరి 1 50 తె వా 2 0 బొమ్మరిల్లు: పిల్లల కార్యక్రమం, 3 0 ప్రసార సమాప్తి

సాయంత్రం 6 0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాం వా 6 15 గ్రామస్థులకు 7 0 తె వా 7-15 గ్రామస్థులకు 7-30 మన చారిత్రక ప్రదేశాలు: చంద్రగిరి - ప్రసంగం 7-40 ఫిల్మ్ సంగీతం 8-0 రాజమణి, 8 30 రేడియో న్యూస్‌రీల్ (ఢి బి, 8 40 విరామ సంగీతం 8-45 హైదరాబాద్ వలె 9-0 ఆం వా, 9 15 ప్రతిఫలం: నాటిక, 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం 11-0 ప్రసార సమాప్తి

హైద్రాబాద్ - ఎ

403 4 మీ (740 కిలోసై)

ఉదయం 6 30 సుప్రభాత్, 6-35 భక్తిరంజని (వి బి), 6-55 కార్యక్రమ వివరణ, 7-0 తె వా 7-15 సంగీత శిక్షణ (వి. బి) 7 30 విజయవాడ వలె 8-0 ఆం వా, 8-15 హిం వా, 8-30 బృందగానం 8-45 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 మాధ్యమిక పాఠశాలలకు 12-30 కార్మికుల కార్యక్రమం 1-0 వనితావాణి (వి బి), 1-30 లలిత్ సంగీత్, 1-45 విరామ సంగీతం; 1-50 తె వా 2-0 హైద వలె 2-10 ఉ వా 2-30 సమాప్తి

సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాం వా 6-15 ఉర్దూలో కార్యక్రమ 7-0 తె వా, 7-25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7-30 ప్రసంగం (వి బి) 8 0 రూపకము (ఉర్దూ) 8 30 రేడియోన్యూస్ రీల్; 8-45 [illegible] వార్తలు - వార్తా సమీక్ష 9-0 ఆం వా, 9 15 ఉ వా 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం, 11-0 ప్రసార సమాప్తి

హైద్రాబాద్ - బి

60 12 మీ (4990 కిలోసై)

ఉదయం 6 30 సుప్రభాత్, 7-45 ప్రసార సమాప్తి

49 02 మీ (6120 కిలోసై)

8-0 హై ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం 11-40 హై ఎ వలె; 12-10 వీణ, వయొలిన్, వేణువు వి. సరస్వతి, పి సుబ్బస్వామి, ఎన్ ఎస్ శ్రీనివాసన్ 12-30 హై ఎ వలె, 2-0 సంగీతామృతం, 2 30 ప్రసార సమాప్తి

60 12 మీ (4990 కిలోసై)

సాయంత్రం 6-0 హై ఎ వలె 6-15 గ్రామసులకు, 7-0 తె వా, 7-15 గ్రామసులకు, 7-30 హై ఎ వలె, 8-0 గానసుధ, 8-15 హై ఎ వలె 9-15 నాటిక (వి బి) 9-30 హై ఎ వలె, 11-0 ప్రసారసమాప్తి

మద్రాస్ - బి

211 8 మీ (1420 కిలోసై)
60 98 మీ (4220 కిలోసై)

ఉదయం: 6-45 మంగళగానం, 7-0 తె వా, 7-15 సుప్రభాతం సంస్కృత కార్యక్రమం 7-30 లాల్‌గుడి జయరామన్, 7-45 మ ఎ వలె 8-0 ఆం వా 8-15 ప్రసారసమాప్తి

211 8 మీ (1420 కిలోసై)
49 30 మీ (6085 కిలోసై)

మధ్యాహ్నం: 1 0 [illegible] 1 30 ఆం వా 1-40 గీతమంజరి, 1-50 తె వా 2-0 మధుర గీతం 2-10 ముత్తుకువియల్: పిల్లల కార్యక్రమం (తమిళం) 3-30 ప్రసార సమాప్తి

211 2 మీ (1420 కిలోసై)
60 98 మీ (4920 కిలోసై)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం, 5-50 స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లం), 6-0 ఆం వా, 6-5 మ ఎ వలె 6-15 కార్యక్రమ వివరణ (తమిళం) 6 20 టి. ఆర్ గోపాలకృష్ణన్ వేణువు 7-0 తె వా, 7 15 సంగీతమాల, 7-30 [illegible] నాటిక (తమిళం) 8-0 ఆర్ పద్మావరదన్ వీణ 8-30 మధుర టి. వెంకటేశన్ 9-0 ఆం వా, 9-25 వాద్య సంగీతం 9-30 పాశ్చాత్య సంగీతం, 11 0 ప్రసార సమాప్తి

శిస్తు హెచ్చింపుపట్ల కాంగ్రెసు పార్లమెంటు సభ్యుని ఆవేదన

అనకాపల్లి సభలో శ్రీ మిస్సుల సూర్యనారాయణమూర్తి ప్రసంగం

ఆందోళన ద్వారా ప్రజలు ఇటువంటి చర్యలను మళ్లించవచ్చునని వివరణ

(విశాలాంధ్ర విలేకరి)

అనకాపల్లి, జూలై 12

ఒకవైపు రైతుగా సాధకబాధకాల్ని ఎదుర్కొంటూ వ్యవసాయం గిటుబాటుకాని పరిస్థితుల్లోవున్న నేను అదనపు భూమి శిస్తు బిల్లును హృదయపూర్వకంగా బలపరచటం సాధ్యం కావడంలేదు మరొకవైపు పార్టీ క్రమశిక్షణ అనే సమస్య వుండటంవల్ల మనస్సులో ఉన్నదంతా స్పష్టంగా చెప్పలేని స్థితిలో వున్నాను" అని కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుడు శ్రీ మిస్సుల సూర్యనారాయణమూర్తి అనకాపల్లిలో ఈ నెల 8 న జరిగిన బహిరంగసభలో అన్నారు

అనకాపల్లి శాసనసభ్యుడు శ్రీ కె గోవిందరావు, పార్లమెంటు సభ్యుడు శ్రీ మిస్సుల సూర్యనారాయణమూర్తి గార్లను సన్మానిస్తూ యీ నెల 8 న అనకాపల్లిలో చిల్లరవర్తక సంఘం కొలగార్ల సంఘం వర్తక గుమాస్తాల సంఘాల సంయుక్త ఆధ్వర్యాన సభ జరిగింది సభకు శ్రీ ఉప్పల సత్యానిశెట్టి గారధ్యక్షత వహించారు. మూడు సంఘాలూ విడివిడిగా సన్మాన పత్రాలు సమర్పించాయి చిల్లరవర్తక సంఘంవారి పత్రంలో ఆహార కల్తీ నిరోధక చట్టం అమలుజరిగే తీరును విమర్శించారు. వర్తక గుమాస్తాల సంఘంవారి పత్రంలో వర్తక గుమాస్తాల జీవిత పరిస్థితుల్ని మెరుగుపర్చాలనీ, చట్టాన్ని మార్చాలనీ కోరారు

నాయకులు తమ ప్రసంగాల్లో యీ కోర్కెలకు ఉచితరీతిని సమాధానమిస్తూ, తమకు జరిపిన సన్మానానికి కృతజ్ఞత వెల్లడించారు.

కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు శ్రీ మిస్సుల సూర్యనారాయణ మూర్తి గారు తమ ప్రసంగంలో ప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన భూమి శిస్తు పెంపుదల బిల్లును గూర్చి ప్రస్తావించి ఇంకా యిలా అన్నారు

"నా అనుభవంలో డెల్టాప్రాంతాల గురించి, వారి ఆర్థిక స్థితిని గూర్చి నేనెక్కువ చెప్పలేను కాని విశాఖ జిల్లాకు సంబంధించినంతవరకు మాత్రం ఆర్థికంగా యెంతో వెనకబడి, నీటి వసతి లేకుండా ప్రజలు కటకటలాడుతున్నపుడు యిట్టి పన్నులు వేయడం యేమాత్రం సమర్థనీయం గాదని అనిపిస్తోంది అందుకని కనీసం జమీందారీ, యీనాందారీ ప్రాంతాలతో నిండివున్న విశాఖ జిల్లాను బిల్లునుండి మినహాయించడం న్యాయం

"అయితే యీ సందర్భంలో ప్రజలు నిర్లిప్తంగా వుంటేమాత్రం మన ప్రజాస్వామికం స్థిరంగా నిలబడడం గాని, ప్రజల కవసరమైన పద్ధతుల్లో చట్టాలను రూపొందించుకోవడంగాని సాధ్యంగాదు అందుచే చైతన్యవంతమైన ఆందోళన జరిగినపుడే యిటువంటి చర్యల్ని జరగకుండా ఆపడం సాధ్యం" (వి వి)

కేరళ మిశ్రమ మంత్రి వర్గం మనుగడ

కేంద్ర హోం మంత్రి శ్రీ శాస్త్రి అభిప్రాయం

న్యూఢిల్లీ, జూలై 10

కేరళలో మిశ్రమ మంత్రివర్గం మరి కొంతకాలంపాటు కొనసాగుతుందని తాను నమ్ముతున్నట్లుగా, కేంద్ర హోమ్ మంత్రి శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రి ఈ సాయంత్రం యిక్కడ పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

శ్రీ శాస్త్రి ఎర్నాకుళం నుంచి హైద్రాబాద్ మీదుగా ఇక్కడకు చేరుకొన్నమీదట యీ విషయం చెప్పారు.

కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టం థాను పిళ్ళై మిశ్రమ మంత్రివర్గం కొనసాగింపుకై వారు చేసిన అనేక సూచనలను అంగీకరించారన్నారు శ్రీ పట్టం థానుపిళ్ళై తన సూచనలను గనక అమలు జరిపినట్లయితే అక్కడి రాజకీయ ప్రతిష్టంభన తొలగిపోయి, పరిపాలన కొనసాగటానికి పరిస్థితులు అనుకూలిస్తాయని కూడా శ్రీ శాస్త్రి అన్నారు

శ్రీ శాస్త్రి పట్టంథానుపిళ్ళైకు చేసిన ప్రత్యేక సూచనల్లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విషయంకూడా ఒకటి అయితే ఆ విషయాన్ని గురించి వివరించవలసిందని పత్రికా విలేకరులు కోరగా, అవి రహస్య విషయాలన్న మీదట వివరించ నిరాకరించారు

అయితే అవి పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్, రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్ సెక్రటరీ పదవులకు రాష్ట్రేతరుల నియామకానికి సంబంధించినవై ఉంటాయని తెలుస్తోంది.

బర్మాలో విశ్వవిద్యాలయాల మూసివేత

రంగూన్, జూలై 10

రంగూన్, మండలాయ్ విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ కళాశాలలు, మెడికల్ కళాశాలలలో నిరవధికంగా మూసివేయబడ్డాయని గతరాత్రి ఇక్కడ అధికారప్రకటన వెలువడింది

గత శనివారం విద్యార్థి ప్రదర్శకుల పైన పోలీసులు కాల్పులు జరపడం, ఫలితంగా 15 మంది విద్యార్థులు మరణించడం పాఠకులకు తెలిసిందే

వారిలో ఎనిమిదిమంది శవాలకు అంత్యక్రియలు చేశారు.

స్కూలుఫైనల్ పరీక్షకు దరఖాస్తుఫారాలు

వాల్తేరు, జూలై 10

ఎస్ ఎస్ ఎల్ సి పబ్లిక్ పరీక్షల దరఖాస్తు పత్రాలకొరకు ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు కార్యాలయానికి అభ్యర్థులు రాయడం సరికాదని తెలుపుతూ విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు దిగువ ప్రకటనచేస్తున్నారు

"ఎస్ ఎస్ ఎల్ సి దరఖాస్తు పత్రాలు మా కార్యాలయంలో దొరకవు ఎస్ ఎస్ ఎల్ సి పరీక్షలను ఎస్ ఎస్. ఎల్ సి బోర్డు నిర్వహిస్తున్నది. అందువల్ల దరఖాస్తు పత్రాలకై జాయింట్ సెక్రటరీ, సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు అడ్రసుకు రాసి తెప్పించుకోవాలి అలాగే దరఖాస్తు పత్రాలను కూడా పై అడ్రసుకే పంపించాలి. ఆంధ్రవిశ్వవిద్యాలయ రిజిస్ట్రారు కార్యాలయంలో వాటికి ఎలాంటి నిమిత్తం లేదు"

మాతృభాషలో విద్యాబోధనకు రాజాజీ అయిష్టత

పొరుగు రాష్ట్రాల్లో ఉద్యోగాలు దొరకవని బెదిరింపు

మద్రాసు, జూలై 10

యావద్భారతంలోను విశ్వవిద్యాలయాలలో బోధనా భాషగా ఉంటున్న ఇంగ్లీషును విసర్జించి దాని స్థానంలో ప్రాంతీయ భాషలను ప్రతిష్ఠిస్తే యువతీ యువకుల మధ్య అగాధ మేర్పడి 15 [illegible] చీలిపోతారని అఖిల భారత పౌరులు కాలేరని శ్రీ చక్రవర్తుల రాజగోపాలాచారి "స్వరాజ్య" పత్రికలో తమ అభిప్రాయాన్ని ప్రకటించారు

దేశసేవకు ఉద్యోగాలు చేయడమే ఏకైక మార్గమని మాతృభాషలో వారు ప్రసంగిస్తే పొరుగురాష్ట్రాలలో ఉద్యోగాలు లభించవని, స్వరాష్ట్రంలో కొన్ని కులాలకు, వర్గాలకు ప్రత్యేకమైన సదుపాయాలు ఉంటున్నందున ఉద్యోగావకాశాలు పరిమితమై పోతాయని ఆయన వాదిస్తూ మాతృభాష "వల"లో పడవద్దని ఆయన యువతీ యువకులకు హెచ్చరించారు

విశ్వవిద్యాలయ స్థాయిలో మాతృభాషలో విద్యాబోధనవలన కలిగే "ప్రమాదాల"ను గూర్చి ఆయనిలా అన్నారు. "ఉద్యోగాలు తేలికగా దొరికే అవకాశం ఇకముందు ఉండదు ఉద్యోగం చేయడం ద్వారా మాత్రమే యువతీ, యువకులు దేశానికి సేవ చేయగలుగుతారు. రాష్ట్రేతర ప్రాంతాలలో ఉద్యోగావకాశాలు అంతరించిపోతాయి స్వేచ్ఛావర్తనం మృగ్యమైపోతుంది సంకుచిత సరిహద్దులలో కులవర్గాల ప్రాధాన్యత దుష్ఫలితాలను మీరు అనుభవించ వలసి ఉంటుంది

ప్రాంతీయభాషలో పరీక్షలను నిర్వహిస్తే తేలికగా కృతార్థులవ్వగలమని మీకు తోచవచ్చు కాని చౌకరకాల పట్టాలు వలన కలిగే లాభం ఏమిటి? నూతన వేలలో డబ్బును సంపాదించి నట్లే ఉంటుంది

అఖిల భారత బోధనాభాషగా ఇంగ్లీషు స్థానాన్ని హిందీ పొందజాలదు ఆ విధంగా జరిగితే హిందీ మాతృభాషగా కలిగినవారికి అన్ని సౌకర్యాలను మనం అప్పగించి పెట్టినట్లే అవుతుంది.

ఇంగ్లీషును ప్రత్యేక విషయంగా అభ్యసించవచ్చునని భావం విద్యా విషయికంగా సత్యమైనదికాదు ప్రత్యేకంగా సంస్కృతాన్నో, గ్రీకునో చదువుకొంటే కలిగే పరిజ్ఞానం ఏ మోతాదులో ఉంటుందో ఇంగ్లీషును ప్రత్యేకంగా నేర్చుకొంటే కలిగే పరిజ్ఞానం కూడా అదే మోతాదులో ఉంటుంది" అని శ్రీ రాజగోపాలాచారి వ్రాశారు

బొంబాయి ఓడరేవు అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు సంస్థచే రూ. 8.57 కోట్ల అప్పు

న్యూఢిల్లీ, జూలై 10

ప్రపంచ బ్యాంకుకు అనుబంధ సంస్థయైన అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ వారు బొంబాయి ఓడరేవు అభివృద్ధికై మూడో పంచవర్ష ప్రణాళికలో సూచించబడిన స్కీముల నిర్వహణకుగాను రూ 8 57 కోట్లు అప్పుగా యివ్వడానికి అంగీకరించినట్లుగా తెలుస్తోంది.

బొంబాయి పోర్టు ట్రస్ట్ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థతో ఒప్పందం కుదుర్చుకొంటుంది. ఆ సంస్థ అప్పును భారత ప్రభుత్వానికే నేరుగా ఇస్తారు.

కేంద్రప్రభుత్వ రవాణాశాఖ కార్యదర్శి శ్రీ జి వెంకటేశ్వర అయ్యర్ ఈ అప్పు విషయమై సంప్రతింపులకుగాను వాషింగ్టనుకు వెళ్ళి నేడే ఇక్కడికి తిరిగి వచ్చారు.

మూడో ప్రణాళికా కాలంలో దేశంలోగల ప్రధాన ఓడరేవుల అభివృద్ధికిగాను రూ 96/- కోట్లు ఖర్చుపెట్టడానికి ప్లానింగ్ కమిషన్ సమ్మతించింది.

హైద్రాబాద్ పాలిటెక్నిక్

హైద్రాబాద్, జూలై 10

హైదరాబాద్ నగరంలోని రామంతపురంలోవున్న పాలిటెక్నిక్‌కు 172 కె డబ్ల్యు విద్యుచ్ఛక్తిని సప్లయి చేయాలని ఎలెక్ట్రిసిటీ పథకాల ఛీఫ్ ఇంజనీరు అనుమతించారు.

అంచనాల సలహా సంఘ నిర్మాణం

న్యూఢిల్లీ, జూలై 10

దేశం ప్రణాళికా బద్ధంగా పురోగమిస్తున్నపుడు, స్కీములు ఎంతవరకు జయప్రదమయ్యాయో, వేసుకొన్న అంచనాలు ఎంతవరకు సాధించబడ్డాయో మొదలైన విషయాలు ఎప్పటికప్పుడు తెలుసుకోవాల్సిన అవసరం ఉందనీ, అందునిమిత్తమై అంచనాలసంఘాన్ని స్థాపించటం జరిగిందనీ ఈసంఘం కార్యకలాపాలు సంతృప్తికరంగా వున్నాయనీ, అందుచేత ఈ సంఘ కార్యకలాపాలు విస్తృతం చేయబడతాయని కేంద్ర ఆర్థిక శాఖామంత్రి, ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడూ అయిన శ్రీ గుల్జారీలాల్ నందా ఈరోజిక్కడ చెప్పారు

అంచనాల సలహాసంఘం సమావేశానికి ప్రారంభోత్సవ సమయంలో శ్రీ నందా పై విషయాలు తెలియజేశారు. ఈ సలహా సంఘానికి డాక్టర్ వి కె ఆర్ వి. రావు అధ్యక్షుడు

సలహా సంఘం అంచనాల సంఘానికి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకూ, ప్లానింగ్ కమిషన్‌కూ ప్రణాళికా కార్యక్రమాల విషయాలపై సలహా లిస్తుంది.

జులై 24 ఉద్యమం: చేరమని గీత పని వారికి పిలుపు

హైద్రాబాద్, జూలై 12

పన్నుల హెచ్చింపుకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో లక్షలాది గీత కార్మికులు పాలొనాలని తెలంగాణాకు కూడా మద్యనిషేధ చట్టాన్ని విస్తరింపజేయ నడుంకట్టిన ప్రభుత్వచర్యకు నిరసనగా ఐక్య ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలని విజ్ఞప్తిచేస్తూ ఆంధ్ర ప్రదేశ్ గీత కార్మిక సంఘ అధ్యక్షుడు శ్రీ బి ధర్మభిక్షం గారొక ప్రకటన చేశారు

ఆప్రకటనలో ఇలా తెలియచేశారు "ఆంధ్ర జిల్లాలలో 1946 నుండి త్రాగుడు మాన్పించడానికని చెప్పి మద్యనిషేధ చట్టాన్ని అమలు జరుపుతున్న మన ప్రభుత్వం తన కృషిలో విఫలమైంది ఆంధ్రలో నిరుద్యోగులైన సుమారు 35 లక్షల గీతకార్మికులకు మరో వృత్తి కల్పించలేక పోయారు ఎక్సైజుద్వారా రావలసిన ఆదాయం మద్యనిషేధంవల్ల ఆగిపోయింది పైగా ఇప్పుడు ఆదాయం పెంచుకోడానికే నంటూ అదనపు పన్నులువేసి ప్రజలను ప్రభుత్వం క్రుంగదీస్తోంది రైతాంగంపై పన్నులను నూటికి నూరుపాళ్ళు పెంచుతూ ఒక బిల్లు తెస్తారు ఇదే కొనసాగితే పేదరైతులు శిస్తులు చెల్లించలేక అప్పులపాలై భూములను అమ్మివేసి వలసలు పోవలసిన గతి పడుతుంది

"ఇలాంటి స్థితిలోకూడా ఆంధ్రలో ఈ మద్యనిషేధ చట్టాన్ని ఎత్తివేయుటకు ప్రభుత్వంసిద్ధపడడం లేదు పైగా తెలంగాణాలో అన్ని జిల్లాలకు కాకపోయినా కొన్ని జిల్లాలకైనా విస్తరింపజేయాలని ప్రభుత్వ వర్గాలవారు ప్రచారం చేస్తున్నారు

"అదనపు పన్నులభారాన్ని మోపుతున్న ప్రభుత్వ చర్యలు ఖండించుటకు రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం ఆందోళన చేస్తున్నది. అవసరమైతే సత్యాగ్రహానికైనా సిద్ధపడవచ్చు

"ప్రధాన ప్రతిపక్షమైన కమ్యూనిస్టు పార్టీయే గాక ఇతర రాజకీయ పార్టీలుకూడ యీ పెంచిన పన్నులను తొలగించాలని, ఆంధ్రలో మద్యనిషేధ చట్టాన్ని ఎత్తివేసి, తద్వారా వచ్చే రు. 15 కోట్ల ఆదాయాన్ని సంపాదించాలని డిమాండు చేస్తున్నాయి ఈ సూచనలు అంగీకరించకపోతే పోరాడియైనా సాధించగలమని హెచ్చరించాయి

"ప్రభుత్వ మద్యనిషేధ విధానం విఫలమైంది 1954 లో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ గీతపనివారల మహాసభలో కూడా దీనిని ఎత్తివేయాలని కోరాము ఈ కోర్కెను ప్రభుత్వం మన్నించకపోగా పైగా తెలంగాణాకు కూడ ఆచట్టాన్ని విస్తరింపజేయాలనుకుంటున్నారు పేదవాడి పెళ్ళాం ఊరందరి వదిన అన్నట్లు యీ నిర్భాగ్య గీతకార్మికులకే తెలిసినా అణగద్రొక్కబడటానికి చులకనగా దొరికినట్లుంది ఆంధ్రలోని 35 లక్షల గీత కార్మికుల దుస్థితికి తోడుగా తెలంగాణాలో మరో 25 లక్షలమందిని ఆకలితో అలమటింప జేయజూస్తున్నారు

"కాబట్టి రాష్ట్రంలోని గీత కార్మికులంతా పన్నుల వ్యతిరేక పోరాటంలో పాల్గొనాలని, ఆంధ్రలో మద్యనిషేధ చట్టాన్ని ఎత్తివేయాలని, తెలంగాణాకు కూడా విస్తరింపకుండా నిరోధించడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను కమ్యూనిస్టుపార్టీ, రైతు సంఘం, తదితర రాజకీయ ప్రజా సంఘాలు ఆరంభించిన ఉద్యమంలో చేరి ఐక్య ప్రజా పోరాటానికి పూనుకోవాలని కోరుతున్నాను ఇందుకుగాను యీ నెల 24 వ తేదీన జరగబోయే అధిక పన్నుల నిరసన ప్రదర్శనల్లో వేలాది గీత కార్మికులు పాల్గొనాలని కోరుతున్నాను" (వి వి)

50 వేల సిమెంటు బస్తాలు వరదపాలు

ముజఫర్ పూర్, జూలై 9

గత వారం ముజఫర్‌పూర్ జిల్లాలో బిక్ హారన్ నది వరదల ఫలితంగా 50 వేలకు పైగా సిమెంటు బస్తాలు పూర్తిగా పాడైనట్లు తెలుస్తున్నది. వీటి ఖరీదు సుమారు రు 4 లక్షలు ఉంటుంది కోసి ప్రాజెక్టు కోసం పి డబ్ల్యు డి. గోడౌన్లలో ఓటిని [illegible] వరదలు వచ్చాయి

భోపాల్, జూలై 10

హిందూస్థాన్ ఉక్కు లిమిటెడ్ కంపెనీలో పనిచేస్తూ నెలకు రు 1000లు అంతకు లోపు జీతాలు పొందే ఉద్యోగులు పెరిగిన కరువు భత్యాన్ని, పెంచిన [illegible] కొత్త స్కేళ్ళను పొందనున్నారు కంపెనీ డైరెక్టర్లబోర్డు ఈ నిర్ణయం తీసుకొన్నది దీనిని నేడు పత్రికలకు విడుదల చేశారు ఈ నూతన వేతన స్కేళ్ళు జూలై 1 నుండి అమలులోకి వచ్చినట్లు పరిగణిస్తారు అదనంగా ప్రతి ఉద్యోగికి జీతాన్ని ఒక్కసారిగా మొత్తంగా చెల్లించాలని కూడా డైరెక్టర్ల బోర్డు నిర్ణయించింది.

యక్ష ప్రశ్నలు

(3 వ పేజీ తరువాయి)

లేకపోగా అనేక అనర్థాలు కలుగుతాయి చదువు కూడా చెడుతుంది

బొమ్మర్లమీరవెంకట సూర్యసుబ్బారావు, నరసాపురం

ఈ కాలంలో చాలమంది స్త్రీలు ఇతర మగవారితో మాట్లాడాలంటేనే చాలా భయ పడుతున్నారు సహవిద్య ప్రవేశపెడితే స్త్రీలు భయంవీడి ముందుకొస్తారు

పి భగత్ సింగ్, గుంటూరు

సహవిద్య వుంటే స్త్రీ పురుష భేదం వుండదు యం బి బి యస్ చదివిన యువతిని బి యే ఫెయిలైన యువకుడు పెళ్ళిచేసికున్నా [illegible] జరుగవు

రామవరపు జగన్మోహనరావు, ఓ యు సి, వైజాగ్

"అందరమూ ఒకటే, మనమందరమూ ఒకటే" అని స్త్రీ పురుషులు కలసి చదవడం ఎంతో లాభదాయకం కాని, పురుషులు స్త్రీలకు తగుగౌరవాన్నిచ్చినప్పుడే సహవిద్య శ్రేయస్కరం

ఇ వి ఎ జ్యోతి, రామచంద్రపురం

విద్యార్థులలో నైతికస్థాయి పడిపోవడానికి ముఖ్య కారణం సహవిద్యయే బుద్ధిమంతులనిపించుకున్న విద్యార్థులక్కూడ క్లాసులలో అమ్మాయిల్ని చూసి "[illegible]" పుడుతోంది

ఒక విద్యార్థి విశాఖపట్నం

సహవిద్యవల్ల భవిష్యత్ జీవితంలో సంఘమందు స్త్రీ పురుషులు పరస్పరం ఎలా మెలగాలో అలవడుతుంది

టి జగదీశ్వర్, విజయపురి

యౌవనంలో యుక్తాయుక్త పరిజ్ఞానముండదు బాలబాలికలు ఒకరి నొకరు చూసుకొని కామ వికారాలకు లోనౌతారు. అందువల్ల భారతీయ సాంప్రదాయానికి సహవిద్య విరుద్ధం

పి సూర్యమోహనరావు బి ఎ విద్యార్థి, విజయవాడ

సహవిద్య మంచిదే అయినా విద్యార్థినీ విద్యార్థుల మధ్య స్త్రీ పురుష సంబంధాలు పెరుగుతాయి వాటిని అరికట్టే శక్తి ప్రస్తుతం లేదేమో

చిమట గణపతిరావు, కాయిపేట

సహవిద్యవల్ల [illegible] విద్యార్థులు లోనవుతున్నారు. అందువల్ల స్త్రీలకు ప్రత్యేక విద్యాలయాలవసరం

వి యస్ యస్ రామన్, విజయవాడ

ఐదవఫారంనుండి పి యు సి వరకు సహవిద్య వుండకూడదు ఆ వయసులో విద్యార్థినీ విద్యార్థులకు యుక్తాయుక్తవివక్షతాజ్ఞానం వుండదు బి ఏ, ఎం ఏ చదివేవారికి కో-ఎడ్యుకేషన్ వలన నష్టమేమీ వుండదు ప్రపంచజ్ఞానం, విశాల దృక్పథం కలిగే అవకాశం లభిస్తుంది

నిర్మల, విజయవాడ

సహవిద్యవల్ల అవినీతి పెరుగుతుందనడం అతిశయోక్తిమాత్రమే అవినీతికి నిజమైనకారణాలు సహవిద్యలో లేవు సమాజంలోనే వున్నాయి విడాకుల హక్కు నిచ్చినంతమాత్రాన అందరూ విడాకులకు సిద్ధపడనట్లే సహవిద్య కారణంగా అందరూ అవినీతికి పాల్పడరు ఒకవేళ చెడుమార్గం పొరపాట్లు జరిగినా అనుభవాలు పొరపాట్లను నిరోధించగలవు అనునిత్యం కలిసిమెలిసి వుండటంవల్ల స్త్రీ పురుషులమధ్య అనవసర ఆకర్షణ చాలా భాగం క్షీణించగలదు ఈవిషయంలో యూనిఫారం దుస్తులుకూడా కొంతవరకు తోడ్పడగలవు నిజమైన ప్రేమ వివాహాలు రూపొందడానికి కూడా సహవిద్య కొంతవరకు తోడ్పడగలదు

"ఆటం", పెకాకిట్లు, పొడిలికాలూ కా

స్త్రీ, పురుషులు సమానంగా సమాజ కల్యాణంలో పాలు పంచుకోవాలంటే సహవిద్య అవసరమని దిగువ వారు కూడ తమ అభిప్రాయాలను పంపారు

హ. ఆదినారాయణ ప్రసాద్, 4వ ఫారం - కనగాల, వత్సవాయి జడ్ పి హైస్కూలుకు చెందిన బి అప్పారావు, యస్ లీల, జి యల్ యస్ రావ్, యస్ ఆర్ రావ్, డి కుమారి, యల్ పద్మ; బి జి పాల్ పెనుగంచిప్రోలు, ఆర్ రమేష్ విజయవాడ యు బాపిరాజు ఏలూరు, ఎస్ కె ప్రసాద్, హైదరాబాద్, 20, పి లక్ష్మారెడ్డి, ఒంగోలు, కె టి. నాద్, అనకాపల్లి, దత్త [illegible], నాతర్ సెంటర్ ఎ సుబ్బారావు, ఏలూరు, దుర్గ అనసరి, సి హెచ్ వి వి యస్ యస్, అనకాపల్లి, మగడ సుబ్బారావు, విజయవాడ వల్లాల రామలింగము, పి యు సి విద్యార్థి, తెనాలి బి యం ప్రసాద్, ఏలూరు జె సూర్యనారాయణ, బొంతువారి పాలెం బయ్యా వెంకటేశ్వర్లు, కోదాడు, టి లక్ష్మణరావు, బి ఎస్ సి, ఒంగోలు.

వింబుల్డన్ ముగింపు

(8 వ పేజీ తరువాయి)

16 మందిలోను 8 మంది, క్వార్టరు ఫైనల్సులో 5మంది, సెమీఫైనల్సుకు వచ్చేటప్పటికి అందరూ ఆస్ట్రేలియనులే ఉన్నారంటే ఈఆటపై వారి ప్రాబల్యం ఎంతగా ఉందో తెలుసుకోవచ్చు

ఈసారి వింబుల్డన్ పోటీలో పురుషుల, స్త్రీల ఫైనల్సు రెండింటికీ సీడింగ్సులో స్థానంలేని ఆటగాళ్లు రావడం విశేషం తన భాగంలోవున్న ఎమర్సన్, హెవిట్, ఫ్రేజర్ వంటి ఉద్దండులు ఆటలో గాయపడి "విరమించడం" వల్ల ముల్లిగన్ పురుషుల ఫైనల్సుకు చేరుకోగలిగాడు. మార్కిసల్, డార్లీన్ హార్డ్, మరియా బ్యూనో వంటి అగ్రశ్రేణి ఆటగత్తెలను ఓడించిన జెకోస్లోవేకియా గృహిణి వేరా సుకోవా స్త్రీల ఫైనల్సుకు చేరుకోగా సుకోవా ఫైనల్సులో గెలిచివుంటే వింబుల్డన్ చరిత్రను సృష్టించి వుండేది ఎందుకంటే సీడింగ్ స్థానంలోని వారెవ్వరూ ఇంతవరకు వింబుల్డన్‌లో ఏ సింగిల్సు ఛాంపియన్‌షిప్పును సంపాదించలేదు అంతకు ముందు రోజున కోర్టులో మెట్లు దిగుతూ జారిపడిన సుకోవా ఫైనల్సులో పూర్తి సామర్థ్యంతో ఆడలేకపోయింది సీడింగ్స్‌లో 8వ స్థానంలోవున్న అమెరికా ఆటగత్తె కరెన్ హాంట్జ్ సుస్మాన్ సుకోవాను 6 - 4, 6 - 4 స్కోర్లతో ఓడించి స్త్రీల ఛాంపియన్‌షిప్పును సంపాదించింది.

— టి హెచ్

కార్యానుభవం

(8 వ పేజీ తరువాయి)

పఠన మందిరం ఏర్పాటు చేయాలని తలంచాం మరిదీనికి డబ్బో! ప్రజలకే మళ్ళీ విన్నవించాం చందాల రూపంలో డబ్బు సేకరించాం గ్రంథాలయాన్ని యువజన సంఘం ఏర్పాటు చేసింది.

యువకుల్లో నిద్రాణమై ఉన్న కళాకౌశలాన్ని పోషించడం మంచిదనుకొన్నాం ఉత్సాహవంతులతో 'యువజననాట్యమండలి'ని స్థాపించాం అంటరానితనం, కులతత్వం మొదలైన సాంఘిక దురాచారాలను నిరసించే నాటికా, నాటకాలను పెక్కింటిని "యువజన నాట్యమండలి" ప్రదర్శించింది నాట్యమండలి మీద గ్రామ ప్రజలు విశేష ఆదరాభిమానాలు కనపరచి ప్రోత్సహించారు.

అవిద్యపై యుద్ధం

గ్రామంలో అనేకమంది యువకులు నిరక్షరాస్యులు. ఈ అవిద్యను రూపుమాపేందుకు రాత్రిపూటల్లో వయోజన పాఠశాలలు సంఘం నిర్వహించి అందులో గణనీయమైన విజయాలు సాధించింది

గ్రామంలోఒకరిలోఒకరు పోట్లాడుకొని కోర్టులకెక్కి కొల్లబోవడం పరిపాటి తగాదాలను రావణకాష్టంలాగా ఆర్పకుండా ఆజ్యం పోస్తూ ఉండే స్వార్థపరులుకూడా గ్రామాల్లో ఉంటారు. అందుకేమాగ్రామంలోని ప్రజల మధ్య వచ్చిన తగాదాలను యువజన సంఘమే తీర్చి కోర్టులకెక్కకుండా చూసింది గ్రామంలోని అనేక సమస్యల పరిష్కారానికి ప్రజలు వారి చేయూత, అండదండలు బాగా అందించారు.

కార్యకలాపాలకు సంఘానికి డబ్బు అవసరం గదా! చెరువు చేపలు వేలం వేసే సందర్భంలో యువజనసంఘమే ముందుకువచ్చి పాడింది. దానివల్లకొంత ఆర్థికపుష్టి చేకూరింది ఈ చర్యను గ్రామ ప్రజలు హర్షించారు

అనేక కార్యకలాపాల ద్వారా కృషి చేపడంతో గ్రామ ప్రజలతో యువజనసంఘం అవినాభావ సంబంధం ఏర్పరచుకొన్నది. పంచాయతీ పాలన ఆదర్శవంతంగా నడవాలంటే ఆ బాధ్యతకూడా తీసుకోవాలని నిర్ణయించింది ఈ నిర్ణయాన్ని ప్రజాభిప్రాయానికి పెట్టాము [illegible] లేకుండా అంతా తమ హర్షామోదాలు తెలిపారు.

యువజనసంఘం ఇంత అభివృద్ధికి వచ్చేసరికి కొంతమంది పెత్తందార్లకు ఒళ్లు కంపరమెత్తింది అధికారం తమ గుప్పెట్లోనుండి శాశ్వతంగా పోతున్నదని గుంజుకొన్నారు మరికొందరు స్వార్థపరులు కూడదీసి తాము డబ్బు సహాయం చేస్తామని, ఓట్లు వేయిస్తామని చెప్పి పోటీచేయాలని ఎగదోశారు, కాని, గ్రామ ప్రజల ఐక్య నిర్ణయం ధాటికి ఈ కిరాయి మూక నిలబడలేకపోయింది. పంచాయతీకి యువజన సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పంచాయితీని చేబట్టిన తర్వాత ప్రజల కత్యవసరమైన రహదార్ల నిర్మాణం, మంచినీటి సౌకర్యం మొదలైనవి యువజనసంఘం పూర్తి చేసింది గ్రంథాలయానికి భవనాన్ని కూడ నిర్మించుకొన్నాము రెండు ముఠాలుగా చీలిపోయి ఉన్న గ్రామ ప్రజల్ని కలిపించి ప్రాథమిక పాఠశాల స్థాపనలో సంఘం కృషి చేసింది. ప్రజల కార్యకలాపాలు తీసుకొని పని చేయడంద్వారా యువజన సంఘం ప్రజలలో తనకొక స్థానాన్ని రూపొందించింది.

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, జూలై 12

విజయవాడ వ్యవసాయ మార్కెటింగ్ ఆఫీసరు నేడు అందజేసిన (ఉత్పత్తిదారులనుండి కొనుగోలు చేయు టోకుధరలు) (ఒక క్వింటాల్ 100 కిలో గ్రాములు, లేక 220½ పౌనులు)

ధాన్యం

సంబర్లు:	విజయవాడ	44-69
,,	కాకినాడ	43-09
అక్కుళ్ళు	విజయవాడ	37-50
,,	తాడేపల్లిగూడెం	36 84
,,	కాకినాడ	38 15
,,	ఆముదాలవలస	36 68
సన్నకృష్ణకాటుకలు		
	తాడేపల్లిగూడెం	38-16
సన్నాలు:	ఆముదాలవలస	37-68
మొలగొలుకులు:	నెల్లూరు	40-00

మిల్లు బియ్యం

సన్నాలు	విజయవాడ	63 00
,,	ఆముదాలవలస	61 93
అక్కుళ్ళు	విజయవాడ	58-00
	తాడేపల్లిగూడెం	56 76
,,	కాకినాడ	58 27
,,	ఆముదాలవలస	59-65
సన్నకృష్ణ కాటుకలు		
,,	తాడేపల్లిగూడెం	68-51
సంబర్లు	కాకినాడ	69 66
,,	చిత్తూరు	72-29
మొలగొలుకులు	నెల్లూరు	64 00

వేరుశనగ

కాయలు	విజయవాడ	59-50
,,	నంద్యాల	65-00
,,	ఆదోని	66 25
,,	విజయనగరం	18-43
పప్పు	విజయవాడ	86-25
,,	నంద్యాల	88-75
,,	ఆదోని	89-50
,,	విజయనగరం	81-63
నూనె	విజయవాడ	172 50
,,	నంద్యాల	184-00
,,	ఆదోని	177-80
,,	విజయనగరం	177-78

అపరాలు

కందులు:	విజయవాడ	43-50
,,	గుంటూరు	44-00
,,	ఆముదాలవలస	41-75
మినుములు	విజయవాడ	76-00
,,	గుంటూరు	78 00
,,	ఆముదాలవలస	68 93
పెసలు:	విజయవాడ	53-00
,,	గుంటూరు	54-00
,,	ఆముదాలవలస	54-52
శనగలు:	విజయవాడ	46-00

మొదటిరకం, అనకాపల్లి	60-00
మూడవరకం ,,	56-20
మొదటిరకం, చిత్తూరు	53-83
మూడవరకం ,,	44-00

జీడిపప్పు

వేటపాలెంలో:

	అమెరికన్‌రకం	477-27
,,	దేశవాళీ	409 09
,,	బద్దలు	400 00
,,	ముక్కలు	318-18

మిర్చి

దేశవాళీ	గుంటూరులో	220-00
జి 2రకం	,,	185-00
దర్లరకం	,,	223 00

నెయ్యి

గుంటూరులో	570-00

నిమ్మకాయలు

విజయవాడలో 1000 కి
రు. 5-00 నుండి 12-00

పసుపు

దుగ్గిరాలలో: కొమ్ములు రు	140-00
కాస్సూరకం	142-00
కడపలో కొమ్ములు	140-00
,, దుంపలు	130-00
టేకుమాపేటలో కొమ్ములు	150-00

జనపనార

మొదటిరకం, విజయనగరం	61-62
ఆముదాలవలస	57 65
రెండవరకం, విజయనగరం	58 93
,, ఆముదాలవలస	56-32
మూడవరకం, విజయనగరం	56-27
ఆముదాలవలస	54 93

రాజస్థాన్‌లో నాన్‌ఫెర్రస్ ఫాబ్రికేటింగ్ పరిశ్రమ

రాగి, యిత్తడి గొట్టములు, కడ్డీలు మరియు రాగిప్రింటురూళ్ళు తయారు చేయుటకు మెటల్ డిస్ట్రిబ్యూటర్స్ ప్రైవేటు లి కలకత్తాకు చెందిన జి డి దినాని, న్యూయార్కు రీవర్ కాపర్ అండ్ బ్రాస్ ఇన్ కార్పొరేటెడ్ బోర్డు ప్రెసిడెంట్ జె. యం కెన్నెడీ కలిసి రాజస్థాన్‌లో కోటవద్ద నాన్ ఫెర్రస్ ఫాబ్రికేటింగ్ ప్లాంటు అనే పబ్లిక్ కంపెనీని నిర్మించనున్నట్లు తెలియచేశారు. ప్రస్తుతం విదేశాలనుండి దిగుమతి చేసుకుంటున్న టెక్స్‌టైల్ పరిశ్రమలో ఉపయోగించే ప్రింటురూళ్ళు యిండియాలో తయారుచేయుటకు మొట్టమొదటిసంస్థ యిదే కాబోతుంది.

ప్లాంట్ నిర్మాణము కొద్దికాలములోనే ప్రారంభించి 1963 సంవత్సరాంతమునకు ఫ్యాక్టరీ సరుకు ఉత్పత్తి చేయటం ప్రారంభిస్తుంది.

కోట ప్రాజెక్టు నిర్మాణమునకుగాను సుమారు 1 25 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా.

జిల్లాపరిషత్తులను రద్దుచేసి పాలనాసామర్థ్యం పెంచండి

శాసనసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ నల్లమల గిరిప్రసాద్ సూచన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జూలై 11

ప్రజాస్వామ్య వికేంద్రీకరణలో కేవలం ఎందుకూపనికి రాని అదనపువేటుగ మాత్రమే వుంటూన్న జిల్లా పరిషత్తులను రద్దుచేసి వాటి అధికారాలను పంచాయతీ సమితులకు అప్పగించాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ నల్లమల గిరిప్రసాద్ పంచాయతీరాజ్ డిమాండుపై చర్చను ముగింపుతూ సూచించారు

ప్రస్తుత చట్టం దృష్ట్యా చూచినా కూడా జిల్లా పరిషత్తులు ఒక సమన్వయ సంఘంగా మాత్రమే వుద్దేశింపబడింది. తనకు అందిన నిధులను సమితులకు పంచిపెడుతూ వుంటుంది. కావున ప్రభుత్వానికి, పంచాయతీ సమితులకు మధ్యవున్న జిల్లా పరిషత్తులను రద్దుచేసి ప్రభుత్వం అందచేసే సహాయాలను ప్రత్యక్షంగా పంచాయతీ సమితులకే అందచేయాలనీ అందువలన సామర్థ్యం పెరుగగల అవకాశాలున్నాయనీ ఆయన సూచించారు.

శ్రీ గిరిప్రసాద్ తమ ప్రసంగంలో మంత్రిగారిని ఆలోచించవలసిందిగా మరికొన్ని ప్రతిపాదనలు కూడా చేశారు.

ఒక పని ప్రారంభించబడలేదు అంటే అందుకు ప్రజల విరాళాలు రావాలనే నిబంధనను కఠినంగా వుంచరాదనీ, ఒక్కొక్క ప్రాంతంలోని, గ్రామాలలోని ప్రజల స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని ప్రజల విరాళాల విషయమై ఆలోచించాలనీ ఆయన అన్నారు.

జిల్లా పరిషత్తులలో ఉద్యోగాల నియామకంలో నేడు అవలంబింపబడుతున్న అక్రమ విధానాలను ఎత్తిచూపి ఉద్యోగాల నియామకంలోనూ, ఉద్యోగస్తులపై అజమాయిషీ లోనూ, రాజకీయ ప్రయోజనాలతో జిల్లా పరిషత్తులవారు సాధారణంగా ప్రవర్తిస్తున్నారు. ఈ అక్రమాలను తొలగించేందుకు పబ్లిక్ సర్వీసు కమిషన్ లాంటి ఒక స్వతంత్ర సంస్థను ఏర్పాటుచేయాలని ఆయన సూచించారు.

అప్పులు యివ్వడంలో ఇప్పుడు అనేక డిపార్టుమెంటులకు ప్రమేయం కలిగి వుండుటవలన ఆలస్యం, గందరగోళం ప్రబలిపోతూ వున్నాయి. ఇందుకు మారు ఏదో ఒక సంస్థద్వారా అప్పులు యిచ్చే పద్ధతి ప్రవేశపెడితే బాగుంటుంది.

ప్రస్తుత పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు, పరోక్ష ఎన్నికల ద్వారా ఎన్నికయినంత కాలం, వాటిని నిజమైన ప్రజా ప్రాతినిధ్య సంస్థలని పిలవడానికి వీలులేదు. ప్రత్యక్ష ఎన్నికలద్వారా వీటిని నిజమైన ప్రజా ప్రాతినిధ్య సంస్థలుగా మార్చాలి.

యం ఎల్ ఏ లు పరిషత్తులకు, సమితులకు అధ్యక్షులుగా వుండేందుకు అవకాశం లేకుండా చేయాలి.

ఈ సంస్థల ద్వారానే మొత్తం గ్రామీణ ఆర్థిక, సాంఘిక వ్యవస్థను పూర్తిగా మార్పుచేయాలని ఆశించడం వాస్తవ అవకాశాలను ఎక్కువఅంచనా వేయడమే. మాటల్లో చెప్పినట్లు యివి కార్యాచరణలో మాత్రం కనపడడం లేదు. ప్రస్తుతం గ్రామసీమలలో వున్న అనేక లోపాలకు వీటిని సర్వరోగనివారిణిలుగా చిత్రిస్తున్నారు కాని ఇది సమ్మతయోగ్యంగాని మాట అని శ్రీ గిరిప్రసాద్ అన్నారు.

ప్రభుత్వం కాగితాలలో కనపడుతున్న అభివృద్ధి గ్రామాలలో కనపడడం లేదు. అభివృద్ధి ఒక్క ఖర్చు విషయంలో మాత్రమే కనపడుతున్నది గాని మరేరంగంలోనూ లేదు అని ఆయన స్పష్టపరిచారు.

సమితులు, పరిషత్తులు మొదలు ప్రజల విశ్వాసం క్రమంగా సన్నగిల్లుచున్నది. 1959 లో ప్రజలు రు 49,000 లు విరాళాలుగా ఇస్తే, 1961లో ఇచ్చిన విరాళాలు రు82,000 మాత్రమే. ప్రజల విరాళాలు తగ్గిపోతూ వుండడం 1956-57 నుండి స్పష్టంగా ప్రభుత్వ సమాచారం ప్రకారమే కనపడుతున్నది.

ప్రజలు, వాటి కార్యక్రమాలయెడల ఆసక్తి కనపరచడంలేదంటే, అందువలన వారికి లాభమేమీ లేనట్లు విశదమవుచున్నది.

బ్లాకుల కార్యక్రమాలలో కూడా నిరుత్సాహం ప్రబలుచున్నది. 1959లో 4,883 మణుగుల విత్తనాలు సరఫరా చేయగా, 1961 లో 8,210 మణుగుల విత్తనాలను మాత్రమే సరఫరా చేశారు.

అదే కాలంలో రసాయనిక ఎరువుల [illegible] 1411,9 టన్నుల నుండి 12 738 టన్నులకు దిగజారిపోయింది. ఇదే రీతిమయిన దిగజారుడు ప్రతిరంగంలోను వున్నట్లు ప్రభుత్వ నివేదిక ప్రకారమే వెల్లడి అవుతున్నది. ఇదేనా మంత్రిగారు గొప్పగా సాధించామని చెప్పుతుంటున్న అభివృద్ధి? అని ఆయన సూటిగా ప్రశ్నించారు.

"అభివృద్ధి నివేదిక మొదలు మంత్రిగారు ఆత్మసంతృప్తిపడి కూర్చుంటే లాభంలేదు ఆత్మవిమర్శనా దృక్పథంతో వాటిని పరిశీలించా"లని శ్రీ గిరిప్రసాద్ హెచ్చరించారు.

పరిషత్తులు ప్రజలకు ప్రాతినిధ్యం వహించడంలేదనే వాస్తవాన్ని రుజువుపరుస్తూ ఆయన ఇంకా ఇలా అన్నారు:

"రాష్ట్ర శాసనసభలో ప్రభుత్వం ప్రతిపక్షాల బలాబలాలు 2 3 నిష్పత్తిలో వున్నవి. ఇది ప్రజల అభిప్రాయాన్ని సూచిస్తుంది కాగా ప్రజల ఈ అభిప్రాయాన్ని జిల్లా పరిషత్తులు సూచించవు. జిల్లా పరిషత్తులన్నింటినీ పాలకవర్గ పార్టీవారు తమ బుట్టలోనే వేసుకున్నారు. నల్గొండ జిల్లాలాంటిచోట్ల కమ్యూనిస్టులు జిల్లా పరిషత్తును దక్కించుకునే అవకాశం వుంటే, ఏవేవో పన్నాగాలు పన్ని ఆ అవకాశాలను భగ్నం చేస్తున్నారు.

హైస్కూలును ఎక్కడ పెట్టాలి బావులను ఎక్కడ త్రవ్వాలి అన్న చిన్న చిన్న సమస్యల దగ్గరనుంచి ప్రతి సమస్యలోను ఈ సంస్థలు తమ పార్టీకి లాభం చేకూరుతుందా లేదా అన్న దృక్పథంతో ఆలోచించడం మొదలు పెట్టి ఆసంస్థల ప్రయోజనాన్ని నాశనం చేసి వేస్తున్నారు.

అధికార వికేంద్రీకరణవలన లాభాలకంటే నష్టాలే ఎక్కువగా వున్నాయని అభిప్రాయం ఏర్పడుతున్నది.

కలకత్తాలో ప్రదర్శనలు

అమెరికా అణ్వస్త్ర పాటవ పరీక్షలకు నిరసనగా

కలకత్తా, జూలై 11

అమెరికావారు యిటీవల ఆకాశరంగంలో పెద్దఎత్తున జరిపిన అణ్వస్త్ర పాటవ పరీక్షలకు నిరసన తెలియజేయడానికి నేడు సుమారు వెయ్యిమంది ఊరేగింపుగా యిక్కడ అమెరికా దౌత్యప్రతినిధి కార్యాలయానికి వెళ్ళారు. పశ్చిమ బెంగాల్ శాంతిసమితివారు ఏర్పాటు చేసిన ఈ ఊరేగింపులో దాదాపు వందమంది స్త్రీలు కూడా వున్నారు.

1964కి విజయవాడ మురికి నీటి పథకం పూర్తి:

శాసనసభలో మంత్రి ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జూలై 11

విజయవాడలోని మురుగునీటి పారుదల పథకం పని 1964 నాటికి పూర్తికాగలదని నేడు శాసనసభలో కమ్యూనిస్టుసభ్యుడు శ్రీతమ్మిన పోతరాజుగారు అడిగినప్రశ్నలకు సమాధానంగా మునిసిపల్ పరిపాలనా వ్యవహారాలమంత్రి శ్రీ అలపాటి వెంకటరామయ్య తెలియజేశారు

విజయవాడలోని ఒకటి, రెండు బ్లాకులలో మురుగునీటి పారుదలకు సంబంధించిన గొట్టాలను వేసే పని పూర్తి అయిందనికూడా ఆయన చెప్పారు.

ఇప్పటికి ఈ పథకంకోసం 26 లక్షల రూపాయల వరకూ ఖర్చు చేయబడిందని ఆయనన్నారు.

ఈ పథకం అమలు జరపడంలో జాప్యం జరిగిందనీ, దానికి కారణం ప్రజల నివాస ప్రదేశాలకు సమీపంలో మురుగునీటి నిల్వలను ఏర్పాటు చేయడం పట్ల ప్రజలనుండి వచ్చిన అభ్యంతరాలేననీ ఆయన వివరించారు.

శ్రీ పోతరాజు: ఈ పథకం ఎప్పుడు మంజూరుఅయింది? ఈపథకం ఖర్చు అంచనా ఎంత?

మంత్రి: ఈపథకం 1953 లో మంజూరు చేయబడింది. 1956 లో పని ప్రారంభమైంది. 1958 లో ఈ పథకం ఖర్చు అంచనావేసింది 76 లక్షల రూపాయలు.

శ్రీ పోతరాజు: 1956 నుండి 1962 వరకూ ఎస్టిమేటు వేసిన 78 లక్షల లోనూ 26 లక్షలను మాత్రమే ఖర్చుపెట్టారు. ఈ పథకం అమలులో జాప్యం జరగడానికి నిజమైన కారణం విజయవాడ పట్టణంలో తగినంత నీటి సరఫరా లేకపోవడం కాదా?

మంత్రి: మీరు చెప్పేది నిజం కాదు. మురుగు నీటి నిల్వకు తగిన ప్రదేశాలను సంపాదించలేకపోవడమే.

శ్రీ తిరుమల నాగిరెడ్డి: పని యిప్పుడు సాగుతున్న ధోరణిలో అయితే మరో పద్నాలుగేండ్లు పట్టవచ్చు. ఇది ఎప్పటికి పూర్తి కావాలో ప్రభుత్వం నిర్ణయించిందా?

మంత్రి: 1964 ఆఖరుకల్లా పూర్తి అవుతుంది.

శ్రీ నాగిరెడ్డి: గతంలో నిర్మాణం కార్యక్రమం ప్రకారం ఏది జరిగిందా?

మంత్రి: లేదు. గతంలో అలా జరుగలేదు. ముందు అలా జరుగుతుంది.

శ్రీ పోతరాజు: ఈ పథకంక్రింద ఎంత ప్రాంతం వస్తుంది?

మంత్రి: ఈ పథకం నాలుగు భాగాలుగా విభజించబడింది. నాలుగు భాగాలలోనూ మూడు భాగాలు రావచ్చు.

శ్రీ పోతరాజు: పట్టణంలోని నాలుగోవంతు భాగానికి కూడా ఈ పథకం అమలుజరగని విషయం మంత్రికి తెలుసునా? తక్కిన మూడు భాగాల్లో మామూలు మురుగు కాల్వలుకూడా లేవు.

మంత్రి: మీరు చెప్పేది వాస్తవం కాదు. పట్టణంలోని 60 వేల మంది ప్రజలు వుండే భాగానికి ఈ పథకం అమలు అయ్యాకే పూర్తి అయింది.

శ్రీ వై యల్ నరసింహారావు (కమ్యూ): విజయవాడపట్టణం జనాభా దాదాపు మూడులక్షల మంది. 60 వేలు అయితే అయిదో వంతే కదా!

మంత్రి: నగర జనాభా రెండు లక్షలు మాత్రమే.

శ్రీ కనపర్తి నాగయ్య (కమ్యూ): ఈ పథకం ఖర్చును ఎవరు భరిస్తున్నారు?

మంత్రి: మొత్తం ఖర్చును మునిసిపాలిటీయే భరిస్తుంది. ప్రభుత్వం రుణాన్ని మాత్రం మంజూరు చేస్తుంది.

శ్రీ నాగయ్య: ఇలా మొత్తం ఖర్చును భరిస్తున్నది ఒక్క విజయవాడ మునిసిపాలిటీయేనా, రాష్ట్ర ప్రభుత్వం కాని, కేంద్ర ప్రభుత్వం కాని ఖర్చులో కొంతభాగాన్ని భరించడం ఈ దేశంలో ఎక్కడైనా వుందా?

ముఖ్యమంత్రి: మన రాష్ట్రంలోని మునిసిపాలిటీలకు మాత్రమే ఆయన మంత్రిగాని భారతదేశంలోని మునిసిపాలిటీలన్నింటికీ మంత్రి కాదు.

మంత్రి అలపాటి మురుగునీటి పారుదల పథకాలకు సంబంధించి ఇంతవరకూ ఖర్చునంతటినీ మునిసిపాలిటీలే భరించాలి రాష్ట్ర ప్రభుత్వాలు రుణాలివ్వడంవరకే సహాయపడగలవు.

తిరుపతి దేవస్థానం ట్రస్టు నియామకం

ధర్మకర్తల అర్హతలపై శాసనసభలో ప్రశ్నలు

హైదరాబాద్, జూలై 11

తిరుపతి దేవస్థానం ట్రస్టు బోర్డులో సభ్యులను "భక్తి" ప్రాతిపదికను ఆధారం చేసుకొని నియమించడం జరుగుతుందని నేడు శాసనసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వల్లవేలుచెట్టి ప్రశ్నకు సమాధానంగా దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి శ్రీమతి సదాలక్ష్మి తెలియజేశారు.

ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ నుండి ఇద్దరు సభ్యులను తిరుపతి దేవస్థాన ట్రస్టులో నియమించవలసి వుంది. త్వరలోనే ఆ రెండు ఖాళీలను భర్తీ చేస్తామని ఆమె చెప్పారు.

మరో ప్రశ్నకు ఆమె సమాధానమిస్తూ యోగ్యతలను, అర్హతలను బట్టి ధర్మకర్తలను నియమించడం జరుగుతుందనీ, రాజకీయ పార్టీలకు ప్రాతినిధ్యం యిచ్చే సమస్య లేదనీ అన్నారు.

ఒక సభ్యుడు: అర్హతలు అంటే ఏమిటి?

మంత్రిణి: భగవద్భక్తి, దైవచింతన

శ్రీ వంకా సత్యనారాయణ: వాటిని ఎలా నిర్ణయించడం?

మంత్రిణి: అందుకు కొలత బద్ద అంటూ ఏమీ లేదు.

శ్రీ తెన్నేటి: భక్తివిషయం రెండోవిషయమేనని స్పష్టమైంది. ఇంతవరకూ జరిగిన నియామకాల్లో యోగ్యతనుబట్టే జరిగాయని మంత్రిణి సంతృప్తి చెందుతున్నారా?

మంత్రిణి: నేను అలాగే విశ్వసించుతున్నాను.

శ్రీ వావిలాల: ధర్మాదాయసంస్థలో దైవభక్తికంటే ధనభక్తే ప్రాముఖ్యంగా కనిపిస్తున్నది. ఈ విషయంలో మంత్రిగారు ఎలాంటి చర్యలను తీసుకొంటున్నారు?

మంత్రిణి: నా దృష్టికి అలాంటివి రాలేదు.

శ్రీ గుంటూరు బాపనయ్య: భక్తుల పేరుతో ఆషాఢభూతులు ముందుకు రాగలరు.

స్పీకరు: మీరు "ఆషాఢభూతులు" అని భావించే వారి పేర్లను మంత్రికి తెలపండి. ఆమె అలాంటి వారిని నియమించకుండా వుండటం వీలుకావచ్చు.

శ్రీ వావిలాల: గతంలో శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు దేవాదాయశాఖ మంత్రిగా వున్నప్పుడు ప్రతిపక్ష సభ్యులను కూడా ట్రస్టులోకి తీసుకొంటామని ప్రకటించి వున్నారు. అలా తీసుకొన్నారు కూడా. ఇప్పుడు ప్రభుత్వం ఆ పద్ధతిని ఎందుకు అనుసరించకూడదు?

మంత్రిణి: ఈ విషయంలో ఎలాంటి ఆటంకం లేదు. ప్రతిపక్షాల నుండి సభ్యులను తీసుకొనరాదనే నిషేధ మేమీ లేదు.

చిత్తూరు లోక్‌సభ ఉపఎన్నిక తేదీలు

హైదరాబాద్, జూలై 11

బీహారురాష్ట్ర గవర్నరుగా నియమితులయిన శ్రీ అనంతశయనం అయ్యంగారి రాజీనామావలన చిత్తూరు లోక్‌సభకు జరగవలసిన ఉపఎన్నిక తేదీ ఆగస్టు 25 గా నిర్ణయించబడింది. ఇందుకు సంబంధించిన ప్రకటన జూలై 18 న జారీచేస్తారు.

నామినేషన్లకు గడువు జూలై 25 పరిశీలన జూలై 27 నామినేషన్ల ఉపసంహరణకు గడువు జూలై 30 పోలింగు ఆగస్టు 25

డాక్టర్ సునీతి కుమార్ చటర్జీ

బెంగాల్ శాసనమండలి చైర్మన్‌గా తిరిగి ఎన్నిక

కలకత్తా, జూలై 11

డాక్టర్ సునీతికుమార్ చటర్జీ ఇక్కడ బెంగాల్ శాసనమండలి చైర్మన్‌గా నేడు ఏకగ్రీవంగా తిరిగిఎన్నిక అయ్యారు.

డాక్టర్ ప్రతాపచంద్రగుహారాయ్ కూడా డిప్యూటీ చైర్మన్‌గా తిరిగి ఎన్నిక అయ్యారు.

అంతకుముందు సభవారు శ్రీ పురుషోత్తమదాస్ టాండన్, అవిభక్త బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఫజులుల్ హక్ మరణాలకి సంతాపాన్ని వ్యక్తంచేస్తూ తీర్మానాలు చేశారు.

మురుగునీటిని పారిశ్రామిక ప్రయోజనాలకు ఉపయోగించుకొనే విషయం పరిశీలించుతున్నామని మద్రాసుమంత్రి శ్రీ వెంకట్రామన్ అన్నారు.

భారత ప్రభుత్వంపై మళ్లీ చైనా ఆరోపణ

"సాయుధ దాడిని జరిపేందుకు సాకును" సృష్టించుతున్నదని

హాంకాంగ్, జూలై 11

తనపై సాయుధదాడి జరిపేందుకు భారతదేశం ఒక సాకును పుట్టించు తున్నదని చైనా ఆరోపించినట్లు నవచైనా వార్తాసంస్థ నేడొకవార్త పంపింది

"చైనాదేశపు సింకియాంగ్ ప్రాంతంలో భారతదేశ క్రొత్త సైనిక స్థావరాలను ఈ మధ్య నెలకొల్పినందుకు తీవ్రంగా నిరసించుతూ చైనా ప్రభుత్వం జూలై 10 వ తేదీన మరొక లేఖపంపినట్లు ఆవార్తా సంస్థ తెలియ చేస్తున్నది.

టిబెట్‌లోని స్యాంగురు సరిహద్దుకు పశ్చిమాన భారత-చైనా సరిహద్దుపై మరొక 4 సైనిక స్థావరాలు నెలకొల్పినందుకు కూడా చైనా ప్రభుత్వం నిరసన తెలియజేసింది.

"శాంతియుతపరిష్కారం చేసుకోవాలనే కోర్కె వున్నట్లు భారతదేశం మాట్లాడుతున్నది కాని ఆదేశపుమాటలను, చేతలను పోల్చిచూస్తే, భారతదేశం సాయుధ దాడికి ఒక సాకును సృష్టించుకుంటున్నదని స్పష్టమవుచున్నదని" ఆ లేఖలో వున్నది.

చైనా భూభాగంలో 10 మైళ్ళు లోపలగా భారతదేశం మరొక స్థావరాన్ని ఏర్పరుచుకున్నదట. "చైనా స్థావరాలను చుట్టుముట్టి ఆ స్థావరాలకు ప్రమాదకరంగా, కవ్వింపుగా భారత సైనికులను మోహరించుచున్నారు. చైనా సరిహద్దు రక్షణ దళాలను రెచ్చగొట్టే విధంగా భారతీయ సైనికులు ప్రవర్తించుచున్నారు" అని ఆ లేఖలో వున్నది.

చైనాసైన్యమే ప్రతినిత్యమూ భారతదేశ భూభాగంలోకి చొచ్చుకొని వస్తున్నారన్న భారతదేశ ఆరోపణను చైనా లేఖ నిరాకరించుతూ "అది వాస్తవాన్ని అవహేళన చేయడం" అని ఆ లేఖలో వ్యాఖ్యానించింది. చైనావారు తమ భూభాగంలో తమనుతాము కాపాడుకొనే విధంగానే వుంటూ వచ్చారని చైనా తెలిపింది.

"భారతదేశపు మొండివైఖరుల వలన ఏర్పడే తీవ్రఫలితాలకు భారతదేశమే బాధ్యత వహించవలసి వుంటుంది"అని ఆ లేఖలో వ్రాసినట్లు 'నవచైనా' వార్తాసంస్థ తెలియజేసింది.

ఆల్జీరియా

(1వ పేజీ తరువాయి)

ఇక్కడి అరబ్బు జాతీయ విముక్తి సైనికాధికారవర్గం ప్రకటించింది.

స్వాతంత్ర్య ప్రకటనా నంతరం యూరోపియన్లను హత్య చేశారనీ, [illegible] మూకనీ అనుమానించి అరెస్టు చేసిన ఒక వందమంది అరబ్బులను నేడు ఫ్రెంచి, తదితర విదేశీ పత్రికా విలేకరులకు చూపించారు.

పి.యస్.పి. జాతీయ కార్యవర్గ సమావేశం

ఈనెల 14 నుంచి న్యూఢిల్లీలో

న్యూఢిల్లీ, జూలై 12

ప్రజా సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం ఈ నెల 14 నుండి బొంబాయిలో రెండు రోజుల పాటు జరగనున్నది. ఆ సమావేశంలో చైనా, పాకిస్తాన్‌లతో ఇటీవలి పరిణామాలదృష్ట్యా మన సంబంధాలు ఎలా వుండాలో చర్చిస్తారు. వీరింకా యూరోపియన్ ఉమ్మడిమార్కెట్టులో ఇండియా చేరిక, కేంద్ర రాష్ట్రాలలో రాజకీయపరిస్థితి, విదేశాలకు మన రుణాలు, విదేశీ ద్రవ్యమారకపు క్లిష్టత, జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులకు ఎన్నికలు, సోషలిస్టుపార్టీతో కలయిక మున్నగు సమస్యలపై చర్చిస్తారని తెలుస్తోంది.

ఈ సందర్భంగా పార్టీ వర్గాలవారు నానాటి ప్రజలపై మోపబడుతున్న పన్నుల భారానికి తమ ఆందోళనను వెలిబుచ్చారు. గత రెండు సంవత్సరాలలోను కేంద్ర ప్రభుత్వం కొత్తగా దాదాపు 800కోట్ల రూపాయలమేరకు అదనంగా పన్నులు విధించిందనీ, అభివృద్ధిపనుల నిర్వహణకు పన్నులు అవసరమే అయినా, వాటితోపాటు ధరల స్థిరీకరణకూడా చాలా అవసరమని వారన్నారు. ఇది సాధించకుండా పన్నులు విధించడానికి ప్రభుత్వానికి అధికారంలేదని కూడా అభిప్రాయం వెలిబుచ్చారు.

రూర్కెలా, జూలై 10

రూర్కెలా ఉక్కు కర్మాగారం 181 ఉక్కు దిమ్మలను ఒక్క షిఫ్టులో ఈ నెల 8 వ తేదీన ఉత్పత్తి చేసింది. ఇది అక్కడ రికార్డు ఉత్పత్తి అంటున్నారు. ఈ దిమ్మల మొత్తం బరువు 1885 టన్నులు.

ఎగువ సీలేరు ప్రాజెక్టు నిర్మాణ సమస్య

ఇంతవరకూ ఒప్పందం కుదరలేదని శాసనసభలో మంత్రి ప్రకటన

హైదరాబాద్, జూలై 11

ఎగువసీలేరు ప్రాజెక్టును గుంటివాడ వద్ద నిర్మించాలా, బలిమెలవద్ద నిర్మించాలా అన్న విషయమై ఆంధ్ర, ఒరిస్సా ప్రభుత్వాల మధ్యగల తగాదా ఇంతవరకూ పరిష్కారం కాలేదనీ, దానిపై తుదినిర్ణయాన్ని తీసుకొనలేదనీ నేడు శాసనసభలో ఇర్రిగేషన్, విద్యుత్ శాఖా మంత్రి శ్రీ ఏ సి సుబ్బారెడ్డి తెలియజేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య లేవదీసిన చర్చకు జవాబుగా నేడు మంత్రి శ్రీ ఏ సి సుబ్బారెడ్డి ఈ సమస్యపై ఒక ప్రకటన చేశారు.

ఆయన ప్రకటనలో యిలా వుంది:

ఈ తగాదా చాల కాలంగా పెండింగులో వుంది. ఒరిస్సా, ఆంధ్ర ప్రభుత్వ ప్రతినిధులు కేంద్రప్రభుత్వ, కేంద్ర జల విద్యుత్ కమిషన్ ప్రతినిధులతో కలిసి సమావేశమైనప్పుడు ఈ తగాదాపై ఒక అంగీకారానికి రావలసిందిగా కేంద్రం సలహా యిచ్చింది. ఆ విధంగా కూడా ఒక అంగీకారానికి రాలేని పక్షంలో ఉభయ ప్రభుత్వాలకు తనకు తోచిన సిఫార్సు చేయడానికి శ్రీ త్రివేదికి స్వేచ్ఛనివ్వాలని కేంద్రం సూచించింది.

ఈ సూచనను అనుసరించి కేంద్ర జలవిద్యుత్ కమిషన్ అధికారులు ఆంధ్ర, ఒరిస్సా ప్రభుత్వ ప్రతినిధులతో కలిసి గత డిసెంబరు 16, 17 తేదీల్లో అక్కడి పరిస్థితి స్వయంగా పరిశీలించారు.

ఆ తరువాత జనవరి 15, 16 తేదీల్లో ఖోస్లా, ఆంధ్ర, ఒరిస్సా ఇంజనీర్లతో చర్చలు జరిపారు.

ఆ తరువాత గుంటివాడలో ప్రాజెక్టు నిర్మాణానికి ఒరిస్సాప్రభుత్వం అంగీకరించిందని ప్రణాళికా సంఘం ఇర్రిగేషన్ విభాగం సలహాదారుడు ఆంధ్ర ప్రభుత్వానికి తెలియజేశాడు. పరిష్కారానికి ఇది మొదటి మెట్టని ఆంధ్ర ప్రభుత్వం తలచింది. ఇందుకు సంబంధించిన యితర సమస్యలుకూడా త్వరలోనే పరిష్కారం కాగలవని ప్రభుత్వం ఆశించుతుంది.

మన ఇంజనీర్లు ఏప్రిల్ 8,9 తేదీల్లో కేంద్ర జలవిద్యుత్ కమిషన్ ఆఫీసర్లను ఢిల్లీలో కలుసుకొని మాట్లాడారు. వారి తుది నిర్ణయాల కోసం మనం ఎదురు చూస్తున్నాం అని ఆ ప్రకటనలో వుంది. (పి టి)

సీలేరు ప్రాజెక్టు స్థల నిర్ణయం సమస్య

వచ్చే నెలలో న్యూఢిల్లీలో ముఖ్యమంత్రుల సమావేశం

కటక్, జూలై 11

సీలేరుప్రాజెక్టు నిర్మాణస్థలం విషయమై అంతిమంగా నిర్ణయాలు తీసుకొనే నిమిత్తం ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజయానందపట్నాయక్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ ఏ యం త్రివేదిగారలు వచ్చే నెలారంభంలో న్యూఢిల్లీలో సమావేశం అవుతారని యిక్కడ తెలుస్తున్నది.

డాం నిర్మాణస్థలం విషయంలో ఉభయ రాష్ట్ర ప్రభుత్వాలమధ్య గత రెండు సంవత్సరాలుగా వివాదం వున్నది. ఆంధ్ర ప్రభుత్వం గుంటివాడలో, ఒరిస్సాప్రభుత్వం బలిమెలలోను ఈ ప్రాజెక్టు నిర్మించాలని కోరుచున్నాయి.

గత సంవత్సరం శ్రీ పట్నాయక్, శ్రీ డి. సంజీవయ్యగార్లు సమావేశమయి ఈ ప్రాజెక్టును ఏ స్థలంలో నిర్మించితే తక్కువ ఖర్చు అవుతుందో అక్కడ నిర్మించాలనే సూత్రంపై ఒక నిర్ణయానికి వచ్చారు.

రెండు రాష్ట్రాల చీఫ్ ఇంజనీర్లు తయారుచేసిన అంచనాల విషయంలో ఇరు రాష్ట్రాలమధ్య ఒకే అభిప్రాయం ఏర్పడని ఫలితంగా మధ్యవర్తిత్వ నిమిత్తం ఈ వివాదాన్ని ప్లానింగ్ కమిషన్ వారికి పంపించారు.

అమెరికాచే విశ్వాంతరాళ వినియోగంపై సోవియట్ విమర్శ

జెనీవా, జూలై 12

అమెరికా నిన్న పెద్దఎత్తున అణుపరీక్షల నిమిత్తం విశ్వాంతరాళాన్ని వినియోగించుకోవడం ఒక నేరమని మొన్న ఐరాస ఆర్థిక సాంఘిక సమితి సమావేశంలో మాట్లాడుతూ సోవియట్ ప్రతినిధి ఆర్కాడీవ్ విమర్శించాడు.

అధికార దుర్వినియోగం

(1వ పేజీ తరువాయి)

ఎన్నికల ప్రచారానికి; తీసుకోనేది ప్రభుత్వ ఖజానాలో డబ్బు! అదికూడదని మేమంటున్నాము.

ముఖ్యమంత్రి: కేవలం ఎన్నికల కోసమనే వెళ్ళితే ఆమాట సరే, కాని మంత్రులు విజయవాడతో పాటు గుంటూరుకో, మరే ఇతర వూళ్ళకో వెళ్ళితే, ఎన్నికల ప్రచారం వారి పర్యటనలో భాగమే అయితే అప్పుడు నిర్ణయించడం కష్టం.

శ్రీ సుందరయ్య: ఏ గుంటూరుకో, మరే ఇతర వూళ్ళకో తీసుకోమనండి.

ముఖ్యమంత్రి: శ్రీ సుందరయ్య చెప్పింది చాల సబబుగా వున్నది.

శ్రీ సి ఆర్ నాయుడు (స్వతంత్ర): ఇప్పుడు చిత్తూరులో జరుగనున్న లోక్‌సభ ఉప ఎన్నికకోసం రోజుకొక మంత్రి చొప్పున వెళుతున్నారు.

ముఖ్యమంత్రి: ఆ ఎన్నిక ఎప్పుడో వచ్చే నెలాఖరులో జరుగుతుంది. ఇప్పుడు మంత్రులు వెళ్ళడానికి, అప్పుడు జరిగే ఎన్నికకు సంబంధం ఏమున్నది? నామట్టుకు నేను ఇటీవల వెళ్ళినప్పుడు టి. ఏ తీసుకోలేదు. ప్రభుత్వ హోదాలో కాక అనధికారంగా వెళ్లవద్దామనుకున్నాను. నామినేషన్లు వేసిన తరువాత ఎన్నికలు జరిగే ప్రాంతాలకు మంత్రులు వెళితే తమ ప్రయాణానికి ఖర్చు తీసుకోరాదన్నదే సాంప్రదాయం.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: తేల్చుకోవలసిన ప్రధాన అంశం డబ్బు కాదు. నాలుగువందల రూపాయలు పెద్ద లెక్కలోనిది కాదు. మంత్రులు ఎన్నికలు జరిగే ప్రాంతాలకు పోయి తమ అధికారపూర్వకమయిన పలుకుబడిని తమ పార్టీకోసం వినియోగించడమే ప్రధానంగా చర్చించవలసింది. ఈ మధ్య విజయవాడ ఉపఎన్నికలో అక్కడికి మంత్రులువెళ్ళి అక్కడ బస్సుస్టాండులను ఇప్పుడు జాతీయం చేయుచున్న విషయం ప్రకటించారు.

ముఖ్యమంత్రి (ఆవేశంతో): అది ఆరోపణ చేయడమే

శ్రీ తెన్నేటి: జరిగిన సంగతేగా అది!

ముఖ్యమంత్రి: మీ మాటలు అలాగే కనపడుతున్నవి.

అంతకుముందు శ్రీ పోతరాజు గారి ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ తాను రైలుబత్తెం 46 రూపాయలుతప్ప, తన పర్యటనకు దినబత్తెంగాని, మైలేజి అలవెన్సుగాని, తీసుకోలేదని చెప్పారు. రవాణాశాఖామంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ కూడా తమపర్యటనను ప్రభుత్వ హోదాలో పర్యటనగా లెక్కగట్టుకోలేదు. ఆయన ఏమీ అలవెన్సులు కోరలేదు.

విజయవాడతో పాటు ఇతర ప్రాంతాలనుకూడా పర్యటించిన ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ యస్ ఆర్ వై శివరామ ప్రసాద్ గారు ఇంతవరకు ఆయన పర్యటనక్రింద అయిన ఖర్చుకు బిల్లుపంపించలేదు. మత్స్యపరిశ్రమశాఖ మంత్రి శ్రీ యం ఆర్ అప్పారావు విజయవాడకు వచ్చి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇతర వూళ్ళకు కూడా పోయారు. ఆయన ప్రయాణ ఖర్చు క్రింద రు 436-36 లకు బిల్లు చేశారు. మున్సిపల్ పరిపాలన శాఖామంత్రి శ్రీ అలపాటి వెంకట్రామయ్య కృష్ణా, గుంటూరు జిల్లాలలో అధికార పర్యటన జరుపుతూ విజయవాడ ఎన్నికల సమయంలో వచ్చి, ప్రయాణపు ఖర్చులక్రింద రు 825లు తీసుకున్నారు. రవాణా శాఖా మంత్రి శ్రీ బి వి గురుమూర్తి విజయవాడ, గుంటూరులకు వచ్చి, ప్రభుత్వం నుండి రు 232 లు వసూలు చేసుకున్నారు.

ఎల్లమందారెడ్డి పర్యటన కార్యక్రమం

నెల్లూరు, జూలై 11

కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎల్లమందారెడ్డి ఈ నెల 17 నుండి 24 వరకు క్రింది ప్రాంతాల్లో పర్యటిస్తారు.

దర్శి తాలూకా 17, పొదిలి 19 ఉదయగిరి 20, పామూరు 21, వగ్గంపల్లె 22 దొడ్డిచింతల 23 కనిగిరి పట్టణం 24

అధికపన్నుల బిల్లును నిరసిస్తూ ఈ ప్రాంతాలలోజరిగే సభల్లో శ్రీ ఎల్లమందారెడ్డి పాల్గొంటారు.

వసంతి సౌందర్య రహస్యం ..

'నా చర్మ సౌందర్యానికి లక్స్ అనువైనది!'

వన్నెలాడే ముద్దువదనము వసంతి సౌందర్యానికి మార్గ
దర్శకం లక్స్ టాయిలెట్ సబ్బు! లక్స్ వాడండి
దాని సౌమ్యమైన నురగవల్ల పెంపొందే మీ రూపలావణ్యం
అపురూప సుందరం లక్స్ వాడితే చర్మ వ్యాప్తమైన దాని
పరిమళం ప్రత్యక్షంగా మీ అంద చందాలను విస్తరింప
చేస్తుంది లక్స్ వాడండి వానవెల్లి రంగులలో
మీ ప్రియమైన రంగులో దేనినైనా ఎన్నుకోండి
మీ సౌందర్యానికి కూడా అనువైనది కోమలమైన లక్స్

సినీమా తారలకు సౌందర్యమునిచ్చే శుద్ధమైన సౌమ్యమగు సబ్బు.

'రంగులు సుందరం సబ్బులు మనోహరం!'

అన్నది సొగసైన సినీమా తార వసంతి

హిందూస్థాన్ లీవర్ ఉత్పత్తి, LTS 132 [illegible]

సహకార రంగాన్ని విస్తృతం చేసే యోచన

ప్లానింగ్ కమిషన్, కేంద్ర సమాజాభివృద్ధి శాఖలచే 4 వర్కింగు గ్రూపుల ఏర్పాటు

న్యూఢిల్లీ, జూలై 11

సహకారరంగాన్ని రవాణా గృహనిర్మాణం, లఘుపరిశ్రమలు, మత్స్యపరిశ్రమలకు విస్తృతం చేయడానికి తగు సూచనలిచ్చేందుకు నాలుగు వర్కింగ్ గ్రూపులను ఏర్పాటు చేయడానికి ప్లానింగ్ కమిషన్, కేంద్ర సమాజాభివృద్ధి, సహకార మంత్రిత్వశాఖ వారు సంయుక్తంగా నిర్ణయించినట్లుగా తెలియవచ్చింది

ఈ సందర్భంగా ప్లానింగ్ కమిషన్‌లో వ్యవసాయం, సమాజాభివృద్ధి, సహకార శాఖలను పర్యవేక్షించే సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ కేంద్ర మంత్రులనేకులతో చర్చలు జరిపారు. వాటి పర్యవసానమే ఈ నిర్ణయం

ఈ వర్కింగ్ గ్రూపులలో ప్లానింగ్ కమిషన్‌కు చెందిన సీనియర్ ఉద్యోగులు, కేంద్ర సహకార, సమాజాభివృద్ధి శాఖల ఉద్యోగులు, తదితర మంత్రిత్వ శాఖలవారు సభ్యులుగా ఉంటారు ఈ రంగాలలో పేరెన్నికగన్న బయటి వ్యక్తులనుగూడా ఈ గ్రూపులలో సభ్యులుగా చేర్చుకుంటారు

వేకో విరోచనకారి టాబ్లెట్ కడుపులో మెలిపెట్టదు

తియ్యగావుండును అన్ని కొట్లలో దొరకును

ఇండియన్ డ్రగ్ కంపెనీ విజయవాడ-2

పసుపు విత్తనం

రెండెకరములకు సరిపోను పసుపు విత్తనము అమ్మకమునకు రెడీగా వుంది కావలసినవారు కాట్రగడ్డ వెంకటనారాయణ రావుగారిచేను సిరిపేవద్ద కనుక్కోవలెను

ఏజంట్లు కావలెను

ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను మనోహరమగు డిజైన్లు, లాభదాయకమైన కమీషను వ్రాయండి.

ELITE CALENDAR Co.,
P B 1927 Madras 1

డాక్టర్‌గా నుండండి



ఇంటిలో విరామంగా కూర్చుని వుండేటప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా హోమియోపతి చదువుకొని గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజీ ద్వారా డిప్లమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము వివరములకు వ్రాయండి.

INDIAN HOMOEOPATHIC
COLLEGE
(AV) JULLUNDHUR CITY

ప్రకటన

"డి. 7 6-62 తేదీని చెరుకూరు గ్రామ పంచాయితీచే పబ్లికేషన్ చేయబడిన పనులకు సీలు వేయబడిన టెండర్లు 30-7-1962వ తేదీ సాయంకాలం 4 00గం॥ వరకు తీసుకొని 4-30గం॥కు తెరువబడునిదియు, మిగతావివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవలసినదిగా కోరడమైనది"

వి జగన్నాధరావు
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
చెరుకూరు పంచాయతీ.

ప్రకటన

విజయవాడ డి॥ మునసబు కోర్టులో

A2O S 129/62

వాది G మహాలక్ష్మమ్మ

ప్రతి Y రామలింగయ్య వగైరా. యీ నెంబరులో 4వ ప్రతివాది కొట్లూరి వీరరాఘవస్వామి గార్కి జారీ నోటీసు నిమిత్తము ది 16-7-62 తేదీకి వాయిదా వేశినారు గనుక ఆక్షేపణలు వున్నయడల కోర్టువారితో మనవిచేసుకొనవలెను

G V రాఘవరావు,
వాది అడ్వకేటు, 9-7-62

ది సర్కార్స్ పాలిటెక్నిక్

స్థాపితం 1956 మచిలీపట్నం

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలకు సివిల్ మెకానికల్, ఎలక్ట్రికల్ శాఖలలో లోయర్ అండ్ హయ్యరుగ్రేడ్ కోర్సులు, సిటీ అండ్ గిల్డ్సు (లండన్) రేడియో సర్వీసింగ్ పరీక్షకు శ్రేష్ఠమైన శిక్షణ ఇవ్వబడుచున్నది కనీసార్హత ఎస్ ఎస్ ఎల్ సి ఈ పరీక్షలలో ఉత్తీర్ణులయిన వారికి కేంద్ర రాష్ట్ర ఇంజనీరింగ్ డిపార్టుమెంటులలో మంచి ఉద్యోగములు గ్యారంటీగా దొరకగలవు గొప్ప విద్యార్హతలుగల అనుభవశాలురయిన ఇంజనీర్లచే నడిపింపబడుచూ రాష్ట్రమంతటిలో హెచ్చు ఫలితములు వస్తు క్లాసులు పొందుటకు ప్రఖ్యాతి గాంచిన సంస్థ

వివరములకు రు. 0-50 న పై పంపుతూ ప్రిన్సిపాల్‌కు వ్రాయండి

N T జ్ఞానప్రకాశం M E A M I E
ప్రిన్సిపాల్, (రిటైర్డు గవర్నమెంటు ఇంజనీర్)

బొంబాయి ఓడరేవు అభివృద్ధికి రూ 85 7 కోట్లు

ప్రపంచబ్యాంకు సంస్థచే అప్పుగా మంజూరు

న్యూఢిల్లీ, జూలై 11

ప్రపంచబ్యాంకు అనుబంధ సంస్థయైన అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ బొంబాయి ఓడరేవు అభివృద్ధి పరచేందుకుగాను 18 మిలియను డాలర్లు అంటే 85 7 కోట్ల రూపాయల అప్పు భారత ప్రభుత్వానికి మంజూరు చేసింది.

భారత ప్రభుత్వం ఈ సొమ్మును బొంబాయి ఓడరేవు ట్రస్టీలకు ఇస్తారు. రానున్న ఐదు సంవత్సరాలలో రేవులోని ఓడల రద్దీని తగ్గించడానికి, అనువుగా రేవును విశాలం చేయటం, ప్రయాణీకులు, నౌకాసిబ్బందికీ సౌకర్యాలు పెంపుచేయడానికి యీ సొమ్ము వినియోగింపబడుతుంది

ఈ అప్పును భారతప్రభుత్వం ఏభై సంవత్సరాలలో తీర్చుకోవలసి వుంటుంది. ఈ అప్పుపై వడ్డీలేదు 1978 జనవరి 15 నుంచి అసలు చెల్లింపు ప్రారంభమై, పది సంవత్సరాల పాటు నూటికి 1 వంతు చొప్పునా, మిగతా 80 సంవత్సరాలలో సంవత్సరానికి 8 శాతం వంతునా ఈ అప్పును చెల్లించుకోవాలి

సభలు సమావేశాలు

వీరవల్లి బ్లాక్ కమ్యూనిస్టు కమిటీ సమావేశం 14వ తేదీ ఉదయం 11 గంటల నుంచి వేల్ప్రోలులో జరుగుతుంది.

* * *

రామచంద్రపురంతాలూకా రాయవరం, రామచంద్రపురం, కపిలేశ్వరపురం, బ్లాక్ కమ్యూనిస్టు కమిటీల సంయుక్త సమావేశం రామచంద్రపురంలో జూలై 15న మధ్యాహ్నం 12 గంటలకు జరుగుతుంది.

◆ ◆ ◆

నిడదవోలు, గోపాలపురం బ్లాకు కమిటీల సంయుక్త సమావేశం జూలై 18న ఉదయం 11 గంటలకు కొవ్వూరు పార్టీ ఆఫీసులో జరుగుతుంది. సమావేశానికి శ్రీ సంకు అప్పారావుగారు హాజరౌతారు.

* * *

ఖమ్మం, పాలే, తిర్మలాయపాలెం, ఖమ్మం టౌన్ కమ్యూనిస్టు కమిటీల సంయుక్త సమావేశం యీ నెల 15వ తే మధ్యాహ్నం నుంచి ఖమ్మం ఆఫీసులో జరుగుతుంది

* * *

నెల్లూరుజిల్లా మోటారు లేబరు యూనియన్ వార్షిక మహాసభ ఈ నెల 15 ఆదివారం మధ్యాహ్నం 3 గంటలనుండి నెల్లూరు ఎర్రసెంటు ఫండు ఆఫీసులో జరుగుతుంది శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణగారు అధ్యక్షత వహిస్తారు శ్రీ యం యల్ అంజయ్యగారు సభను ప్రారంభిస్తారు. 14 7-62 ఉదయం 9 గంటల నుండి నెల్లూరు పర్మసెంటు ఫండు ఆఫీసులో ఆంధ్రరాష్ట్ర మోటారు ట్రాన్సుపోర్టు కార్మిక ప్రతినిధుల సమావేశం కూడా జరుగుతుంది.

మధ్యప్రదేశ్‌లో ప్రభుత్వం నెలకొల్పిన ఏడు పాల డైరీలలో ఒకటి మాత్రమే లాభదాయకంగా వున్నదని, ఆ రాష్ట్ర మంత్రి శ్రీ వి వి ద్రావిడ్ అన్నారు.

ముఖ్యమంత్రికి వాణిజ్య సంఘాల సన్మానం

హైదరాబాదు, జూలై 11

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిని, ఇతర మంత్రులను ఆంధ్రప్రదేశ్ వాణిజ్య - పరిశ్రమల సమాఖ్యవారు నేడిక్కడ సన్మానించారు. ఆ సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మాటాడుతూ ప్రభుత్వానికి, వాణిజ్య వర్గాలకూ మధ్య సన్నిహిత అవగాహన కావాలనీ, ఇందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదనీ చెప్పారు.

వాణిజ్య రంగంనుండి, పరిశ్రమల రంగంనుండి పన్నుల రూపంలో ప్రభుత్వానికి రావలసినదంతా రావడం లేదనే భావం ప్రజలలో వ్యాపించి వున్నదన్నారు ఇది నూటికి నూరుపాళ్లూ నిజంకాకపోయినా అందులో కొంత సత్యము వున్నట్లే తానుభావిస్తున్నానన్నారు. కాబట్టే పరస్పర అవగాహన ముఖ్యమైనదన్నారు ఇంత ఘనంగా సన్మానించినందుకు సమాఖ్య వారికి ధన్యవాదాలర్పించారు.

ఈ సందర్భంలో వాణిజ్య పరిశ్రమల సమాఖ్య ముఖ్యమంత్రికి ఒక మెమొరాండం సమర్పించింది రాష్ట్రంలో వాణిజ్యం ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రధాన కారణం "ప్రస్తుతం అమలునందున్న అతి క్లిష్ట స్వభావంగల అమ్మకపు పన్ను పద్ధతే" అని చెప్పారు.

అమ్మకపు పన్ను విధానాన్ని పరిశీలించడం కోసం ప్రభుత్వం, వ్యాపారులు, ఉత్పత్తిదారులు, వినిమయదారుల ప్రతినిధులతో కూడిన ఒక దర్యాప్తుసంఘాన్ని నియమించాలని ఆ మెమొరాండంలో కోరారు. సమంజసమైన లాభాలులేకుండా చేస్తున్న ఆంధ్రప్రదేశ్ జనరల్ సేల్సుటాక్సు వ్యాపారులను వ్యాపారంనుండి బయటకు నెట్టివేస్తున్నదన్నారు. అన్ని సరుకులలోను యీ అమ్మకపు పన్ను చెల్లించేది వినిమయదారుడు మాత్రమే కాదనీ, కొన్ని సందర్భాలలో పాక్షికంగానైనా యీ భారాన్ని వ్యాపారికూడా మోస్తున్నాడనీ తెలిపారు.

ఆహార పదార్థాలు మున్నగు కొన్ని ప్రత్యేక సరుకుల మీద అమ్మకపు పన్నును ఒకేసారి విధించే పద్ధతిని అనుసరిస్తే యీ పన్నువల్ల కలుగుతున్న అనేక నష్టాలు తొలగుతాయని చెప్పారు. గోధుమలు, పప్పుధాన్యాల మీద అనేకసార్లు పన్ను పడుతుండడం చాలా "అన్యాయం" అని పేర్కొన్నారు.

అంతకుముందు సమాఖ్య అధ్యక్షుడు, శాసనసభ్యుడు అయిన శ్రీ కె సీతయ్యగుప్త ముఖ్యమంత్రికి సన్మానపత్రం సమర్పించారు

ఆర్. యం యస్. రెండో డివిజన్

మద్రాసు కేంద్రంగా కూడదని ఆందోళన

విజయవాడ, జూలై 11

విజయవాడ కేంద్రంగా గల ఆర్ యం యస్ డివిజను రెండుగా చేసి, ఆంధ్రలోనే మరొక కేంద్రాన్ని ఏర్పరచాలని ఉద్యోగులు చాలా కాలంగా కోరుతున్నారు

కాగా, ఈ రెండో డివిజన్ కేంద్రాన్ని మద్రాసులో అలా కానిచో డివిజన్ విభజన ప్రతిపాదననే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు ఇటీవల వెల్లడైంది.

ఇతర రాష్ట్రంలో ఆర్ ఎం ఎస్ కేంద్రాన్ని ఏర్పరచటం ఆంధ్రకు చాలా నష్టమని ప్రత్యేకాంధ్ర రాష్ట్రం వచ్చిన తర్వాత ఆర్ యం యస్ ఉద్యోగులకు, శాఖకు కలిగిన కొద్దిపాటి సౌకర్యంకూడా పోగలదనే భయాందోళనలు వెల్లడౌతున్నాయి డివిజన్ విభజన ప్రతిపాదన ఉపసంహరించుకోవడం కూడా వాంఛనీయం కాదని, ఆంధ్రలోనే మరొకచోటనో కానిచో, రెండో డివిజన్ కేంద్రాన్ని కూడా, బెజవాడలోనే ఏర్పాటు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు.

ఫ్రెంచి స్థావరాల అప్పగింత

ధ్రువీకరణపై ఫ్రెంచి శాసనసభ చర్చ

పారిస్, జూలై 11

భారతదేశంలోని పెద్దకుటి ఫ్రెంచి స్థావరాలయిన పుదుచ్చేరి, కరైకల్, మాహె, యానాంలను భారతదేశానికి అప్పగింపు [illegible] భారత-ఫ్రెంచి ప్రభుత్వాలకు జరిగిన ఒప్పందాన్ని ధ్రువీకరించే ప్రతిపాదనపై ఫ్రెంచి శాసనసభలో శీఘ్ర చర్చ జరుగుతుంది ఈ చర్చ చాలా స్పష్టంగా జరుగుతుందనీ, వోటింగులాంఛనంగా మాత్రమే జరుగుతుందనీ అనుకుంటున్నారు.

శాసనసభ ఆమోదాన్ని పొందిన తరువాత బిలు సెనేటు ఎదుటికి వెళ్తుంది.

'ముస్లింలెక్కువైనంత మాత్రాన్నే కాశ్మీర్ పాక్‌కు చెందదు': నెహ్రూ

శ్రీనగర్, జూలై 11

కాశ్మీర్‌లో అత్యధిక సంఖ్యాక ప్రజలు ముస్లింలు గనుక ఆ ప్రాంతం తనకు చెందుతుందన్న పాకిస్తాన్ వాదనను భారత ప్రధాని నెహ్రూ నేడు పూర్తిగా నిరాకరించారు. ఈ వాదన చాల ప్రమాదకరమైందని కూడ శ్రీ నెహ్రూ అన్నారు.

తన గౌరవార్థం కాశ్మీర్ శాసనమండలి స్పీకరు ఏర్పాటుచేసిన విందు సందర్భంలో ప్రసంగించుచూ అలాంటి వాదనలను భారతదేశం ఏనాడూ అంగీకరించలేదని శ్రీ నెహ్రూ అన్నారు.

ఆయన ఇంకా యిలా అన్నారు

"పాకిస్తాన్ ఏర్పాటును భారతదేశం అంగీకరించిన మాట నిజమే అయితే దేశవిభజనకు పాతిపదిక మతమని ఎన్నడూ అంగీకరించలేదు

ముస్లిం జనాభాగల దేశాల్లో భారతదేశం మూడో స్థానంలో ఉంది విభజనకు మతాన్ని ప్రాతిపదికగా స్వీకరిస్తే దేశంలోని ప్రతి గ్రామాన్ని విడగొట్టవలసి వస్తుంది ఇది భారతదేశానికే గాక పాకిస్తాన్‌కుకూడ వర్తిస్తుంది. ఎందుకంటే పాకిస్తాన్‌లోకూడ ముస్లింలు కానివారున్నారు

భారతదేశంలో అంతర్భాగమే కాశ్మీర్ ఇతరచోట్ల మతకల్లోలాలు బయలుదేరినప్పటికీ కాశ్మీర్ ప్రజలు రాజకీయాల్లోకి మతాన్ని తీసుకురాలేదు "

పాకిస్తాన్, చైనాలు రెంటినీ ఒకే గాటన కడుతూ కాశ్మీర్‌లో రెండు దేశాలూ దురాక్రమణ జరిపాయని శ్రీ నెహ్రూ అన్నారు.

విదేశీ సహాయాన్ని గురించి ప్రస్తావించి సహాయం స్వీకరించడంలో దేశ స్వాతంత్ర్యాన్ని ఏ మాత్రం పోగొట్టుకొనడానికైనా అంగీకరించబోమన్నారు

అంతకుముందు శ్రీ నెహ్రూ పహల్గామ్‌నుండి కారులో శ్రీనగరకు వచ్చారు దారి పొడుగునా ఆయనకు వేలాది ప్రజలు స్వాగతం చెప్పి హర్షధ్వానాలు చేశారు.

శ్రీ నెహ్రూ తన ప్రసంగాన్ని ఇంకా ఇలా కొనసాగించారు :

"ఇలలందని భాగ్యంకొరకు సోషలిస్టు సమాజ స్థాపనగా మన లక్ష్యాన్ని నిర్ణయించుకొన్నాము ఇతర దేశాలనుండి సేకరించిన ధన సహాయం కంటే దేశంలో సేకరించిన వనరులే ఎక్కువ. అంతేగాక ఇతర దేశాల సహాయం కూడ ఉండాలేమీ కాదు

భారతదేశం ఏ సైనిక కూటమిలోనూ చేరబోదు క్షేమంసూత్రంవల్ల భారతదేశానికి కలిగే మేలేమీ లేదు "

అనేక పొరపాట్లు, ఇబ్బందులు ఉన్నప్పటికీ గత 15 సంవత్సరాల్లో భారతదేశం జపాన్‌తో సహా ఇతర ఆసియాదేశాలతో పోల్చిచూస్తే చెప్పుకోదగిన అభివృద్ధే సాధించిందన్నారు.

తన అనారోగ్యంపై శ్రీ నెహ్రూ వ్యాఖ్య

శ్రీనగర్, జూలై 12

కొందరంటున్నంత అనారోగ్యంగా తాను లేనని ప్రధాని నెహ్రూ నేడిక్కడ అన్నారు.

గతంలో కాశ్మీర్‌కు తాను అనారోగ్య కారణంవల్లనే వచ్చానని, ఈసారిమాత్రం ఈ రాష్ట్ర వ్యవహారాల గురించి వచ్చానని శ్రీ నెహ్రూ అన్నారు

కాశ్మీర్‌సమస్యపై జనసంఘం ఆందోళన

న్యూఢిల్లీ, జూలై 11

భారతీయ జనసంఘం అఖిలభారత ప్రధాన కార్యదర్శి శ్రీ బలరాజ్ మధోక్ నేడు పత్రికలవారితో మాట్లాడుతూ రాజ్యాంగంలోని 370వ సూత్రాన్ని రద్దుచేసి కాశ్మీర్‌ను భారతదేశంలోని మిగతా రాష్ట్రాల స్థాయికి చేర్చాలని ఒక సూచన చేశారు. ఇది తమ పార్టీకి సంబంధించిన సమస్య మాత్రమే కాదనీ, ఇదొక జాతీయ సమస్య అని ఆయన చెప్పారు

శ్రీ మధోక్ రెండు వారాలపాటు జమ్మూ, కాశ్మీర్‌లలో పర్యటించివచ్చిన సందర్భంగా పై సూచనచేశారు.

దీన్ని సాధించడానికిగాను, జనసంఘం దేశమంతటా సభలు, ప్రదర్శనలు జరుపుతుందని కూడా ఆయన అన్నారు

సింహళ ప్రభుత్వం సెలక్షన్ యూనివర్సిటీ కమిషన్‌కు అధ్యక్షునిగా పనిచేయడానికి ఒక భారతీయుని ఆహ్వానించాలని ప్రభుత్వం అనుకొంటున్నది.

ఐ. ఎల్. టి. డి. అనపర్తి బ్రాంచి కార్యదర్శికి కత్తిపోట్లు

అనుమానితుడయిన రామారావు అనేవ్యక్తి అరెస్టు

రాజమండ్రి, జూలై 10

ఆంధ్రప్రదేశ్ ఐ యల్ టి డి కంపెనీ వర్కర్సు యూనియన్ అనపర్తి బ్రాంచి కార్యదర్శి శ్రీ వసంవెంకటస్వామిగారు నిన్న మధ్యాహ్నం 3 గంటలకు కత్తిపోట్లకు గురియై ప్రమాదస్థితిలో కంపెనీ హాస్పిటల్‌కు చేర్చబడ్డారు కంపెనీ డాక్టర్ ఆర్ రంగనాధ్ ప్రథమ చికిత్స చేసిన తరువాత ఆయన ప్రభుత్వ ఆస్పత్రికి చేర్చబడ్డారు.

నిన్న మధ్యాహ్నం యూనియన్ ఆఫీసులో కాపుకట్టి రామారావు అనే అతనికీమరియొక కార్మికునికీవచ్చిన డబ్బుకు సంబంధించిన తగాదాలో శ్రీ వెంకటస్వామి పరిష్కారము చేయ బూనుకొన్నారట తగు పరిష్కారము కాలేదు ఇంతలో కంపెనీ టైము అయినందున, వెంకటస్వామిగారు కంపెనీకి వెడుతుండగా రామారావు వెంబడించి మొలలోవున్న కత్తినితీసి తొమ్మిది చోట్ల పొడిచాడని తెలుస్తున్నది ఈ రామారావు యిలాంటి నేరాలు ఐదు చేసియున్నాడనీ, యిటీవలనే శిక్ష అనుభవించి జైలునుండి విడుదల అయ్యాడనీ కూడా తెలుస్తున్నది రామారావును వెంటనే అనపర్తి పోలీసులు అరెస్టు చేశారు

ఈ సంఘటన తెలిసి తండోపతండాలుగా కార్మికులు తమ యూనియన్ కార్యదర్శిని చూచివెడుతున్నారు.

రాష్ట్రయూనియన్ వైస్ ప్రెసిడెంటు శ్రీ జి యస్ బాలాజీదాసుగారికి ఈ విషయం ఫోనుచేయగా వారు రాజమండ్రినుండి వచ్చి శ్రీ వెంకటస్వామినిగారి చూశారు సంఘటనకు సంబంధించిన విషయాలను పరిశీలన చేస్తున్నారు

ఈ దినం మధ్యాహ్నం యూనియన్ ఆఫీసు ఆవరణలో కార్మికుల సర్వసభ్య సమావేశము జరిగింది ఇలాంటి సంఘటనలు జరగకుండా మెలకువతో వుండాలని, న్యాయం కొరకు పోరాడే యూనియన్ కార్యకర్తలపై సాగే దాడిని ప్రతిఘటించాలని శ్రీ దాసుగారు వారిని హెచ్చరించారు యూనియన్ కార్యదర్శి వెంకటస్వామి గారికి, వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు సంఘటన జరిగేటప్పుడు కార్యదర్శిని కాపాడిన శ్రీ మెల్లి గన్నియ్య అనే కార్మికుని అభినందించారు సకాలంలో చికిత్స చేసి ప్రమాదాన్నుండి తప్పించిన కంపెనీ డాక్టర్ను, ప్రభుత్వడాక్టర్లను అభినందించారు. కంపెనీ పర్సనల్ డిపార్టుమెంటుకు, మేనేజిమెంటుకు కృతజ్ఞత తెలిపారు. మరియొక తీర్మానంలో శ్రీ వెంకటస్వామికి ఆర్థికసహాయం చేయాలని మేనేజిమెంటును కోరుతూ తీర్మానించారు. (వి వి)

ఫ్రెంచి సైనిక రంగంలోమార్పులు

పారిస్, జూలై 11

ఫ్రాన్సులో సైనిక, వైమానిక, నౌకాశాఖ లన్నిటినీ కలిపి ఏర్పాటు చేసిన ఉమ్మడి సైనికాధికారవర్గాన్ని రద్దుచేయడానికి ఫ్రెంచి ప్రభుత్వం నిశ్చయించింది నేడు మంత్రివర్గ సమావేశం జరిగిన తరువాత, సమాచారశాఖ మంత్రి ఈ నిర్ణయాన్ని వెల్లడిచేశాడు

ఇక మీదట ఆ మూడు శాఖలకూ విడివిడి సైనికాధిపత్యం మాత్రం ఉంటుంది

ఇటీవల ప్రధాని కార్యాలయానికి అనుబంధంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక సైనికాధికార వర్గాన్ని ప్రధాని జార్జెస్ పాంపిడో ఇటీవలనే రద్దుచేశారు

దేశ రక్షణశాఖ కిందుదు ఒక కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడానికి సైన్యం నిశ్చయించింది.

శాసనమండలికి ఎన్నికలు

హైదరాబాదు, జూలై 11

మద్రాసు సర్కార్సు ఉపాధ్యాయుల నియోజకవర్గంనుంచి శాసనమండలికి శ్రీ డి యస్ సుబ్రహ్మణ్యంగారు ఎన్నికయ్యారు.

మద్రాసు సర్కార్సు పట్టభద్రులనియోజకవర్గంనుంచి శాసనమండలికి డాక్టరు తోలేటి కనకరాజు ఎన్నికయ్యారు.

కొండను తవ్వకుండా ఎలుకను పట్టిన పోలీసులు

ఖాండ్వా, జూలై 11

ఇక్కడికి 12 మైళ్ల దూరంలో ఉన్న పాంధన పోలీసులు, వడ్డీ వ్యాపారం చేసే ఒక స్త్రీ పోగొట్టుకున్న ధనాన్ని పట్టుకొని అప్పజెప్పారు

రు. 840 రొక్కం, మరికొన్ని బంగారు వస్తువులు - మొత్తం వెయ్యిరూపాయలఖరీదు చేసేవి - ఒక గుడ్డతో మూటకట్టి దాచుకున్నదిపోగా ఎవరో 'దొంగ' ఎత్తుకు పోయాడని ఫిర్యాదు చేసిందట

పోలీసులు పకడ్బందీగా దశదిశలా గాలించి, చివరికి ఆ డబ్బు ఒక ఎలుక కన్నంలో కనుక్కొన్నారు. ఇంతకూ ఆ దొంగ మూషికాసురుడే !

హిరోషిమా అణుబాంబువల్ల ఈ నాటికీ చావులు

టోకియో, జూలై 11

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో 1946 లో హిరోషిమాపైని అమెరికా అణుబాంబు వేసినపుడు గాయపడి చికిత్స పొందుతూన్నవారిలో చాలమంది ఇప్పటికీ చనిపోతూనే ఉన్నారు 1956 సెప్టెంబరు మొదలుకొని ఇంతవరకు మరో 47 మంది చనిపోయారని, వీరికోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఆసుపత్రి అధికారులు ప్రకటించారు.

గత ఆరు మాసాల్లోనూ ఈ ఆసుపత్రిలో చికిత్స చేసిన 12,471 మందిలోనూ ఇరవై ఐదుగురు పుట్టకురుపు, బొల్లి, అణుధూళి సోకినందువల్ల కలిగే ఇతర వ్యాధులవలన చనిపోయారని ఈ అధికారులు ప్రకటించారు.

జాతీయ పరిశోధన శాలల కృషి-సమీక్ష

హైదరాబాద్, జూలై 9

దేశంలోని వివిధ జాతీయ శాస్త్ర పరిశోధనశాలల డైరెక్టర్లు నేడిక్కడ సమావేశమై పరిశోధనశాలల్లో జరిగిన పరిశోధనలూ, ఈ పరిశోధనల ఫలితాలను పరిశ్రమకు వినియోగించడంలో ఎంతవరకు సాగిందో సమీక్షించారు.


పెప్స్ గొంతు మరియు గుండె జబ్బులను

మీరు సేవింపనేయడం మీ దగ్గు త్వరితంగా పోవును

రొమ్ము పడిశెము, గొంతు నెప్పి, పడిశెము అధిక కఫము జలుబులను తగ్గించును

ఏజెంట్లు: దాదా & కో, నైనియప్పనాయకన్ వీధి, మద్రాసు-1

పాక్ ప్రభుత్వాన్ని మార్చాలని అమెరికా కోరుకొంటోంది

పాకిస్తాన్ జాతీయ శాసనసభలో సర్దార్ బహదూర్‌ఖాన్ వ్యాఖ్య

రావల్పిండి, జూలై 10

ప్రస్తుత పాకిస్తాన్ ప్రభుత్వాన్ని మార్చివేసి భారతదేశానికి అనుకూలంగా కాశ్మీర్ సమస్యను పరిష్కరించాలని అమెరికా కోరుకొంటున్నదని పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ సోదరుడు సర్దార్ బహదూర్‌ఖాన్ నేడు అన్నారు.

రాజకీయ పార్టీల పునరుద్ధరణ, వాటిని క్రమబద్ధం చేసే బిల్లుపై జాతీయ శాసనసభలో ప్రసంగిస్తూ బహదూర్‌ఖాన్ ఇంకా ఇలా అన్నారు:

"పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారాల్లో అమెరికా జోక్యం కలుగజేసుకొంటున్నది 1953 లో ఖ్వాజానజీముద్దీన్ ప్రధానమంత్రి పదవినుండి పడిపోయినప్పటినుండి పాకిస్తాన్‌లో జరుగుతున్న ప్రతిమార్పు, విప్లవంలోను అమెరికా చెయ్యి ఉంటూనే ఉన్నది. 1958 అక్టోబరు 7వ తేదీన ఇస్కందర్ మీర్జా తెచ్చిన విప్లవంలో కూడా అమెరికా పాలు ఉంది. ఈ విషయాన్ని మీర్జాయే లండన్‌లో ఒక మిత్రునితో అన్నాడు

పాకిస్తాన్‌తో అమెరికాకుగల సంబంధాలు స్వార్థపూరితమైనవి, యుద్ధ సంబంధమైనవి ను పాకిస్తాన్ చేసే మంచిని అమెరికా లెక్కలోకి తీసుకొనడం లేదు మరో ప్రపంచ యుద్ధానికి అమెరికా తయారౌతున్నది అందువల్ల భారత పాకిస్తాన్ ఉపఖండం విడిపోయి ఉండడంకంటే ఐక్యంగా ఉండాలనే అమెరికా కోరుకొంటుంది. కనుకనే భారతదేశ వైఖరులకు అంగీకరించే పద్ధతిలో కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి అంగీకరించాలని పాకిస్తాన్ పైన అమెరికా ఒత్తిడి తెస్తున్నది. ఇందుకు ప్రస్తుత ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నది అందుకనే వీలైతే ఈ ప్రభుత్వాన్ని మార్చాలని అమెరికా భావిస్తున్నది "

స్వతంత్రపార్టీచే అదనపు శిస్తుల వ్యతిరేకోద్యమం

హైదరాబాదు, జూలై 11

అదనపు భూమిశిస్తులను వ్యతిరేకిస్తూ స్వతంత్రపార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేయనున్నదని ఆ పార్టీ అధ్యక్షుడు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ అన్నారు.

శ్రీ రామచంద్రారెడ్డి ఇంకా ఇలా అన్నారు

"అదనపు శిస్తులు ఏ విధంగా చూచినా సమర్థనీయం కావు భూమి విలువ, వ్యవసాయ సరుకుల ధరలు పెరిగాయి కాబట్టి అదనపుశిస్తు విధించడం న్యాయమనే వాదనలో పసలేదు ఎందుకంటే వ్యవసాయం ఖర్చులు, ఇతర జీవితావసరాల ధరలుకూడ విపరీతంగా పెరిగాయి కాబట్టి ప్రభుత్వం ఈ బిల్లు ఉపసంహరించుకోవడం న్యాయం

శిస్తు రెట్టింపు చేయడంవల్ల రైతు పూర్తిగా చితికిపోవడమే గాక వ్యవసాయోత్పత్తి, వ్యవసాయిక వ్యవస్థ బాగా దెబ్బతింటాయి

"అనంతరామన్ కమిటీ నివేదిక ఆధారం చేసుకొని [illegible] పూనుకొన్నామని ప్రభుత్వం అంటున్నది మరి అనికేదిలోనే అదనపు శిస్తు విధించేముందు పంటల భీమా పథకం, శిస్తు రెమిషన్ నిబంధనల సడలింపు, వ్యవసాయ సరుకులకు మార్కెట్ సౌకర్యాలు మొదలగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. శిస్తు హెచ్చింపుకు అన్ని ప్రతిపక్ష పార్టీలేకాక కాంగ్రెస్ పార్టీలోని వారు కూడ వ్యతిరేకిస్తున్నారు"

అస్సాంలో పాకిస్తానీయుల అక్రమ ప్రవేశాన్ని అరికట్టవలసిందిగా ప్రదేశ్ యువజనకాంగ్రెస్ యువకులకు విజ్ఞప్తి చేసింది.

జూలై 13 మొదలు

ఆంధ్రదేశమంతటా

జెమినీవారి

ఘరానా

ఉత్తరహిందూస్థానంలో అమోఘ విజయం పొందిన గొప్ప హిందీసాంఘిక చిత్రం.

రాజేంద్రకుమార్-ఆషాపరేక్

రాజకుమార్ లలితాపవర్ శుభాకోటె

మీనాముంతాజ్ ఆగా బిపిన్‌గుప్తా

విజయలక్ష్మి కన్హయలాల్ కృష్ణకుమారి

మొప్పట్‌రాజా మాస్టర్‌రణదీప్.

దేవిక నటించినది...

నిర్మాత దర్శకుడు యస్ యస్ వాసన్

సంగీతం. రవి పాటలు. షకీల్

మాటలు. పండిట్ ముఖ్రాంశర్మ

శ్రీనివాసమహల్	విజయవాడ
వెంకటేశ్వర టాకీస్	నెల్లూరు
న్యూ సిటీ టాకీస్	గుంటూరు
పూర్ణా థియేటర్	కాకినాడ
భవానీ ఎక్చర్ ప్యాలెస్	ఏలూరు
రామకృష్ణ పిక్చర్ ప్యాలెస్	విశాఖపట్టణం

సంపాదకవర్గం: మోటూరు హనుమంతరావు (అధ్యక్షుడు), కొత్రుగడ్డ రాజగోపాలరావు, ఏటుకూరి బలరామమూర్తి, విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కొత్రుగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆను ప్రింటర్సు, విజయవాడ-4.